సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 17 | సంచిక 47
శుక్రవారం | 8 డిసెంబర్ 2023 | విజయవాడ
| పేజీలు 10+8+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహళ ఏకాదశి తె.4.10, హస్త ఉ 7.20 వర్జ్యం. మ.3.58 నుంచి 5.42 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.37 నుంచి 9.21 వరకు తిరిగి మ 12.18 నుంచి 1.02 వరకు

# మేం సేవకులం



- సోనియాకు పాదాభివందనం
- ఆశీర్వాదాలు తీసుకున్న సీఎం రేవంత్ దంపతులు
- వేదికపై తన కుటుంబ సభ్యులను సోనియాకు పరిచయం చేసిన రేవంత్
- రేవంత్ భార్యకు షేక్ హ్యాండ్ ఇచ్చిన సోనియా
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన తొలి కెబినెట్ సమావేశం
- రేవంత్ ముఖ్యమంత్రిగా, 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం


## సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి

తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల ఫైలుపైనే సీఎంగా ఆయన తొలి సంతకం చేశారు. మరోవైపు ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన వెంటనే వేదికపై ఉన్న సోనియాగాంధీకి, ఇతర పెద్దలకు రేవంత్ రెడ్డి తన భార్య గీత, కూతురు, అల్లుడిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ దంపతులు సోనియాగాంధీకి పాదాభి వందనం చేసి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. రేవంత్ భార్యకు సోనియా షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందనలు తెలియజేశారు.



వివరాలు లోపలి పేజీల్లో

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



- ఏడు రోజుల వరుస లాభాలకు బ్రేక్
- లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు
- 132 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 36 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

5 లో

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం

- రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం
- ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిటీ వచ్చే చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## ఇంద్రకీలాద్రిపై రూ. 216 కోట్ల అభివృద్ధి పనులు

- అభివృద్ధి పనులకు సీఎం జగన్ శంకుస్థాపన
- శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ. 5.60 కోట్లు
- మెగా సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు రూ. 5.66 కోట్లు
- సీఎం జగన్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం



వివరాలు-2లో

## బిజెపికే మొగ్గు

- రాష్ట్ర ఎన్నికలలో బిజెపి రికార్డు కాంగ్రెస్ కన్నా ఎంతో మెరుగు
- మూడు రాష్ట్రాల్లో విజయం, తక్కిన రెండు చోట్ల బలంలో వృద్ధి
- పార్టీ ఎంపిలతో మోడీ
- బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం

భారతీయ జనతా పార్టీ (బిజెపి) పాలన విషయంలో జనం అత్యంత ఎక్కువగా ఇష్టపడే పార్టీ అయిందని ప్రదాని నరేంద్ర మోడీ గురువారం వెల్లడించారు. తాజా ఎన్నికల డేటాను ఉటంకిస్తూ ప్రధాని ఆ మాట అన్నారు. అధికారంలో ఉండగా రాష్ట్ర ఎన్నికలలో బిజెపి రికార్డు కాంగ్రెస్ కన్నా ఎంతో మెరుగ్గా ఉందని మోడీ పేర్కొన్నారు. ఢిల్లీలో బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఇటీవలి శాసనసభ ఎన్నికలలో బిజెపి సాధించిన ఘన విజయానికి 'బృందం స్ఫూర్తి (టీమ్ స్పిరిట్)' కారణమని అన్నారు.



6 లో

## అంతా ఇంతే!




ఇంకా ఎన్నిసార్లు అధిష్టానం ముందు వంగాల్సి వస్తుందో

## సీఎంగా రేవంత్ రెడ్డి సక్సెస్ అవ్వాలి



2 లో

- తెలంగాణ కొత్త సీఎంగా రేవంత్ రెడ్డి
- నేడు పదవీప్రమాణ స్వీకారం
- శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ అధినేత చంద్రబాబు

## ఏపీలో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-2 ఉద్యో గాల భర్తీకి నోటి ఫికేషన్ విడు దలైంది. డిగ్రీ, ఆపై విద్యార్హత కలిగిన వారు గ్రూప్-2 ఉద్యోగాలకు అర్హులు. నూతన సిలబస్ ప్రకారమే గ్రూప్-2 పరీక్ష ఉంటుందని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.



2 లో

## అనేక హేళనలను ఎదుర్కొన్నా

- విశాఖపట్నంలో జనసేన సభ
- హాజరైన పవన్ కల్యాణ్
- 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నానని వెల్లడి
- యువత తమ శక్తిని ఓట్ల రూపంలో చూపించాలని పిలుపు
- తాను మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టీకరణ
- అత్తారింటికి దారేది అంటే చెప్పవచ్చు కానీ...! : పవన్ కల్యాణ్




2 లో

విశాఖపట్నంలో నిర్వహించిన జనసేన బహిరంగ సభలో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం పోరాటం అన్ని జిల్లాలను ఏకం చేసిందని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం ఆంధ్రులను ఏకతాటిపై ఉంచిందని వెల్లడించారు.



# ఆంధ్రప్రదేశ్‌లో తుపాను కారణంగా కుల గణన వాయిదా

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఈ నెల 9 వ తేదీనుంచి జరగాల్సిన కులగణన వాయిదా వేసినట్లు రాష్ట్ర సమాచార, బీసీ సంక్షేమ శాఖల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ వెల్లడించారు. తాడేపల్లిలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ తుపాను కారణంగా వాయిదా వేశామని స్పష్టం చేశారు.తుఫాను వల్ల రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో పంటనష్టం సంభవించిందని అధికార యంత్రాంగం అంతా సహాయ కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలియచేశారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నాక త్వరలో కులగణన తేదీని ప్రకటిస్తామన్నారు. ప్రకృతి విపత్తులు సర్వసాధారణం అని దానికి ఎవరు అతీతులు కాదని అన్నారు. తుఫాన్ పై కూడా చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. ఓ పక్క అధికారులంతా పంటవల్ల నష్టపోయినవారిని ఆదుకునేందుకు సహాయకార్యక్రమాలలో ఉంటే తిండి పెట్టలేదని, నష్టపరిహారం ఇవ్వలేదని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్, సచివాలయ వ్యవస్థ మనకు ఉందని తెలియచేశారు. తుఫాన్ పై ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందని తెలిపారు. చంద్రబాబు అధికారం కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాడని విపత్కర పరిస్థితులలో రాజకీయాలు కూడదని హితవు చెప్పారు.

# ఇంద్రకీలాద్రిపై రూ. 216 కోట్ల అభివృద్ధి పనులు

**● అభివృద్ధి పనులకు సీఎం జగన్ శంకుస్థాపన ● శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ. 5.60 కోట్లు ● మెగా సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు రూ. 5.66 కోట్లు ● సీఎం జగన్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో రూ.216 కోట్ల విలువైన పనులకు భూమిపూజ నిర్వహించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కనకదుర్గ అమ్మవారిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డికి వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. దర్శనం అనంతరం ముఖ్యమంత్రి వైయస్.జగన్‌కు



తీర్ధప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని డిప్యూటీసీఎం(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, దేవాదాయశాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం ఈవో కెఎస్ రామరావు, వేదపండితులు అందించారు. కార్యక్రమంలో హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మహమ్మద్ రుహుల్లా, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి వద్ద పలు అభివృద్ధి పనులకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటి వ్యయం రూ.216.05 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. తొలుత తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరిన సీఎం జగన్ విజయవాడ కనక దుర్గానగర్‌కు చేరుకున్నారు. అక్కడ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలైవన్, కమిషనర్ ఎస్.సత్యనారాయణ, దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో రామారావు తదితరులు సీఎం జగన్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గగుడి మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా చేపట్టనున్న అభివృద్ధి పనులకు జగన్ శంకుస్థాపనలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 216 కోట్ల రూపాయలతో కనక దుర్గగుడి అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఉదయం శంకుస్థాపనలు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ. 5.60 కోట్లు, ఇంద్రకీలాద్రిపై కొండ రక్షణ చర్యలపనుల నిమిత్తం రూ. 4.25 కోట్లు, ఎల్టీ ప్యానల్ బోర్డులు, ఎనర్జీ వాటర్ మేనేజ్‌మెంట్, స్కాడా ఏర్పాటు నిమిత్తం రూ. 3.25 కోట్లు, 2016 పుష్కరాల సమయంలో కూల్చివేసిన ఆలయాల పునర్నిర్మాణంకు రూ 3.87 కోట్లు, మెగా సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు రూ. 5.66 కోట్లు, కొండ దిగువన బొడ్డు నిర్మాణం రూ. 0.23 లక్షలు, కొండ దిగువన తొలిమెట్టు వద్ద ఆంజనేయ స్వామి, వినాయక స్వామి వార్ల ఆలయ నిర్మాణం కోసం రూ. 0.265 కోట్లు, అమ్మవారి అన్న ప్రసాద భవన నిర్మాణానికి రూ.30 కోట్లు, అమ్మవారి ప్రసాదం పోటు భవన నిర్మాణం కోసం రూ. 27 కోట్లు, కనకదుర్గ నగర్ నుంచి మహామండపం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 13 కోట్లు కేటాయించారు. అలాగే రాజగోపురం ముందు భాగాన మెట్ల నిర్మాణంకు రూ. 15 కోట్లు, మహామండపం వద్ద అదనపు క్యూలైన్ల కోసం రూ. 23.50 కోట్లు, కనక దుర్గ నగర్ వద్ద మహారాజద్వారం నిర్మాణంకు రూ. 7.75 కోట్లు, కనకదుర్గ నగర్ నుంచి మహామండపం వరకు రాజమార్గము అభివృద్ధి నిమిత్తం రూ. 7.50 కోట్లు, కొండపైన పూజా మండపాల నిర్మాణానికి రూ. 7 కోట్లు, మల్లికార్జున మహామండపం క్యూ కాంప్లెక్స్ మార్చుటకు రూ. 18.30 కోట్లు, నూతన కేశఖండనశాల నిర్మాణం నిమిత్తం రూ. 19 కోట్లు, గోశాల అభివృద్ధి నిమిత్తం రూ. 10 కోట్లు, కొండపన యాగశాల కోసం రూ. 5 కోట్లు, కనకదుర్గనగర్‌లో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిమిత్తం రూ. 33 కోట్లు కేటాయించారు. కాగా అంతకుముందు ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో కోలాటాల నడుమ మంత్రి కొట్టు సత్యనారాయణ, హోంమంత్రి తానేటి వనిత, మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, చైర్మన్ కర్నాట రాంబాబు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

### తెలంగాణ నూతన ముఖ్యమంత్రి
# రేవంత్ రెడ్డికి అభినందనలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర చరిత్రలో రెండో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఇవాళ పదవీప్రమాణ స్వీకారం చేశారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎంగా వ్యవహరించగా, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనపై అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ఏపీ సీఎం జగన్ కూడా సోషల్ మీడియాలో స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వానికి అభినందనలు. ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, మంత్రులకు శుభాకాంక్షలు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం పరిఢవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## సీఎంగా రేవంత్ రెడ్డి సక్సెస్ అవ్వాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీతో తెలంగాణ నూతన సీఎం రేవంత్ రెడ్డి గతానుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టీడీపీ అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా రేవంత్ రెడ్డి గుర్తింపు పొందారు. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో ఆ బంధం వీడింది. టీడీపీకి రాజీనామా చేసిన రేవంత్ రెడ్డి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదిగి, నేడు సీఎం పదవిని అధిష్ఠించారు. ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తన ట్వీట్ లో ఎనుముల రేవంత్ రెడ్డి గారు అంటూ గౌరవంగా సంబోధించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి గారికి అభినందనలు. తన పదవీకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో రేవంత్ రెడ్డి విజయవంతం కావాలని కోరుకుంటున్నాను అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.


## తెలంగాణ సీఎం రేవంత్‌కి శుభాకాంక్షలు తెలిపిన అచ్చెన్నాయుడు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్ రెడ్డికి ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ, అంచెలంచలుగా ఎదిగి, ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని అచ్చెన్న కొనియాడాడు. రేవంత్ తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని, ఎదురుదెబ్బలు తిన్నారని, గెలుపు ఓటములను ఎదుర్కొన్నారని చెప్పారు. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆశిస్తున్నానని చెప్పారు.

# అనేక హేళనలను ఎదుర్కొన్నా

**● విశాఖపట్నంలో జనసేన సభ ● హాజరైన పవన్ కల్యాణ్ ● 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నానని వెల్లడి ● యువత తమ శక్తిని ఓట్ల రూపంలో చూపించాలని పిలుపు ● తాను మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టీకరణ ● అత్తారింటికి దారేది అంటే చెప్పవచ్చు కానీ...! : పవన్ కల్యాణ్**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో నిర్వహించిన జనసేన బహిరంగ సభలో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం పోరాటం అన్ని జిల్లాలను ఏకం చేసిందని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం ఆంధ్రులను ఏకతాటిపై ఉంచిందని వెల్లడించారు. అలాంటి పరిశ్రమను ప్రైవేటీకరిస్తున్నారన్న నేపథ్యంలో... విశాఖ ఉక్కు గురించి అమిత్ షాతో మాట్లాడితే, ఆయన తన అభిప్రాయాన్ని గౌరవించారని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామని అన్నారు. విశాఖ ఉక్కు భావోద్వేగంతో కూడిన అంశం అని, ఇదే విషయాన్ని కేంద్రం పెద్దలకు వివరించానని పవన్ తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తే అది ఎలాంటి భావోద్వేగ పరిస్థితులకు దారితీస్తుందో తెలియదని వారికి స్పష్టంగా చెప్పానని వెల్లడించారు. తాను ఎప్పుడూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆలోచించలేదని, ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించానని స్పష్టం చేశారు. 2008 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, అయితే, తాను రాజకీయాల్లోకి వస్తే తన వెంట నడిచేది 14 ఏళ్ల కుర్రాళ్లు మాత్రమేనన్న హేళనలను ఎదుర్కొన్నానని వెల్లడించారు. వీళ్లతో మాట్లాడితే ఓట్లు వస్తాయి, వీళ్లకు నమస్కారాలు పెడితే ఓట్లు వస్తాయి అని ఎప్పుడూ ఆలోచించలేదని, తాను వచ్చింది ఓట్ల కోసం కాదని, మార్పు కోసం అని ఉద్ఘాటించారు. ఆశయం ఉన్నవాడికి ఓటమి ఎప్పుడూ భయం కలిగించదని, తాను కూడా ఓటమిని తేలిగ్గా తీసుకున్నానని వివరించారు. పోరాడాను కాబట్టి ఓటమి కూడా తనకు గెలుపులానే అనిపిస్తుందని అన్నారు. కొందరు పొగడ్తలకు ఉప్పొంగిపోతారేమో కానీ... నేను మాత్రం నాకు తగిలిన ప్రతి దెబ్బకు ఉప్పొంగిపోతాను, ప్రతి ఓటమికి ఉప్పొంగిపోతాను. నేను పనిచేశాను.... కష్టపడ్డాను. వెటకారాలు నాకు తెలుసు, వ్యంగ్యాస్త్రాలు విసురుతారు. నేను వీటన్నింటిని భరిస్తోంది మీ భవిష్యత్తు కోసమే. ఉత్తరాంధ్ర యువత వలసలు ఆగాలి. మొన్న తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో కూడా ఇదే చెప్పాను. తెలంగాణ కోసం 1200 మంది యువత ఆత్మబలిదానం చేసుకున్నారు. కానీ ఏపీలో యువత పోరాట బాట కాకుండా... ఉపాధి కోసం పక్కరాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఇది నాకు చాలా బాధగా ఉంది. వైసీపీ వారికి 151 మందిని ఇస్తే వారు కనీసం జాబ్ కాలెండర్ కూడా ఇవ్వడంలేదు అని పవన్ పేర్కొన్నారు. ఒక మనిషిని ఎప్పుడూ కేవలం గెలుపు ప్రాతిపదికన అంచనా వేయొద్దని పవన్ స్పష్టం చేశారు. తాను ఓటమిపాలైనప్పటికీ ప్రజల కోసం నిలబడ్డానని, గత పదేళ్లుగా తాను పోరాడుతోంది ప్రజా సమస్యలపైనే అని వివరించారు. ఈ సమాజం త్యాగాలతోనే నిర్మితమైంది. రాజకీయాలు కలుషితం అయిపోయాయి, అవినీతి చోటుచేసుకుంటోంది అన్న కారణాలతో యువత రాజకీయాలను నమ్మడం లేదు. మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవాలంటే రాజకీయాల్లో మీ పాత్ర ఉండాలి. మీ పాత్ర ఉండాలంటే మీకోసం నిలబడే వ్యక్తులు ఉండాలి. దెబ్బతిన్నా గానీ నిలబడే వ్యక్తులు ఉంటే వ్యవస్థ మారుతుందని నా ప్రగాఢ విశ్వాసం. నేను సినిమాల్లో కొనసాగి ఉంటే నేనింత ఇబ్బంది పడనక్కర్లేదు. కేవలం సినిమాలే చేసుకుంటూ వెళితే నాది చాలా స్వార్థమైన జీవితం అనిపిస్తుంది. సినిమాలతో నేను కొన్ని వందల కోట్లు సంపాదించుకోగలను, అప్పుడు నేను ఒక్కడినే బతుకుతాను, ఏవో కొన్ని దానధర్మాలు చేయొచ్చు. కానీ మనసుకు తృప్తి మాత్రం లభించదు. మీకు పాతిక సంవత్సరాల భవిష్యత్తును ఇవ్వగలిగితే నేను సంపాదించే డబ్బుకు వందల రెట్లు అధిక సంతృప్తినిస్తుంది. మీకోసం పనిచేసే వ్యక్తులు కావాలి కదా. నేను అధికారం కోసం ఓట్లు అడగడంలేదు, మార్పు కోసం ఓట్లు అడుతున్నాం. ఇవాళ నేను మీకు మాట ఇస్తున్నా. ఉత్తరాంధ్ర వారికి ఉపాధి అవకాశాలు ఇక్కడే లభించేలా మనస్ఫూర్తిగా నేను కృషి చేస్తాను. ఒక్కసారి నేనేంటో చూడండి... ఉన్న ఒక్క ఎమ్మెల్యే వెళ్లిపోతే, పైగా ఓటమిపాలైతే ఎవరికైనా భయం కలుగుతుంది. కానీ నేను ఇన్నేళ్ల బట్టి వరుస ఓటములను ఎదుర్కొంటూనే ఎదుగుతూనే ఉన్నాను... ఎక్కడ ఆగలేదు. 150 మందితో ప్రారంభమైన జనసేన ఇవాళ ఆరున్నర లక్షల మంది క్రియాశీలక సభ్యులతో కొనసాగుతోంది. అమెరికా గత అధ్యక్షుడు అబ్రహాం లింకన్ మొదట్లో అనేక ఓటములు ఎదుర్కొన్నాడు. న్యాయవాద ఎన్నికల్లో, సెనేటర్ ఎన్నికల్లో, గవర్నర్ ఎన్నికల్లో కూడా ఓడిపోయాడు. చివరికి అమెరికా అధ్యక్షుడు అయ్యాడు. ఆయన అనుభవం ఏం చెబుతుందంటే... మనం అనుక్షణం యుద్ధానికి సన్నద్ధమవుతూ ఎదుగుతూ వెళ్లడమే. దీనికి దగ్గరదారులు అంటూ ఏవీ లేవు. నిలబడి నీ సత్తా చూపించడమే నాయకుడి తాలూకు కర్తవ్యం. ఇప్పటికిప్పుడు నేను వెళ్లి బీజేపీలో చేరితే నేను కోరుకున్న పదవి ఇస్తారు. కానీ, రాష్ట్ర విభజన జరిగిన పదేళ్ల తర్వాత కూడా మనం ఇంకా రాష్ట్ర రాజధాని ఎక్కడ ఉంది? రాష్ట్ర రాజధాని ఏది? అత్తారింటికి దారేది లాగా ఆంధ్రప్రదేశ్ కు రాజధాని ఏది? అని వెతుక్కుంటున్నాం. అత్తారింటికి దారేది అంటూ మూడు గంటల్లో కథ చెప్పేయొచ్చు... కానీ రాజధాని దారేదంటే కథ చెప్పలేం ఇక్కడ! ఇవాళ కూడా ఏపీకి రాజధాని లేదు. ఏపీ రాజధాని గురించి ప్రతిసారి ఢిల్లీ నుంచి ఎవరో ఒకరు చెప్పాలి. ఈ వైసీపీ నేతలు ఏం చేస్తున్నారు? ఉద్దానం కిడ్నీ సమస్య గురించి నేను వచ్చి చెప్పేంత వరకు మీకు తెలియదా? నన్ను విమర్శించే ఉత్తరాంధ్ర నాయకులను ప్రశ్నిస్తున్నా... ఉద్దానం సమస్యను ఎందుకు పట్టించుకోలేకపోయారు? అంటూ పవన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా సభకు వచ్చినవాళ్లు జేజేలు పలకడంతో పవన్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

## సిగ్గు లేకుండా 'ఆడుదాం ఆంధ్రా' అంటున్నాడు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు 2018-19లో 16 లక్షల మంది రైతులకు రూ.1,885కోట్ల పంట నష్టపరిహారం అందిస్తే... 2023 ఖరీఫ్ కి జగన్ రెడ్డి కేవలం 16 మంది రైతులకే పంటల బీమా ప్రీమియం కట్టాడని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ దుయ్యబట్టారు. ఇదేనా జగన్ రెడ్డి పదే పదే చెప్పే రైతు పక్షపాతం అని నిలదీశారు. కేంద్ర వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం... 2018-19లో కట్టిన ప్రీమియం కంటే అధికంగా 172.8 శాతం బీమా సొమ్ము రైతులకు నష్టపరిహారంగా చెల్లించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే తొలిస్థానంలో నిలిచిందని అన్నారు. నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి తాను రైతులకు చెల్లించిన పంటలబీమా నష్టపరిహారం సొమ్ము ఎంతన్నది తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల వల్ల సుమారు 60 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని... రైతులు రూ.30వేల కోట్లు నష్టపోయారని పట్టాభి వెల్లడించారు. కానీ, 2019 నుంచి 2023 వరకు ఎంతమంది రైతులకు ఎంత బీమా ప్రీమియం చెల్లించాడో.. పంటలు నష్టపోయిన రైతులకు ఎంత సొమ్ము చెల్లించాడో పూర్తి వాస్తవాలతో జగన్ రెడ్డి తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని స్పష్టం చేశారు. రైతులపై తనకున్న చిత్తశుద్ధి ఏమిటో జగన్ రెడ్డి అన్నదాతల సాక్షిగా నిరూపించుకోవాలని అన్నారు. రైతుల జీవితాలతో ఫుట్ బాల్ ఆడుకున్న జగన్ రెడ్డి సిగ్గులేకుండా ఆడుదాం ఆంధ్రా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మిగ్జామ్ తుపాను ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎప్పటిలానే మొద్దు నిద్ర పోయిన జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం సకాలంలో స్పందించి ప్రజల్ని అప్రమత్తం చేయకపోవడంతో, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా భారీనష్టం జరిగిందని పట్టాభి విమర్శించారు.

### ఏపీలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి
# నోటిఫికేషన్ విడుదల




అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ లో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. డిగ్రీ, ఆపై విద్యార్హత కలిగిన వారు గ్రూప్-2 ఉద్యోగాలకు అర్హులు. నూతన సిలబస్ ప్రకారమే గ్రూప్-2 పరీక్ష ఉంటుందని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. మొత్తం 897 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 331 ఎగ్జిక్యూటివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. ఈనెల 21 నుంచి జనవరి 10 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. గ్రూప్-2 ఉద్యోగాలకు స్క్రీనింగ్ పరీక్ష (ప్రిలిమినరీ పరీక్ష) ఫిబ్రవరి 25న నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను ఏపీపీఎస్సీ నిర్ణయించిన నిష్పత్తి ఆధారంగా మెయిన్ పరీక్షకు షార్ట్‌లిస్ట్ చేస్తారు. మెయిన్ పరీక్ష తేదీలను తర్వాత ప్రకటిస్తారు. మెయిన్ రాత పరీక్షలో మెరిట్ ఆధారంగా అభ్యర్థులకు కంప్యూటర్ ప్రొఫిషియన్సీ పరీక్ష నిర్వహిస్తారు. స్క్రీనింగ్ పరీక్ష ఆఫ్‌లైన్ మోడ్(ఓఎంఆర్)లో ఆబ్జెక్టివ్‌విధానంలో ఉంటుంది. అలాగే, మెయిన్ పరీక్ష కూడా ఆఫ్‌లైన్ మోడ్‌లోనే నిర్వహిస్తారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరువున అన్ని చర్యలు తీసుకోవడం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం పెరవల్లి మండలం పెరవల్లి కానూరు ముసలిమర్రు తీపర్రు గ్రామాల్లో మిచాంగ్ తూఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన నేలవాలిన వరిపంటలను పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు, నిడదవోలు శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరువున అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యంలో తేమశాతం తేడాను పరిగణలోకి తీసుకొని రైతుకి, మిల్లర్లకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. రైతులు పంపిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరితగతిని అన్ లోడింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ విధానంలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామన్నారు. నష్టపోకుండా వారి పంట నష్టపరిహారాన్ని లెక్కించి ఆ మేరకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ అందించే విధంగా ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తుందన్నారు. మిచౌంగ్ తుఫాను వలన వరితోపాటు ఉద్యాన పంటలకు సంబంధించి అరటి ఇతర పంటలకు దెబ్బతిన్న వాటిని అధికారి యంత్రాంగం గుర్తించి ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. శాసనసభ్యులు జి.శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ రైతులకు అండగా ఈ ప్రభుత్వం ఉందని రైతాంగం ఎవరు అధైర్య పడవద్దని చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వారికి అండగా నిలవాలన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రతి గింజ కొని రైస్ మిల్లులకు తరలించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నిన్న సాయంత్రం నుంచి కోసిన ధాన్యం మాత్రమే పొలాల్లో ఉన్నాయి, దాన్ని కూడా త్వరితగతిన తరలించి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని ప్రభుత్వం వారికి తోడుగా ఉంటుందని రైతులకు ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో టోరంటో వంటి సుడిగాలుల వలన వరితోపాటు అరటి కూడా దెబ్బన్నదని, రైతులకు ఇన్సూరెన్స్ తో పాటు ఇన్పుట్ సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### మహ్మద్ ప్రవక్త సూచనలు ఆచరించేవారు
# విగ్రహారాధన చేయరు



ఇటీవల కొందరు వ్యక్తులు టిప్పు సుల్తార్ విగ్రహం పెడతామంటూ బయల్దేరారని, అది రాజకీయం కోసం ప్రజల మధ్య చిచ్చు రేపేందుకు చేస్తున్న ప్రయత్నమేనని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. మహ్మద్ ప్రవక్తను అనుసరించేవారు కానీ, టిప్పు సుల్తాన్ ను అభిమానించేవాళ్లు కానీ విగ్రహారాధన చేయరని తెలిపారు. మరి సిద్ధాంతపరంగా విగ్రహారాధనను వ్యతిరేకించే ఓ వర్గానికి చెందిన వ్యక్తులు ఇప్పుడు విగ్రహం ఏర్పాటు చేస్తున్నారంటే దీని వెనుకున్న రాజకీయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మేం సమాజంలో హిందువులను, ముస్లింలను, క్రిస్టియన్లను అందరినీ గౌరవిస్తాం. ఉద్దేశపూర్వకంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం. విగ్రహాన్ని పెట్టాలని ప్రయత్నిస్తున్న వైసీపీ పెద్దలకు ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. రాజకీయాలు మానుకోండి... ప్రజల వద్దకు వెళదాం... ఎవరి విగ్రహం ఏర్పాటు చేయాలో ప్రజలే చెబుతారు అంటూ స్పష్టం చేశారు. అనంతపురంలో బీజేపీ నేతలు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోగా, ఇంతలో వైసీపీ నేతలు టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారంటూ విష్ణువర్ధన్ రెడ్డి మండిపడుతున్నారు.



# మంత్రులతో తొలిసారి సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం




తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. కొన్ని గంటల ముందే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువదీరింది. రేవంత్‌తో సహా 11 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇదిలా ఉంటే ఈ సాయంత్రమే ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి సచివాలయంలోకి అడుగుపెట్టనున్నారు. అనంతరం కొత్త మంత్రులతో 5 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో వీటి అమలుపై మంత్రులతో చర్చించారు. పథకాల అమలు, ప్రభుత్వాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న అంశాలపై మంత్రివర్గంతో చర్చించారు. ఇదిలా ఉంటే ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ అగ్ర నేతలంతా తాజ్ కృష్ణ హోటల్‌కి చేరుకున్నారు. వీరితో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, తన కేబినేట్ మంత్రులు హోటల్‌కి వచ్చారు. సోనియా , రాహుల్, ప్రియాంక, ఖర్గేలతో రేవంత్‌రెడ్డి, మంత్రులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై మరోసారి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం కొద్దిసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశం ముగియడంతో సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే మళ్లీ తిరిగి ఢిల్లీకి బయల్దేరారు. ఈ మేరకు తాజ్ కృష్ణ హోటల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి సీఎం రేవంత్‌రెడ్డి, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ, మంత్రులు వెళ్లారు. ఏఐసీసీ అగ్ర నేతలకు వీడ్కోలు పలకనున్నారు.

# ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, మంత్రులుగా ప్రమాణ స్వీకారం





తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క, మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ ప్రమాణస్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ముఖ్యమంత్రిగా పదవీప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి, ఆయన మంత్రుల బృందానికి శుభాభినందనలు. ఇక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని మొదలైంది. బంగారు తెలంగాణ కలను మేం సాకారం చేస్తాం. మేం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి మాట నిలువుకుంటాం అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

## మంత్రి మల్లు భట్టి విక్రమార్క



మల్లు భట్టివిక్రమార్క తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ప్రస్తుతం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరవున మధిర శాసనసభ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.12 2009, 2014 ఎన్నికలలో శాసన సభ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 2009 నుండి 2011 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చీఫ్ విప్‌గా ఉన్నాడు, 2011 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు డిప్యూటీ స్పీకర్‌గా కూడా పనిచేశాడు. మల్లు భట్టివిక్రమార్క 1961, జూన్ 15న మల్లు అఖిలాండ, మాణిక్యమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, వైరా మండలం, స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జన్మించాడు.4 ఈయన అన్న మల్లు అనంత రాములు నాగర్‌కర్నూల్ లోకసభ నియోజకవర్గం మాజీ పార్లమెంటు సభ్యుడు కాగా,5 మరో అన్న మల్లు రవి మాజీ పార్లమెంటు సభ్యుడు, శాసనసభ సభ్యుడు. విక్రమార్క హైదరాబాదులోని కళాశాల నుండి గ్రాడ్యుయేషన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. విక్రమార్కకు నందినితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు (సూర్య విక్రమాదిత్య, సహేంద్ర విక్రమాదిత్య) ఉన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన భట్టి విక్రమార్క 2007 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా పనిచేశాడు. 2009లో తొలిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2009లో చీఫ్ విప్ అయ్యాడు.67 2011, జూన్ 4న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యాడు.8 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీనుండి పోటీచేసి సమీప సి. పి. యం పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు పై 12,329 ఓట్ల మెజారిటీ తో గెలుపొందాడు.9 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేసి సమీప తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు పై 3567 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. బోడేపూడి వెంకటేశ్వరరావు తర్వాత మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన రెండో వ్యక్తిగా విక్రమార్క నిలిచాడు. 2019 జనవరి 18న తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) నేతగా నియామకమయ్యాడు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు



జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ మాజీ కేబినేట్ మంత్రి. ఈయన తెలంగాణ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా విధులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్లో 1955, ఆగస్టు 10 న జన్మించారు. జూపల్లి కృష్ణారావుకు సుజనతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు (వరుణ్ జూపల్లి, అరుణ్ జూపల్లి) ఉన్నారు. జూపల్లి కృష్ణరావు ఒక బ్యాంకు ఉద్యోగిగా తన జీవితాన్ని ప్రారంభించారు. క్రమంగా నిర్మాణరంగంలోకి ప్రవేశించి విజయం సాధించారు. జూపల్లి కృష్ణారావు 1999, 2004, 2009, 2012 ఉపఎన్నికలు, 2014లలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.89 కొల్లాపూర్ నియోజకవర్గం నుండి వరుసగా 5 సార్లు ఎన్నికైన మొదటి ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు. వై.యస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో ఆహార, పౌర సరఫరా, లీగల్ కొలతల వినిమయ వ్యవహారాల శాఖల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో ఎండోమెంట్ శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. 2011, అక్టోబరు 30న కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్ర సమితి చేరారు. ఆయన 2014లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ నుండి పోటీ చేసి గెలిచి కేసీఆర్ మంత్రివర్గంలో పంచాయితీ రాజ్ గ్రామీణాభివృాఎద్ధి శాఖ మంత్రిగా పని చేశాడు. జూపల్లి కృాఎష్ణరావు 2018లో టీఆర్ఎస్ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయాడు.12 బీరం హర్షవర్ధన్ రెడ్డి అనంతరం టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో పార్టీతో అసంతృాఎప్తితో ఉన్న ఆయన 2023 ఏప్రిల్ 09న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్త గూడెంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నాడు. ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడంతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను 2023 ఏప్రిల్ 10న బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసింది.

## మంత్రి కొండా సురేఖ



మాజీ మంత్రి శ్రీమతి శ్రీకొండా సురేఖ వరంగల్ జిల్లాకు చెందిన భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ నాయకురాలు ఆమె వరంగల్ గ్రామీణ జిల్లాకు చెందిన ఊకల్ లో 19 ఆగస్టు 1964 తుమ్మ చంద్రమౌళి రాద దంపతులకు జన్మించారు. పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదివారు. ఆమె 1995లో మండల పరిషత్ కు ఎన్నికైనారు. 1996లో ఆమె ఆంధ్రప్రదేశ్ పి.సి.సి సభ్యురాలిగా నియమింపబడ్డారు. 1999 లో ఆమె శాయంపేట నియోజకవర్గం నుండి శాసనసభ్యురాలిగా ఎన్నికైనారు. 1999లో ఆమె కాంగ్రెస్ లెసిస్లేచర్ పార్టీ కోశాధికారిగానూ, మహిళ, శిశు సంక్షేమశాఖ సభ్యురాలిగానూ, ఆరోగ్య, ప్రాథమిక విద్య కమిటీ సభ్యురాలిగా కూడా ఉన్నారు.ఆమె ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యురాలిగా 2000లో నియమింపబడ్డారు. 2004లో శాయంపేట శాసనసభ్యురాలిగా ఎన్నికైనారు. ఆమె కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైనారు. 2005లో ఆమె మ్యునిసిపల్ కార్పొరేషన్ కు ఎక్స్ అఫీసియో సభ్యురాలిగా ఉన్నారు. 2009 లో పరకాల శాసనసభ నియోజకవర్గం శాసనసభ్యురాలిగా ఎన్నికైనారు. ఆమె వై.యస్.రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో మహిళాభివృాఎద్ధి, శిశు సంక్షేమం, బధిరుల సంక్షేమ మంత్రిగా కూడా పనిచేసారు.3 కానీ రాజశేఖరరెడ్డి మరణం తరువాత ఆయన కుమారుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి అత్యధిక మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పదవిని కాంగ్రెస్ అధిష్టానం యివ్వనందున ఆ పదవికి రాజీనామా చేసారు. జగన్మోహనరెడ్డి కారణంగానూ, రాజశేఖరరెడ్డి పేరును ఎఫ్.ఐ.ఆర్ లో చేర్చడం మూలంగానూ జూలై 4 2011 న తన శాసన సభ్య సభ్యత్వానికి రాజీనామా చేసారు. ఆమె 2012 జూన్ 12 న మరల జరిగిన ఉప ఎన్నికలలో పరకాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేసారు. జగన్మోహనరెడ్డి పార్టీ సభ్యుల మూలంగా ఆమె జూలై 2913 న వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన రెండో జాబితాలో తూర్పు వరంగల్ అభ్యర్థిగా ప్రకటించింది.

## పవిత్ర హృదయంతో ప్రమాణం చేస్తున్నా



## మంత్రిగా అనసూయ అలియాస్ సీతక్క

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నేడు కొలువుదీరింది. తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో పాటు, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. గిరిజన బిడ్డగా నక్సలైట్ నుండి మంత్రిగా ఎదిగిన ధనసరి అనసూయ అలియాస్ సీతక్క ప్రమాణస్వీకారం అందరికీ ఆసక్తిని కలిగించింది. ప్రమాణస్వీకారానికి సీతక్కని పిలిచిన వెంటనే ఆమె వేదికపైకి చేరుకోగానే అభిమానులు కేరింతలతో హోరెత్తారు. ఎల్బీ స్టేడియం ప్రాంగణమంతా మోత మోగిపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తన అభిమానులకు అభివాదం చేసిన సీతక్క మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా మంత్రులంతా దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని చెబితే సీతక్క మాత్రం దైవ సాక్షికి బదులుగా పవిత్ర హృాఎదయంతో అని ప్రమాణం చేశారు. తెలుగులోనే ప్రమాణ స్వీకారం చేసిన సీతక్క శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూవుతానని,భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, తెలంగాణా రాష్ట్ర మంత్రిగా, నా కర్తవ్యాన్ని శ్రద్ధతో, అంతఃకరణ చిత్త శుద్ధితో నిర్వహిస్తానని, భయం గానీ, పక్షపాతం కానీ, రాగద్వేషాలు కానీ లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తానని పవిత్ర హృాఎదయంతో ప్రమాణం చేస్తున్నాను అంటూ ప్రమాణం చేశారు. సీతక్క ప్రమాణస్వీకారం అనంతరం కూడా స్టేడియంలో జయ జయ ధ్వానాలు మారుమోగాయి. అనంతరం సీతక్క ను కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ హత్తుకుని, నవ్వుతూ ఆమె భుజం తట్టి అభినందనలు తెలియజేశారు. సీతక్క మాత్రమే కాదు కొండా సురేఖను సైతం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ ఆలింగనం చేసుకోవడంతో కొండా సురేఖ భావోద్వేగానికి లోనయ్యారు. కాగా మంత్రులంతా తెలుగులో ప్రమాణం చెయ్యగా ఒక్క దామోదర రాజనర్సింహ ఇంగ్లీష్ లో ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి సహా మిగతా మంత్రులంతా దైవ సాక్షిగా అని ప్రమాణం చేస్తే, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క మాత్రమే పవిత్రమైన హృదయంతో అని ప్రమాణం చేశారు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ రాజకీయనాయకుడు, మాజీ మంత్రి. పూర్వం ఖమ్మం జిల్లా లోని సత్తుపల్లి, ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించాడు, అలానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు మంత్రివర్గంలో, తెలంగాణ రాష్ట్రం లో కేసిఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసారు.ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా పని చేశాడు. 2023 లో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాడు.ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తుమ్మలది విశిష్ట స్థానము. రాష్ట్రంలోని ప్రధాన పార్టీని ఒంటిచేత్తో మూడు దశాబ్దాల పాటు ఆయన నడిపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఆయన క్రియాశీలకంగా పనిచేశారు. తన అనుచరులను ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దారు. 1982 సెప్టెంబరులో చర్ల మండలం ఏటుపాక గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ సమక్షంలో ఆయన పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆయనకు రాజకీయ జన్మనిచ్చింది సత్తుపల్లి నియోజకవర్గం. పూర్వ సత్తుపల్లి నియోజకవర్గంలోని దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన ఆయన తన రాజకీయాలను అక్కడి నుంచే ప్రారంభించారు. తెలుగుదేశం స్థాపించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన ఓటమి చవిచూశారు. మళ్లీ ఏడాదిన్నరకే 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. అప్పుడే ఆయనకు ఎన్టీఆర్ కేబినెట్ ర్యాంకు ఇచ్చారు. ఆయన 1985,1994,1999,2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి, 2016లలో తెరాస పార్టీ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యాడు, 2015లో మండలికి ఎన్నికయ్యాడు.2004 ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఆయన ఆర్అండ్‌బీ, స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రిగా భాధ్యతలు నిర్వహించాడు. 2016లో పాలేరు ఉపఎన్నికలో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సుచరితపై 45,684 ఓట్ల మెజారిటీతో గెలిచాడు.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన రెండో జాబితాలో ఖమ్మం అభ్యర్థిగా ప్రకటించింది.

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు (జ. 1969 మే 30 ) భారతీయ రాజకీయ నాయకుడు, భారత జాతీయ కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు . ఆ రాష్ట్రం విభజించబడటానికి ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, శాసన వ్యవహారాల మంత్రిగా ఉన్నాడు. అతను ఇప్పుడు తెలంగాణలో జరిగిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మంథని నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అతను శాసన సభ్యునిగా ఆయన నాలుగోసారి గెలుపొందాడు. శ్రీధర్ బాబు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులలో ఒకడు. అతను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగము ఉపాధ్యక్షులలో ఒకడు.

ఆయన మంథని శాసనసభ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు. శ్రీధర్‌బాబు 1969 మార్చి 9, లో జన్మించారు. అతని ప్రముఖ కాంగ్రెస్‌నేత, శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు, జయమ్మల మూడవ కుమారునిగా జన్మించారు..34 అతను ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయవాద విద్యను అభ్యసించారు. 1998లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాద వృాఎత్తిని చేపట్టారు. 1999లో తండ్రి హత్య జరగడంతో ఆయన రాజకీయ వారసునిగా రాజకీయాల్లో అడుగుపెట్టి కొనసాగుతున్నారు. శ్రీధర్‌బాబు శైలజ రమ్యర్‌ను వివాహం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ హాండీక్రాఫ్ట్స్ దేవ్ కార్పొరేషన్ లిమిటెడ్కు ఆమె వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆ సమయంలో అతను తన తండ్రి పనిని మంథని నియోజకవర్గంలో, మరింత ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లాలో కొనసాగించాలని నిర్ణయించుకున్నాడు.విద్యార్థిగా గొప్ప క్రికెటర్ - అతను నిజాం కళాశాల, హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించాడు.

## మంత్రిగా దామోదర రాజనర్సింహ



నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా దామోదర రాజనర్సింహ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ తమిళసై ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన తెలుగులో కాకుండా ఆంగ్లంలో ప్రమాణ స్వీకారం చేయడం గమనార్హం. ఈ ఎన్నికల్లో రాజనర్సింహ అందోల్ నియోకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 65 ఏళ్ల వయసు గల రాజనర్సింహకు సుదీర్ఘ రాజకీయన అనుభవం ఉంది. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి కాంగ్రెస్‌లోనే రాజనర్సింహ పార్టీకి విశేషమైన సేవ చేశారు. గతంలోనూ మంత్రిగా కూడా పని చేశారు. ఆయన చేసిన సేవలను గర్తించిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం మంత్రివర్గంలో చోటు కల్పించింది. కాగా గతంలోనూ మంత్రిగా పని చేసిన రాజనర్సింహకు విశేషమైన అనుభవం ఉంది. 1958 డిసెంబర్ 5న దామోదర రాజనర్సింహ జన్మించారు. ఇంజనీరింగ్ చదివిన రాజనర్సింహ 1989లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాయకీయాల్లోకి అరంగేంట్రం చేశారు. 1989లో ఆందోల్ నియోజవర్గం నుంచి మొదటిసారిగా శాసనసభకు పోటీ చేశారు. మొదటిసారే శాసనసభ్యుడిగా విజయం సాధించారు. 2004లో మళ్లీ ఆందోల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటిసారిగా 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో చోటు లభించింది. వైఎస్సార్ మంత్రి వర్గంలో ప్రాథమిక విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 2009లో ఆందోల్ నుంచి గెలుపొందిన దామోదర రాజనర్సింహ వైఎస్సార్, కొణిజేటి రోశయ్య మంత్రివర్గాల్లో పని చేశారు. 2010 డిసెంబర్‌లో ఏర్పాటైన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి వర్గంలో కూడా ఆయనకు చోటు దక్కింది. 2011 జూన్ 10న ఉప ముఖ్యమంత్రి పదవి కూడా లభించింది. 2023 ఆగస్టు 20న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానిత సభ్యుడిగా నియమితులయ్యారు. కాగా రాజనర్సింహ తండ్రి సి. రాజనర్సింహ కూడా ఆందోల్ నుంచే 3 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు.

DBS

**సేఫ్ డిపాజిట్ లాకర్ - బ్రేక్ ఓపెన్ నోటీసు**

DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ **గాజువాక** శాఖలో (**"బ్యాంక్"**) క్రింద పేర్కొన్న కస్టమర్‌లు (**"లాకర్ హైరర్"**) సేఫ్ డిపాజిట్ లాకర్లను (**"లాకర్"**) అద్దెకు తీసుకున్నారని సాధారణ ప్రజల సమాచారం కోసం తెలియజేయబడింది. పేర్కొన్న లాకర్ 7 సంవత్సరాల పాటు ఆపరేట్ చేయకుండా ఉంది మరియు పేర్కొన్న లాకర్ ఆపరేట్ చేయకపోవడానికి గల కారణాన్ని తనిఖీ చేయడానికి, బ్యాంక్ పైన పేర్కొన్న చిరునామాపై లాకర్ హైరర్‌కు అనేక నోటీసులు పంపించింది. ఇప్పటి వరకు, లాకర్ హైరర్ నుండి బ్యాంక్ ఎటువంటి ప్రతిస్పందనను అందుకోలేదు.

| లాకర్ అద్దెదారు పేరు | లాకర్ హైరర్ చిరునామా | లాకర్ నంబర్ | లాకర్ అద్దె తేదీ |
|---|---|---|---|
| శ్రీమతి P శ్రీరాగ స్వాతి | డోర్ నెం. 31-8-25, కురమ్మనపాలెం, వడ్లపూడి, విశాఖపట్నం - 530044 ఆంధ్రప్రదేశ్ | 91 | 16.10.2006 |
| శ్రీ G.V రాజు & శ్రీమతి అన్నూ వర్గీస్ | డోర్ నెం. 5-1324/1, IDA, ఆటో నగర్, విశాఖపట్నం - 530012, ఆంధ్ర ప్రదేశ్ | 90 | 23.02.2008 |
| శ్రీ Y.S.S ప్రకాష్ రావు & శ్రీమతి Y. రేవతి | డోర్ నెం. 10-2-37, మెహర్ నగర్, గాజువాక, విశాఖపట్నం - 530026 ఆంధ్ర ప్రదేశ్ | 44 | 03.06.2008 |
| శ్రీ K. మల్లికార్జున రావు | MIG-II-132, వికాస్ నగర్ కాలనీ, గాజువాక, విశాఖపట్నం - 530026 | 37 | 03.05.1994 |
| శ్రీ R.V శరత్ చంద్ర | స్టీల్ ప్లాంట్ గేట్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530044 | 17 | 26.08.1994 |

సేఫ్ డిపాజిట్ లాకర్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించిన మార్గదర్శకాల ప్రకారం, బ్యాంక్ పేర్కొన్న లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తోంది. పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్‌లలో ఎవరైనా ఏదైనా క్లెయిమ్ కలిగి ఉంటే, దయచేసి క్లెయిమ్ యొక్క చెల్లుబాటు అయిన రుజువుతో పాటు ఈ నోటీసు తేదీ నుండి ముప్పై (30) రోజులలోపు మా **గాజువాక** శాఖను సంప్రదించండి. ఒకవేళ, బ్యాంక్ ఎవరి నుండి అయినా లేదా లాకర్ హైరర్ నుండి అద్దెకు సంబంధించిన బకాయిలను పొందనట్లయితే, ఆ లాకర్ బ్రేక్ ఓపెన్‌తో బ్యాంక్ కొనసాగుతుంది. లాకర్ హైరర్‌లకు లేదా బ్రేక్ ఓపెన్ చేయడానికి మరియు పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్లకు బ్యాంక్ బాధ్యత వహించదు.

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ కోసం,
అధికారిక సంతకము

సూర్య
విజయవాడ
శుక్రవారం
8 డిసెంబర్ 2023



సంపాదకీయం
editpage@suryaa.com

దేశ మాతృ గౌరవాన్ని కాపాడటానికి, దేశ రక్షణక కోసం, ప్రాణాలను ఫణంగా పెడుతూ, ధైర్యంగా పోరాట బాటలో పయనిస్తున్న సాయుధ య-ువత, అలాగే అమరవీరుల త్యాగాలను ఎలా విస్మరించగలం. విధి నిర్వహణలో అసువులు బాసిన వారి కుటుంబాలకు, యుద్ధ భూమిలో క్షతగాత్రులకు ఏ మిచ్చి రుణం తీర్చుకోగలం. భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన వెంటనే, ప్రభుత్వం తన రక్షణ సిబ్బంది సంక్షేమాన్ని నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించింది. ఆగష్టు 28, 1949 న, రక్షణ మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కమిటీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 7 న ఒక జెండా దినోత్సవాన్ని జరుపు కోవాలని నిర్ణయించింది. 1993 లో, భారత రక్షణ మంత్రిత్వ శాఖ సంబంధిత సంక్షేమ నిధులను ఒకే సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి (ఫ్లాగ్ డే ఫండ్)గా ఏకీకృతం చేసింది .

జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా పౌరులకు చిన్న జెండాలను పంపిణీ చేయడం, విరాళాలు సేకరించడం. దేశం కోసం పోరాడే సాయుధ దళాల సిబ్బంది సంబంధిత కుటుంబాలను, ఆధార పడిన వారిని జాగ్రత్తగా చూసుకోవడం భారత దేశ పౌర బాధ్యత అని భావించి నందున పతాక దినోత్సవం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. వివిధ

## త్యాగమూర్తుల సేవలను గుర్తెరగాలి

యుద్ధాలలో, సరిహద్దు రక్షణ, ఉగ్రవాదం, తిరుగు బాటును ఎదుర్కోవడంలో, మన సాయుధ దళాలు వివిధ సందర్భాలలో విలువైన ప్రాణాలను కోల్పోతూనే ఉన్నాయి. ఆ సందర్భాలలో కొద్దిమంది వికలాంగులు కావడం కూడా జరుగుతున్నది. అలాంటి కుటుంబం అనుభవించే బాధలు వర్ణనాతీతం.

గాయపడినవారికి పునరావాసము, కల్పించడం, మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబీకుల సంక్షేమము, పునర్నివాసము, కల్పించడం, సర్వీసులో గల సిబ్బంది, వారి కుటుంబీకుల సంక్షేమము ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. వారి సంరక్షణ, సంక్షేమం, పునరా వాసం జాతి బాధ్యత. అలాగే తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న మాజీ సైనికులు చికిత్స కోసం అధిక వ్యయాన్ని భరించలేని వారు ఉన్నారు. అందువల్ల, వారి సంక్షేమం గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం అనివార్యం. వారిపై ఆధారపడే వారిని చూసుకోవాల్సిన బాధ్యతను ఫ్లాగ్ డే తెరపైకి తెస్తుంది. అట్టి అవసరమైన వారికి సహాయాన్ని అందించడానికి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ చర్యలు సరిపోవు. అందువల్ల, ప్రతి పౌరుడు వారి సంరక్షణ, మద్దతు, పునరావాసం కోసం ఆర్థిక సహాయాన్ని అందించడంలో స్వచ్ఛంద సహకారాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. అందుకే ఈరోజు సాయుధ దళాల జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా ఆర్మీ, నేవీ, వైమానిక దళం చేసిన సేవలు గుర్తుకు తెచ్చుకుని, అమరవీరుల, వికలాంగ సిబ్బందిపై ఆధారపడిన వారి పునరావాసం, సంక్షేమాన్ని పట్టించు కోవడం ప్రతి పౌరుడి విధి.

రక్షణ మంత్రిత్వ శాఖలో భాగమైన కేంద్రీయ సైనిక్ బోర్డు స్థానిక అధికారుల ద్వారా ఈ నిధుల సేకరణను దేశ.వ్యాప్తంగా నిర్వహిస్తారు. సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ పరిపాలనకు కేంద్రియ సైనిక్ బోర్డు బాధ్యత వహిస్తుంది. దీనిని మేనేజింగ్ కమిటీ నిర్వహిస్తుంది. కేంద్రంలో రక్షణ మంత్రి నేతృత్వంలో, రాష్ట్ర / కేంద్రం పాలితాలలో గవర్నర్ / లెఫ్టినెంట్ గవర్నర్ ఆధ్వర్యం వహిస్తారు. భారత ప్రభుత్వ అత్యున్నత సంస్థ అయిన కేంద్రీయ సైనిక్ బోర్డ్ 32 మంది సైనిక్ బోర్డులు, 392 జిల్లా సైనిక్ బోర్డుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలకు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ నుండి నిధులు సమ కూరుతాయి. కేంద్రంలోని కేంద్రీయ సైనిక్ బోర్డు మాదిరిగానే రాష్ట్ర, జిల్లా సైనిక బోర్డుకు... మాజీ సైనికులు, వితంతువులు మరియు ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాల్లో నివసిస్తున్న వారిపై పునరావాసం, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఆయా సైనిక్ బోర్డులు బాధ్యత వహిస్తాయి.

భారత సాయుధ త్రివిధ దళాల...భారత సైన్యం , భారత వైమానిక దళం, భారత నావికాదళం మూడు సేవలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎరుపు, లోతైన నీలం, లేత నీలం రంగులలో చిన్న జెండాలు విరాళాలకు బదులుగా పంపిణీ చేయ బడతాయి. సేకరణ స్వచ్ఛంద సంస్థల ద్వారా అధికారిక, అనధికారిక మార్గాల ద్వారా నిర్వహించ బడుతుంది. దేశ ప్రజల ధన, ప్రాణ, మాన రక్షణకై అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తి స్తూ, విధి వంచితులుగా మారిన త్యాగ మూర్తులకు, వారిపై ఆధార పడిన కుటుంబీకులకు చేయూత అందించాల్సిన అవసరాన్ని, బాధ్యతను దేశ వాసులుగా అందరూ గుర్తించాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రేవంత్ రెడ్డికి పాలన అంత వీజీ కాదు



■ అనూహ్యంగా కాంగ్రెస్‌లో చేరిన మాస్ లీడర్ ■ కేసీఆర్‌తో ఆది నుంచి ఢీ అంటే ఢీ అనే రాజకీయం ■ రేవంత్‌పై కల్వకుంట్ల కుటుంబం ముప్పేటదాడులు ■ ఇటు పార్టీలనూ తప్పని సీనియర్లతో తలనొప్పులు ■ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది కొద్దిరోజులే అంటూ అప్పుడే ప్రచారం

మణికంఠ శ్రీనివాస్
94408 28164

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత గడిచిన పదేళ్లలో సాగిన పాలన రేవంత్ రెడ్డి ముందు అనేక సవాళ్లను నిలిపింది. రేవంత్ రెడ్డికి ముందున్న సవాళ్లల్లో కేసీఆర్ కు ధీటుగా పార్టీని సమైక్యంగా ఉంచుకుంటూ పరిపాలన చేయడం. ఎటువంటి (మత) కలహాలు లేకుండా.. ప్రజలకు భరోసానిచ్చే ప్రభుత్వాన్ని నడపడం.. ఇవి కాకుండా అత్యంత కీలకంగా చెప్పుకునే సవాళ్లుఉండనే ఉన్నాయి. నిజానికి రేవంత్ కాంగ్రెస్లో చేరికే అనూహ్యం . కాంగ్రెస్ అంటేనే రిస్క్ కి దూరం అని నావెల్టీని అడాప్ట్ చేసుకోదు అన్న వారికి తెలంగాణా పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి నియామకం షాకింగ్ న్యూస్‌గా అప్పట్లో వినిపించింది. ఇంతకాలం తెలంగాణా కాంగ్రెస్ లో సీనియర్లు అనబడే వారు చేసిన హంగామా అంతా ఇంతా కాదు, ఒక వైపు ప్రపంచం ముందుకు పోతోంది. తెలంగాణాలో పెద్దగా బలం లేని బీజేపీ కూడా బయట నుంచి వచ్చిన వారికి పెద్ద పీట వేస్తోంది. రేవంత్ రెడ్డి లో ప్లస్ మైనస్ రెండూ ఉన్నాయి. ఆయన దూకుడు కలిగిన రాజకీయ నాయకుడు. తెలంగాణా కాంగ్రెస్ కి పక్కా మాస్ లీడర్. రాజకీయంగా చూసుకుంటే ఆయన యువకుడే. కేసీఆర్ అంటే జన్మ వైరం అన్నట్లుగా ఉంటారు. అందుకే ఆయన కసి కృషికి ఇది అగ్ని పరీక్ష అనే అంటున్నారు. ఒకనాడు వైఎస్సార్ ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ని అగ్రెస్సివ్ గా ఎలా నడిపించారో అలాంటి వేడి వాడి రేవంత్ రెడ్డి కి ఉన్నాయి. వైఎస్సార్ తో పోల్చకూడదు కానీ రేవంత్ ఇపుడున్న కాంగ్రెస్ నాయకులలో బెటర్ సెలెక్షన్ అనే చెప్పాలి.

టీయారెస్ తోనే రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం స్టార్ట్ అయింది. ఆయనది అచ్చంగా పదిహేనేళ్ల రాజకీయం. ఇంత తొందరగా ఆయన రాష్ట్రంలో అతి ముఖ్య నాయకుడు అవుతాడని ఎవరూ అనుకోలేదు. అది ఆయన కష్టమే అని చెప్పాలి. ఇక టీయారెస్ లో ఒక సాధారణ కార్పోరేటర్ గా ఆయన 2006లో గెలిచాడు, ఆ మీదట అక్కడ ధోరణులు నచ్చక టీడీపీలో చేరి ఎదిగాడు. చంద్రబాబు రేవంత్ రెడ్డి కి బాగా లిఫ్ట్ ఇచ్చాడు. దానికి ఆయన ఈ రోజుకీ ధన్యుడుగానే ఉంటాడని చెబుతారు. ఇక రేవంత్ రెడ్డి వంటి దూకుడు కలిగిన నాయకుడే కాదు, టీయారెస్ పట్లు కూడా తెలిసిన వాడు. ఆయన సారధ్యంలో కాంగ్రెస్ ని ఎదుర్కోవడం కేసీయార్ కి కొత్త కష్టం ఆ మారిందనే చెప్పాలి.తెలంగాణాలో టిడిపి కనుమరుగయ్యే ప్రమాదాన్ని ముందే గ్రహించిన రేవంత్ కాంగ్రెస్ లోకి జంప్ చేశారు. రేవంత్ ఎప్పుడైతే కాంగ్రెస్ లోకి జంప్ చేశారో అప్పటి నుండి ఇటు కాంగ్రెస్ కు అటు రేవంత్ కు బాగా ఊపొచ్చింది. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టి.. అధికార బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్‌కు షాక్ ఇద్దామనుకున్న బీజేపీ పప్పులు ఉడికే పరిస్థితి లేకుండా చేయటంతో పాటు ఆ పార్టీల నుంచి నేతలను వరుసగా కాంగ్రెస్ బాట పట్టించి అధికారం అందుకునే దిశగా అడుగులేయించారు

దాంతో ప్రతి విషయంలోను కెసియార్ తో పాటు కొడుకు కెటియార్, కూతురు కవిత, మేనల్లుడు హరీష్ రావులను వెంటాడుతున్నారు. నిజానికి రేవంత్ కు సరైన కౌంటర్ ఇవ్వటంలో పై నలుగురు చేతులెత్తేశారనే చెప్పాలి. ఇటువంటి పరిస్థితుల్లో కెసియార్ కు షాకుల మీద షాకులివ్వటానికి రేవంత్ భారీ వ్యూహాన్నే అమలు చేస్తున్నట్లు అర్థమైపోతోంది. రేవంత్ రెడ్డికి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మధ్య పోలికలు కూడా ఉన్నాయి. .

రేవంత్ రెడ్డి ముందున్న అతి పెద్ద సవాల్ కేంద్రం. కాంగ్రెస్ మీద కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కారాలుమిరియాలు నూరుతుంది. సందు దొరికితే చాలు ఇబ్బంది పెట్టడానికి శతవిధాలా ప్రయత్నిస్తూనే ఉంది. రాహుల్ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం, అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించడం లాంటి ఉదంతాలు ఇద్దరి మధ్య ఉన్న తీవ్ర వైరాన్ని చూపుతాయి. ఇక ఇప్పుడు అదే కాంగ్రెస్ నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యాడు రేవంత్ రెడ్డి. ఈ క్రమంలో కేంద్రం నుంచి రేవంత్ కు సాయం దక్కడం అనుమానమే. ఇంకా చెప్పాలంటే ఇబ్బందులు పెట్టే ప్రయత్నాలు కూడా చాలా ఎక్కువే అని చెప్పొచ్చు.

మాజీ సీఎం కేసీఆర్ ఎంత తాను బీజేపీ వ్యతిరేకమని చెప్పినా ఇద్దరి మధ్య లోపాయకారి ఒప్పందం ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతో కేంద్రం నుంచి కేసీఆర్ కు పెద్దగా ఇబ్బందులు ఎదురయ్యింది ఏమీ లేదు. కానీ రేవంత్ రెడ్డి విషయానికి వచ్చేసరికి వైరం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు దాన్ని ఎదుర్కోవడం, రాష్ట్రాన్ని పాలించడం కత్తిమీద సామే.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన నాటినుంచి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు మంచి టర్మ్స్ ఉన్నాయి. వీరిద్దరూ మంచి స్నేహితులు కూడా. ఇచ్చిపుచ్చుకునే పద్ధతి ఉంది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య గొడవలొచ్చినా సామరస్యపూర్వకంగానే సద్దుమణిగాయి. కానీ ఇప్పుడు పరిస్థితి అదికాదు. ఇక్కడ అధికారంలోకి వచ్చింది రేవంత్ రెడ్డి. తన శత్రువైన కాంగ్రెస్ పార్టీ నేత. జగన్, కేసీఆర్ బంధం ఎంత బలమైందో నిరూపించడానికి ఎన్నికల రోజు తెల్లవారుజామున నాగార్జున సాగర్ డ్యాం దగ్గర జరిగిన పరిస్థితే అద్దం పడుతుంది. సో... పొరుగు రాష్ట్రాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు మరో సమస్య.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత ప్రజలకు ఇచ్చిన 24 గంటల కరెంట్, నీళ్లు, ప్రాజెక్టులు, అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో కేసీఆర్ ఎన్నో లక్షల కోట్ల అప్పులు తెచ్చాడు. ముఖ్యంగా 24 గంటల కరెంట్ కోసం పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువ డబ్బులకు కరెంటును కొనుగోలు చేశారు. ఇప్పుడా అప్పులన్నీ రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుకు పాముల్లా చుట్టుకుంటాయి. దీనికి తోడు ప్రస్తుతం ప్రతిపక్షంగా మారిన బీఆర్ఎస్ పాలన సాగకుండా చేసే పనులు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది కొద్దిరోజులే, నాలుగు నెలల్లోనే తెలంగాణ ప్రజలకు తాము చేసిన తప్పేంటో అర్థం అవుతుంది అంటూ మొదలుపెట్టిన నెగెటివ్ టాక్. దీన్ని అధిగమించి పాలనను చూపించగలగాలి. ఇవన్నీ కలిసి రేవంత్ రెడ్డికి పాలన అంత వీజీ కాదు...

# కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా? లేదా? అనుమానమే!

■ కేసీఆర్ రేవంత్ వైరం ఇప్పటిది కాదు ■ అటు గవర్నర్ తమిళసైతో విభేదాలు అనేకం ■ ఓట్లేసిన ప్రజలకు, సిఎం రేవంత్‌కు కనీస అభినందనలు చెప్పని వైనం ■ నన్ను ఇంతవాడిని చేసింది కేసీఆర్ అంటున్న రేవంత్ ■ అసెంబ్లీలో చూడకూడదనుకున్న వ్యక్తి ఇప్పుడు సిఎం అయ్యాడు

బి.వెంకటరమణ
94407 40015

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంత ర్యూడా, ఈగోయిస్టా, అంత మొండా.. ఎందుకీ ప్రశ్నలు అంటే.. తెలంగాణ ఎన్నికలు పూర్తైన తర్వాత ఆయన వ్యవహరించిన తీరు. కొత్త ముఖ్యమంత్రికి కనీసం కంగ్రాట్స్ కూడా చెప్పనంత యాటిట్యూడా ఆయనకు... అనే ప్రశ్న వస్తోంది.కేసీఆర్ అంటే.. కేసీఆరే.. అది అందరికీ తెలిసిన విషయ-ుమే. ఎప్పుడు ఎవరి మీద కరుణ చూపుతారో.. ఎవరిపై కన్నెర్ర చేస్తారో ఆయనకు తప్ప ఎవరికీ తెలీదు. కేసీఆర్ ఓ వ్యక్తిని ప్రేమించడం.. ద్వేషించడం అన్నది పైకి కనిపించే పరిస్థితులను బట్టి జరగదు. ఆయన సీఎం అయిన తర్వాత అది మరీ ఎక్కువైంది. సొంత పార్టీ నేతల నుంచి అధికారుల వరకూ అందరూ ఆ పరిస్థితిని ఎదుర్కొన్న వారే. కానీ ముఖ్యమైన సందర్భాల్లో కొన్ని సాంప్రదాయాలను పాటించాలి కదా అంటుంటారు రాజకీయ పరిశీలకులు. ఎన్నికల తర్వాత కేసీఆర్ నుంచి పబ్లిక్ స్టేట్‌మెంట్ రాకపోవడం.. కొత్త ప్రభుత్వాన్ని అభినందించకపోవడం ఆశ్చర్యం కలిగించలేదు కానీ దానిపై చర్చ అయితే నడుస్తోంది.రేవంత్ రెడ్డికి కేసీఆర్‌కు మధ్య ఉన్న వైరం ఇప్పటిది కాదు. దాదాపుగా 15 ఏళ్లుగా అది నడుస్తోంది. కేసీఆర్‌కు తెలంగాణలో ఉన్న మొట్టమొదటి రాజకీయ శత్రువు ఎవరంటే అది కచ్చితంగా రేవంతే. కేసీఆర్ ఆ పరిస్థితి కల్పించారా.. లేక రేవంత్ తనకు తాను ఆ అవకాశం సృష్టించుకున్నా రా అన్న విషయం పక్కన పెడితే రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్న భావన ప్రజలందరిలో స్థిరపడిపోయింది. రేవంత్ రెడ్డి సహజంగా తనకున్న వాక్చుతుర్యంతో కేసీఆర్‌పై విమర్శలు చేయడం.. కేసీఆర్‌నే తన రాజకీయ ప్రత్యర్థిగా ఫిక్స్ చేసుకోవడంతో రాజకీయ వర్గాల్లోనూ అదే స్థిరపడిపోయింది. ఈ వైరం ఎక్కడ దాకా వెళ్లిందంటే.. కేసీఆర్ అసెంబ్లీలో రేవంత్ రెడ్డిని చూడటానికి కూడా ఇష్టపడనంత వరకూ వెళ్లిపోయింది. 2014- 18 మధ్య రేవంత్.. టీడీపీ శాసనసభాపక్ష నేతగా కేసీఆర్ ప్రభుత్వాన్ని చాలా సార్లు ఇబ్బంది పెట్టారు. అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ కు కూడా గురయ్యారు. నిజానికి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిని కాకముందు కూడా కాంగ్రెస్‌లో గ్రూపులు ఉన్నాయి. కాంగ్రెస్ కు నేతల మధ్య అభిప్రాయభేదాలు, గ్రూపులు కొత్త కాదు.. అన్నింటిని అధిగమించి అధికారంలోకి వసతుందని పూర్తి నమ్మకంతో తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనకు తెరపడే సమయం కోసం వేచి చూసాడు. . కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఈ విషయాన్ని గుర్తించాలంటూ ప్రచారం ఆరంభించారు.వాస్తవాలను పరిశీలిస్తే... టీయారెస్ తోనే రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం స్టార్ట్ అయింది. ఆయనది అచ్చంగా పదిహేనేళ్ల రాజకీయం. ఇంత తొందరగా ఆయన రాష్ట్రంలో అతి ముఖ్య నాయకుడు అవుతాడని ఎవరూ అనుకోలేదు. అది ఆయన కష్టమే అని చెప్పాలి. ఇక టీయారెస్ లో ఒక సాధారణ కార్పోరేటర్ గా ఆయన 2006లో గెలిచాడు, ఆ మీదట అక్కడ ధోరణులు నచ్చక టీడీపీలో చేరి ఎదిగాడు. చంద్రబాబు రేవంత్ రెడ్డి కి బాగా లిఫ్ట్ ఇచ్చాడు. దానికి ఆయన ఈ రోజుకీ ధన్యుడుగానే ఉంటాడని చెబుతారు. ఇక రేవంత్ రెడ్డి వంటి దూకుడు కలిగిన నాయకుడే కాదు, టీయారెస్ పట్లు కూడా తెలిసిన వాడు

ఈ క్రమంలోనే 2018లో రేవంత్‌ను అసలు అసెంబ్లీలోనే చూడకూడదనుకున్న కేసీఆర్ ఆయన నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. స్వయంగా హరీష్ రావు కొడంగల్ వెళ్లి మరీ ఎలక్షనీరింగ్ చేయడంతో రేవంత్ ఓడిపోయారు. కేసీఆర్.. రేవంత్ పై ఎప్పుడూ మాటల రూపంలో పెద్దగా రియాక్టవ్వలేదు కానీ చేతల్లో చూపించారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ ను పట్టుకోవడం... అనేక సందర్భాల్లో పోలీసులతో నిలువరించడం వంటివి చేశారు. రేవంత్ మాత్రం పూర్తిగా టార్గెట్ కేసీఆర్ అనే మాటల దాడినే కొనసాగించారు. కేసీఆర్ తనపై దృష్టిపెట్టడం వల్లనే తాను మరింత పెద్ద నాయకుడిగా ఎదిగానని.. ఓ రకంగా కేసీఆర్ కు తాను రుణపడి ఉన్నానని మొన్నటి ఎన్నికలకు ముందు అనేక ఇంటర్వ్యూలలో చెప్పారు. సో- కేసీఆర్ వర్సెస్ రేవంత్ అన్న ప్లాట్ 2023 ఎన్నికలకు ముందు ఫిక్స్ అయిపోయింది. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న, తెలంగాణ ప్రజల్లో అశేష అభిమానం ఉన్న కేసీఆర్ ను రేవంత్ మట్టికరిపించారనటంలో సందేహం లేదు.

కేసీఆర్ లాంటి స్టేచర్ ఉన్న నాయకుడికి ఇది తట్టుకోలేని ఓటమే. పైగా రేవంత్ చేతిలో జరగడం ఇంకా ఇబ్బంది పెట్టే విషయం. అయినా రాజకీయాల్లో గెలుపోటములు సహజం. వీటిని స్పోర్టివ్ గా తీసుకుని కొత్త ప్రభుత్వాలను అభినందించడం అన్నది అందరూ పాటించే సంప్రదాయం. ఎక్కడైనా ఓడిపోయిన ప్రభుత్వాధినేత కొత్త ప్రభుత్వానికి అభినందనలు చెప్పడం కాబోయే ముఖ్యమంత్రికి కంగ్రాట్స్ చేయడం జరుగుతాయి. కానీ ఆయన కేసీఆర్ కాబట్టి.. అలాంటిదేం చేయలేదు. రేవంత్ పై వ్యక్తిగతంగా కోపం ఉన్నా ప్రభుత్వానికి అయినా శుభాకాంక్షలు చెప్పాల్సింది. అదీ చేయలేదు. ఇక సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ ఏంటంటే... కొత్త ప్రభుత్వాన్ని వదిలేయండి... తమను నమ్మి ఓట్లేసి.. గెలిపించిన ప్రజలకు కూడా కృతజ్ఞతలు చెప్పలేదన్న విమర్శలు వస్తున్నాయి.



అసలు కేసీఆర్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇలాంటి ఆధిపత్య ధోరణే కారణమన్న లెక్క కూడా ఉంది. ప్రభుత్వం బాగానే పనిచేసిందని.. ఆయన కుటుంబమే అహంకార పూరితంగా వ్యవహరిస్తుంటారని.. కేసీఆర్ అయితే ఎవరికీ అందుబాటులో ఉండరనే భావన రాజకీయ వర్గాల్లో ఉంది. ఫలితాలు వచ్చిన వెంటనే కేటీఆర్ హుందాగా స్పందించారు. ప్రభుత్వానికి అభినందనలు చెప్పడంతో పాటు... ప్రజలకు కూడా కృతజ్ఞతలు చెప్పారు. కానీ ఈ పనిచేయాల్సింది... ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి కదా.. ఆయన పేరుతోనే ఎన్నికలకు వెళ్లినప్పుడు.. ఫలితాలకు బాధ్యుడైన కేసీఆర్ దీనిపై స్పందించి ఉండాలన్న మాటలు వినిపించాయి.

కేసీఆర్ కు రేవంత్‌తోనే కాదు.. తెలంగాణ గవర్నర్ తమిళసై తోనూ సమస్యలే. కొన్నేళ్లుగా ముఖ్యమంత్రి- గవర్నర్ మొహమొహాలు చూసుకోని పరిస్థితి. రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనకపోవడం... గవర్నర్ ను కలవకపోవడం, ప్రోటోకాల్ సమయాల్లో మంత్రులతో సరిపెట్టడం ఇలా చాలా జరిగాయి. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీల కంటే.. గవర్నరే ప్రభుత్వానికి ఓ ప్రతిపక్షంగా ఉన్నారు. మొన్న ఓటమితో గవర్నర్‌ను కలిసేందుకు కేసీఆర్ ఇష్టపడలేదు. తన ఓఎస్డీ ద్వారా రాజీనామా లేఖను పంపించారు.

రేవంత్ సీఎం కాబట్టి.. కేసీఆర్ అసెంబ్లీకి వెళతారా అన్న విషయంపై కూడా అనుమానాలున్నాయి. బహుశా కేటీఆర్, హరీష్ లలో ఒకరు ఎల్పీ లీడర్ అవుతారని అనుకుంటున్నారు. ఇప్పుడు తాజాగా కడియం శ్రీహరి పేరు కూడా వినిపిస్తోంది. ఇలాంటి పరాభవం రేవంత్ రెడ్డి తో జరిగాక.. కేసీఆర్ ఆయన్ను ఫేస్ చేసే పరిస్థితైతే ఉండదని ఆయన్ను ఎరిగిన వారందరూ చెబుతున్నారు.

కేసీఆర్ పరిపాలన కంటే.. ఆయన వ్యవహారశైలి వల్ల నెగటివ్ ఫలితాలు వచ్చాయనే వాదనలు నడుస్తున్న వేళ.. మళ్లీ భారస అగ్రనేత అలానే వ్యవహరించారు. మే బీ కేసీఆర్ అంటే కేసీఆర్ అంతే అనుకోవాలేమో.. ఆయన అలాగే ఉంటారేమో. మొత్తానికి రవ్వంత రెడ్డి అని ప్రత్యర్థులు విమర్శించినా రేవంత్ రెడ్డి తన టార్గెట్ కి దగ్గరకి రావడం విశేషంగానే చూడాలి

# జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం తెలంగాణ రాష్ట్ర గీతం కావాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినా తెలంగాణ రాష్ట్ర గీతంగా ఇప్పటికీ దేనిని ప్రకటించక పోవడం ఆందోళన కరమైన విషయం.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల లోనూ, పోరాటాలలోనూ జయ జయహే తెలంగాణ జననీ జయకేతనంఅనే గీతం అందరిలో నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని, పోరాట పటిమని,ఉద్యమ కార్యోన్ముఖులను చేసింది.పాఠశాలలలోనూ, కళాశాలలలోనూ, విశ్వవిద్యాలయాలలో, విద్యా సంస్థల్లో, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక,కళాసంస్థల కార్య క్రమాలలో జయ జయ హే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని అనధికారికంగా రాష్ట్ర గీతంగా పాడుతున్నారు.అధికారికంగా తొమ్మిది సంవత్సరాలకు పైగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకులు తెలంగాణ రాష్ట్ర గీతంగా దేనిని ప్రకటించక పోవడం రాష్ట్ర గీతం పట్ల వారి చిత్తశుద్ధిని తెలియజేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలోనూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల లో, విదేశాల్లో జరిగే తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ లోనూ, తెలంగాణ కళా ఉత్సవాలలోనూ, తెలంగాణ బతుకమ్మ వేడుకలలో, తెలంగాణ అలయ్ బలయ్ కార్యక్రమాలలో రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆలపిస్తున్నారు.“ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది మేమే “ అనే నినాదంతో అధికారం లోకి వచ్చిన కొత్త ప్రభుత్వం “ “ “జయ జయహే తెలంగాణా జననీ జయకేతనం అనే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించాలి.తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోని పాఠశాలలలో ఉదయం ప్రార్థన సమయంలో జాతీయ గేయమైన “ వందేమాతరం, వందేమాతరం”అని పాడిన తర్వాత “ జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం” అని రాష్ట్ర గీతంగా పాడుతున్నారు.జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీత రచయిత డాక్టర్ అందెశ్రీ ఎంతో శ్రమించి రాసిన దానికి రాష్ట్ర గీతంగా ప్రకటించకపోవడం సాహిత్య లోకానికి విస్మయానికి గురి చేసింది.సమైక్యాంధ్ర రాష్ట్రంలో శంకరంబాడి సుందరాచారి రాసిన “మా తెలుగు తల్లికి మల్లెపూదండమా కన్న తల్లికి మంగళారతులు “ అనే గేయాన్ని రాష్ట్ర గీతంగా పాడేవారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి దాదాపుగా దశాబ్దం కావొస్తున్న తెలంగాణ రాష్ట్ర గీతంగా దేనిని అధికారికంగా ప్రకటించక పోవడం తెలుగు భాష, తెలుగు సాహిత్యంపై అభిమానం లేని విషయాన్ని ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అనేక పాఠశాలలలో తెలుగు పండితులు ఉన్నారు. అనేక జూనియర్ కళాశాలలు ఉన్నాయి అనేక మంది ఉపన్యాసకులు ఉన్నారు.అనేక డిగ్రీ కళాశాలలు, అనేక విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అనేక మంది తెలుగును బోధించే ఉపన్యాసకులు, ఆచార్యులు ఉన్నారు.తెలుగు భాష అధికార సంఘం ఉంది.భాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు ఉన్నారు.జాతీయ స్థాయిలో ఉత్తమ కవులుగా, రచయితలుగా బహుమతులు పొందిన వారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నా తెలంగాణ రాష్ట్ర గీతం ను తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించిన రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ప్రకటించక పోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని అంటున్నారు.తెలుగు భాష, తెలంగాణ భాష,యాస, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై తమకు ఎంతో అభిమానం ఉందని చెబుతునే తెలుగు భాష, తెలంగాణ భాష,యాసలపై, సంస్కృతి, సంప్రదాయాలపై సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తూ మొసలి కన్నీరు కార్చినట్లు అంటున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి అనేక మంది గాయకులు, రచయితలు, కవులు, కళాకారులు తమ కలాలను,గళాలను ఉపయోగించి ప్రజలలో ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను పెంపొందించే విధంగా రేయింబవళ్ళు కష్ట పడ్డారని అంటున్నారు.అనేక మందికి తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంలో అవమానాలు ఎదురయ్యాయని కొత్త ప్రభుత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేసిన వారికి సముచిత గౌరవం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందరి చేత ఆదరాభిమానాలు సంపాదించుకున్న జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించాలని సాహిత్యాభిమానులు కోరుకుంటున్నారు.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988



# ఏడు రోజుల వరుస లాభాలకు బ్రేక్

- నష్టాల్లో ముగిసిన మార్కెట్లు
- లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు
- 132 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 36 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ల ఏడు రోజుల వరుస లాభాలకు గురువారం తెర పడింది. మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గ చూడంతో మార్కెట్లు నష్టాలను చవి చూశాయి. మరొక వైపు శుక్రవారం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలు వెలువడనున్న తరుణంలో మదుపరులు అప్రమత్తత పాటించారు. గురువారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 132 పాయింట్లు నష్టపోయి 69,521కి పడిపోయింది. నిఫ్టీ 36 పాయింట్లు కోల్పోయి 20,90 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ : పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (2.43%), అల్ట్రాటెక్ సిమెంట్ (1.62%), టైటాన్ (1.10%), ఎన్టీపీసీ (1.03%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (0.62%), టాప్ లూజర్స్ : భారతి ఎయిర్‌టెల్ (-2.46%), హిందుస్థాన్ యూనిలీవర్ (-1.80%), టాటా స్టీల్ (-1.37%), ఐటీసీ (-1.06%), ఎల్ అండ్ టీ (-0.91%).

# బిజినెస్

## ఎంతో మందిని ప్రోత్సహిస్తున్న అబాట్



హైదరాబాద్ నో పాజ్ అంశం చుట్టూరా ఉన్న నిశ్శబ్దాన్ని ఛేదించడానికి కొత్త మార్గాల ద్వారా రుతువిరతి (మెనోపాజ్)పై తదుపరి అధ్యా యం (నెక్ట్ ్ర ఛాప్టర్)ను అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ సంస్థ అబాట్ ప్రచారం చేస్తోంది. ఈ సంవత్సరం, అర్ధ వంతమైన మెనోపాజ్ సంభాషణలను ప్రోత్సహించడానికి, కంపెనీ ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సరళ మైన, ఆకర్షణీయమైన సంభాషణ స్టార్టర్, రియల్, మేడ్ అప్, ఆర్ మైన్‌ను పరిచయం చేసింది. మాజీ మిస్ యూనివర్స్, నటి, వ్యవస్థాపకురాలు లారా దత్తా, గత సంవత్సరం ప్రచార కార్యక్రమంలో భాగంగా, చర్చలో పాల్గొని, మెనోపాజ్ కథనాన్ని పునర్నిర్మించాలని, బహిరంగ సంభాషణను ప్రోత్సహించాలని కోరారు.

భారతదేశం, చైనా, బ్రెజిల్, మెక్సికోలకు చెందిన, రుతువిరతి పొందుతున్న మహిళల వాస్తవ అనుభవాల సంకలనం అయిన అబాట్ ది నెక్ట్స్ చాప్టర్ కథల సంకలనాలను 2022లో ఆవిష్కరించారు. ఆ పునాదిపై ఈ కా ర్యక్రమం రూపొందుతోంది. సంబంధాలు, కెరీర్లపై హార్మోన్ల మార్పుల ప్రభావం మొదలుకొని ఆరోగ్యం, ఆత్మ గౌరవంపై బాధపడే వరకు, ప్రతి స్త్రీ కథ మరింత మంది మహిళలను వారి అనుభవం గురించి మాట్లాడటానికి, మెనోపాజ్ గురించి మరింత స్వేచ్ఛగా చర్చించడానికి, కుటుంబసభ్యులు, స్నేహితుల మద్దతు పొందడం కోసం ఉద్దేశించబడింది.

అబాట్ మెడికల్ అఫైర్స్ హెడ్ డాక్టర్. రోహితా శెట్టి మాట్లాడుతూ, మెనోపాజ్ సమయంలో మహిళలు ఎ దుర్కొనే కఠినమైన పరివర్తనను గుర్తిస్తూ, ఈ దశను ఎలా నిర్వహించాలో వారికి, వారి చుట్టుపక్కల ఉన్న వ్య క్తులకు బాగా అర్థమయ్యేలా చేయడం చాలా ముఖ్యం. ఈ దిశగా సాగే సంభాషణలు, విశ్వసనీయ సమాచారాన్ని పంచుకోవడం అనేది మెనోపాజ్ పై మహిళలు ఈ జీవిత దశలో మరింత పూర్తి ఆనందంతో జీవించడానికి అవసరమైన మద్దతును పొందడానికి ఒక ముఖ్యమైన దశ మేం నమ్ముతున్నాం అని అన్నారు.

### ఐ-ఇన్నోవేట్‌ను ప్రారంభించిన

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

ఆర్థిక చేరికను పెంపొందించే దిశగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నేడు రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్‌తో తన భాగస్వామ్యంతో ఐ-ఇన్నోవేట్‌ను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. దీన్ని ప్రత్యేకంగా ఫిన్‌టెక్‌ల ద్వారా దివ్యాంగులకు సేవలు అందించడంపై దృష్టి సారించేందుకు రూపొందించారు. ఈ ప్రయత్నం అసిస్టివ్ టెక్నాలజీని మెరుగుపరచడం మాత్రమే కాకుండా, విభిన్న వైకల్యాలు ఉన్న దివ్యాంగుల కోసం ఆర్థిక చేరికను విప్లవాత్మకంగా మార్చడంపై దృష్టి సారించనుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్‌కు పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థా ఆర్‌బిఐహెచ్ ఆర్థిక రంగం వ్యాప్తంగా ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించే ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, దాని కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ బ్రాండ్ పరివర్తన్ క్రింద, తన పరివర్తన్ స్టార్టప్ గ్రాంట్స్ ప్రోగ్రామ్ ద్వారా సోషల్ స్పేస్‌లో పనిచేసే స్టార్టప్‌లకు మద్దతు ఇస్తుంది. హెచ్డిఎఫ్సి బ్యాంక్, రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ఇప్పటికే ఉన్న అంతరాలను తగ్గించేందుకు, దివ్యాంగులకు ఆర్థిక సౌలభ్యాన్ని పెంచేందుకు సామాజిక ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను ప్రభావితం చేయడానికి చేతులు కలిపాయి. ఇంకా, అసిస్టెక్ ఫౌండేషన్ ) జనాభాలోని ఈ విభాగానికి కొత్త ఆవిష్కరణలు చేయడంలో నైపుణ్యాన్ని అందించేందుకు, అలాగే ఈ ప్రాంతంలో ఇంక్యుబేషన్, యాక్సిలరేషన్, స్టార్టప్లకు ప్రత్యేక మద్దతును అందించేందుకు సహాయక భాగస్వామిగా ఎంపిక చేశారు.

## భారతీయ జెన్ జెడ్ ట్రెండ్-సెట్టర్స్!




దేశంలోని జెన్ జెడ్ కెరీర్లకు ప్రాధాన్యత ఇవ్వడం నుండి మీమ్ ప్రాధాన్యతలతో సూపర్ ఆన్ పాయింట వివిధ రకాల ఆహార రుచులను అన్వేషించడానికి గేర్లను మార్చింది. మా 2024 ఇన్‌స్టాగ్రామ్ ట్రెండ్ టాక్ అంతర్దృష్టుల ప్రకారం, వారు పూర్తిగా ట్రెండ్ గేమ్లో ముందున్నారు. డిసెంబర్లో, గడిచిన సంవత్సరం నుండి ట్రెండ్లను ఆవిష్కరించడం మన సంప్రదాయం. గతంలో, మేము రీల్స్ వంటి నిర్దిష్ట ప్లాట్‌ఫారమ్‌లలో విస్తృతేడాది ఇన్‌స్టాగ్రామ్ ట్రెండ్‌లపై వాటి ప్రభావం ఎలా ఉంటుందో తెలియజేసే అంతర్దృష్టులను భాగస్వామ్యం చేయడం ద్వారా మేము విషయాలను షేక్ చేస్తున్నామని ప్రకటనలో తెలిపింది.

## ప్రపంచ సీఓపీడీ దినోత్సవం 2023

దేశం యొక్క జాతీయ ఆరోగ్య విధానంలొ, 2025 నాటికి దీర్ఘకాలిక శ్వాసకోశ, సహజంగా సంక్రమించని వ్యాధుల వల్ల కలిగే మరణాలను 25% తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది 1. ఈ సందర్భంలో క్రానిక్ .....అబ్స్ట్రక్టివ్..... పల్మనరీ డిసీజ్ అనేది ఒక ప్రధాన సమస్య, ఎందుకంటే ఈ వ్యాధి భారతదేశంలో మరణాలు, వైకల్యం-సర్దుబాటు చేసిన జీవిత సంవత్సరాలుకి ఈ వ్యాధి 2వ ప్రధాన కారణం 2, సిఓపిడి నిర్ధారణ చేయబడిన రోగులలో 54% మందికి వ్యాధి గురించి ఎటువంటి అవగాహన లేదని ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. 1 ఇది సిఓపిడి యొక్క సమర్థవంతమైన నిర్వహణలో స్పష్టమైన అంతరాన్ని హైలైట్ చేస్తుంది, ఇక్కడ గుర్తింపు, రోగ నిర్ధారణ, అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది అందువల్ల, సిఓపిడితో పోరాడుతున్న వారికి ఈ ప్రపంచ సిఓపిడి దినోత్సవం సందర్భంగా, వ్యాధి నియంత్రణ, జీవన నాణ్యత, ఆయుర్దాయం మెరుగుపరచడంలో వ్యాధి అవగాహన యొక్క ప్రధాన పాత్రను హైలైట్ చేస్తూ, 'శ్వాస అనేది జీవితం - ముందుగా చర్య తీసుకోండి' అనే ప్రపంచ థీమ్‌తో దేశవ్యాప్తంగా వైద్య నిపుణులు ఏకమయ్యారు.

డాక్టర్ కొణతాల సురేంద్ర, కన్సల్టెంట్ చెస్ట్ ఫిజీషియన్, విశాఖపట్నం సిఓపిడి ముందస్తు గుర్తింపు, చికిత్స కోసం మెరుగైన వ్యాధి అవగాహన పాత్రను హైలైట్ చేయడం:లో భాగంగా సిఓపిడి వైవిధ్యమైన వైద్య విధానాలు ఉన్న దేశంలో, వ్యాధి నిర్ధారణ, హేతుబద్ధమైన చికిత్సను ప్రోత్సహించడంలో అవగాహన కీలక పాత్ర పోషిస్తుందనేది ప్రగతిశీల స్థితి కాబట్టి, ఊపిరితిత్తుల పనితీరులో గణనీయమైన క్షీణత అలాగే శ్వాస ఆడకపోవడం, దగ్గు, కఫం ఉత్పత్తి, శ్వాసలోపం, ఛాతీ బిగుతు వంటి లక్షణాలు మరింత తీవ్రమయ్యే ముందు దానిని నియంత్రించడం చాలా అవసరం. వాస్తవానికి, పండుగల సీజన్‌తో, పొగ , గాలిలో కాలుష్య కారకాలకు గురికావడం వల్ల వ్యాధి పెరగడానికి లేదా ఊపిరితిత్తుల దాడికి దారితీయవచ్చు, దీనివల్ల రోగులు పూర్తిగా కోలుకోవడానికి ఒక నెల లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టవచ్చు. అని అన్నారు.

### స్మార్ట్‌ఫోన్ మితిమీరిన వాడకంలో

## కుటుంబ సభ్యుల బంధాలు పేలవం



### వివో స్విచ్ ఆఫ్ రీసెర్చ్ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ నేటి డిజిటల్ యుగంలో, స్మార్ట్‌ఫోన్‌లు మన దైనందిన జీవితానికి అనివార్యమైన తోడుగా మారాయి. అయినప్పటికీ, ఈ డిజిటల్ పరికరాల యొక్క సర్వవ్యాప్తి మరియు అధిక వినియోగం మన ప్రతిష్టాత్మకమైన సంబంధాల పవిత్రతపై నీడను వేశాయి. స్మార్ట్‌ఫోన్‌ల అధిక వినియోగంపై ప్రజలను చైతన్యవంతం చేయడం, స్మార్ట్‌ఫోన్‌లతో ప్రజల సంబంధాలను మెరుగుపరచడం అనే లక్ష్యంతో, విశ్వసనీయ గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ , సైబర్‌మీడియా రీసెర్చ్‌తో కలిసి స్విచ్ ఆఫ్ రీసెర్చ్ యొక్క ఐదవ ఎడిషన్ ఫలితాలను ఆవిష్కరించింది. నేడు చదువు. 'తల్లిదండ్రులు - పిల్లల సంబంధాలపై స్మార్ట్‌ఫోన్‌ల ప్రభావం' అనే శీర్షికతో రూపొందించిన అధ్యయనంలో అధిక, బుద్ధిహీన వినియోగం తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధాలను ఎలా దెబ్బతీస్తుందనే దానిపై దృష్టి పెడుతుంది. సాంప్రదాయిక నివేదిక యొక్క హద్దులు దాటి, డిసెంబర్ 20వ తేదీని 'స్విచ్ ఆఫ్' రోజుగా జరుపుకోవడం ద్వారా సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించడం గురించి అవగాహన పెంచడానికి ప్రతిజ్ఞ చేసింది. దీని ద్వారా, భారతీయ వినియోగదారులను ఉద్యమంలో చేరాలని, వారి డిజిటల్ స్క్రీన్‌లను ఆపివేయాలని, వారి కుటుంబం, ప్రియమైనవారితో నాణ్యమైన సమయాన్ని గడపాలని విజ్ఞప్తి చేస్తోంది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్థవంతంగా ఉపయోగించడం పట్ల ఎక్కువ మంది వ్యక్తులను చైతన్యవంతం చేసేందుకు, వివో ప్రముఖ ఆరోగ్యం, సైన్స్ రచయిత, 'హౌ టు బ్రేక్ అప్ విత్ యువర్ ఫోన్ - ది 30 డే ప్లాన్ టు టేక్ బ్యాక్ యువర్ లైఫ్' అనే పుస్తక రచయిత కేథరీన్ ప్రైస్‌ను ఎంపిక చేసింది. 'స్క్రీన్/లైఫ్ బ్యాలెన్స్', ప్రజలు తమ స్మార్ట్‌ఫోన్‌తో ఆరోగ్యకరమైన సంబంధాన్ని .....జంప్స్టార్ట్..... చేయడంలో సహాయపడే రిసోర్స్ హబ్. స్మార్ట్‌ఫోన్‌ను అర్థవంతంగా ఉపయోగించడాన్ని నిర్ధారించడానికి ఉత్పాదక అలవాట్లను పెంపొందించడంలో ప్రజలకు సహాయపడే పరిష్కారాల గురించి కేథరీన్ వివోకు సలహా ఇస్తుంది.

## ఎస్కోనెట్ టెక్నాలజీస్ 2026 నాటి రాబడి లక్ష్యం 300 కోట్లు

హైదరాబాద్ 3: ప్రముఖ స్వదేశీ ఇంటిగ్రేటెడ్ ఐటి సొల్యూషన్స్ కంపెనీ ఎస్కొనెట్ టెక్నాలజీస్ లిమిటెడ్, మూడు రెట్లు ఆదాయ వృద్ధిని సాధిస్తుందని అంచనా వేస్తోంది - మార్చి 2026 నాటికి రూ300 కోట్ల మార్కును కలిగి ఉంది. ఢిల్లీ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న సంస్థ రూ. 94.97 కోట్లు, పన్ను తర్వాత లాభం రూ. ఆర్థిక ఏడాది 23లో 3.03 కోట్లు. తొలి త్రైమాసికం 24 సమయంలో, కంపెనీ తన పనితీరును మరింత మెరుగుపరుచుకుంది - ఆదాయాలు రూ. 71.46 కోట్లు మరియు లాభం 3.05 కోట్లుగా ఉన్నాయి.

కంపెనీ తన సొంత బ్రాండ్ హెక్సా డేటా 'క్రింద హై-ఎండ్ సర్వర్లు, .....వర్క్‌స్టేషన్లు....., స్టోరేజ్ సిస్టమ్లతో కూడిన తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని యోచిస్తోంది. అదే సమయంలో, ఇది తన ప్రైవేట్ క్లౌడ్ వర్టికల్‌ను కూడా విస్తరిస్తోంది, దాని ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్ ఆఫర్లను మరింత బలోపేతం చేస్తోంది. విస్తరణ కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి కాపెక్స్, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, కంపెనీ ఎన్ఎస్ఈ .....ఎమర్జ్..... లిస్టింగ్ ద్వారా క్యాపిటల్ మార్కెట్లను నొక్కాలని యోచిస్తోంది. ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా కార్పొరేట్ క్యాపిటల్ వెంచర్స్‌ని నియమించారు.

జ్ సిస్టమ్‌లను నిర్వహించడంలో ఒక దశాబ్దానికి పైగా నైపుణ్యంతో, కంపెనీ అనేక ప్లాట్‌ఫారమ్‌లు, స్టోరేజ్ పరికరాలలో పెటాబైట్-స్కేల్ డేటా మైగ్రేషన్లలో ప్రత్యేకత కలిగి ఉంది, వినియోగదారులకు కనీస అసౌకర్యానికి భరోసా ఇస్తుంది.

కంపెనీ క్యాపెక్స్ ప్లాన్ల గురించి ఎస్కొనెట్ టెక్నాలజీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సంతోష్ అగర్వాల్ మాట్లాడుతూ, మా కస్టమర్లకు వారి పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేయడంలో సాధికారత కల్పించడానికి వినూత్న, నమ్మదగిన పరిష్కారాలను అందించడంలో అచంచలమైన నిబద్ధతతో నడిచే మేము మా తయారీని విస్తరించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నాము. సామర్థ్యాలు, సేవలు. అనంతమైన అవకాశాలతో ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ల్యాండ్స్కేప్లో ఐపిఓ ద్వారా నిధులను సేకరించడం ద్వారా రాబోయే మూడేళ్లలో మా మార్కెట్ వాటాను పెంచుకోవాలని మేము భావిస్తున్నాము. దీనివల్ల మనం మార్చి 2026 నాటికి రూ 300 కోట్ల ఆదాయంతో పోలిస్తే మూడు రెట్లు వృద్ధిని నమోదు చేసిందని అన్నారు.

### స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ

## ఇండియన్ సిలికాన్ వ్యాలీ చాలెంజ్

స్కేలర్ ద్వారా కంప్యూటర్ సైన్స్‌లో పూర్తి రెసిడెన్షియల్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం అయిన స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈ రోజు ఇండియన్ సిలికాన్ వ్యాలీ ఛాలెంజ్‌ని ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది భారతదేశంలోని ప్రకాశవంతమైన యువకులను గుర్తించడానికి, పెంపొందించడానికి రూపొందించబడింది. సాంకేతికత, సమస్య పరిష్కారం పట్ల మక్కువ ఉన్న11, 12 తరగతుల విద్యార్థులకు ఈ సవాలు తెరవబడుతుంది. ఈ పోటీని స్టార్టప్ స్పేస్‌లోని ఇండస్ట్రీలతో పాటు జ్యూరీగా కూడా వ్యవహరించే స్కేలర్ వ్యవస్థాపకులు హోస్ట్ చేస్తారు.

విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పర్యావరణం, సమాజ అభివృద్ధి వంటి రంగాలలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సాంకేతికతను నైపుణ్యంగా ఉపయోగించుకునే సామర్థ్యాన్ని విద్యార్థులను గుర్తించడంపై సవాలు కేంద్రీకృతమై ఉంది. పాల్గొనేవారు వారి సమస్య-పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత, వారి ప్రతిపాదిత పరిష్కారాల యొక్క సంభావ్య ప్రభావంపై అంచనా వేయబడతారు. టెక్నాలజీ రంగంలో భారత్లో అపరిమితమైన ప్రతిభ ఉందని మేము విశ్వసిస్తున్నాము అని స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ హెడ్ భావిక్ రాథోడ్ అన్నారు. ఇండియన్ సిలికాన్ వ్యాలీ ఛాలెంజ్ అనేది యువ ఆవిష్కర్తలను శక్తివంతం చేయడానికి, వారి ఆలోచనలు, పరిష్కారాలను ప్రపంచానికి ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడానికి మా గేట్‌వే టెక్ పట్ల మక్కువ మాత్రమే కాకుండా భారతదేశం ఎదుర్కొంటున్న సామాజిక, పర్యావరణ సవాళ్లపై లోతైన అవగాహన ఉన్న విద్యార్థుల కోసం మేము వెతుకుతున్నాము. ఇతరుల జీవితాలపై సానుకూల ప్రభావం చూపడానికి సాంకేతికతను ఉపయోగించగల విద్యార్థులను కనుగొనాలనుకుంటున్నాము, అని రాథోడ్ అన్నారు.

ఇండియన్ సిలికాన్ వ్యాలీ ఛాలెంజ్ విజేతకు కాలిఫోర్నియాలోని సిలికాన్ వ్యాలీకి ట్రిప్ ఇవ్వబడుతుంది. సందర్శన సమయంలో, వారు యొక్క క్యాంపస్‌లను అన్వేషించే అవకాశాన్ని పొందుతారు, ప్రపంచంలోని అత్యంత నిష్ణాతులైన టెక్ వ్యవస్థాపకుల, ఆవిష్కర్తల నుండి అంతర్దృష్టులను పొందుతారు. విజేత ప్రాతినిధ్యం వహించే పాఠశాల ఆవిష్కరణ, సాంకేతిక రంగంలో ప్రముఖ సంస్థగా కూడా గుర్తింపు పొందుతుంది. అంతేకాకుండా, మొదటి మూడు విజేత పాఠశాలలకు ట్రోఫీలు అందజేయబడతాయి, గుర్తింపు యొక్క సంజ్ఞగా ప్రముఖ వ్యవస్థాపకులు సంతకం చేసిన వ్యక్తిగతీకరించిన లేఖలను అందుకుంటారుని అన్నారు.

### విజయవాడలో ఎస్‌టీపీఐ,

## టై ఢిల్లీ-ఎన్సీఆర్ లీప్ ఎహెడ్ స్టార్టప్ సమ్మిట్




విజయవాడ నిరంతర భాగస్వామ్యంలో భాగంగా సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇం డియా (ఎస్టీపీఐ), ది ఇండస్ ఆంత్రప్రెన్యూర్స్ (టై ఢిల్లీ-ఎన్సీఆర్) కలసి లీప్ ఎహెడ్ ఇనిషియేటివ్‌ను విజ యవాడకు విస్తరించాయి. విజయవాడ చాప్టర్ కోసం వర్చువల్ ఈవెంట్ అయిన లీప్ ఎ హెడ్ స్టార్టప్ సమ్మిట్‌ని నిర్వహించడానికి టై ఢిల్లీ-ఎన్సీఆర్, టై విజయవాడతో మరింతగా సహకరించింది. ఢిల్లీ, భువనేశ్వర్‌లలో జరిగిన సదస్సు సమావేశాల అసాధారణ విజయాన్ని అనుసరించి, విజయవాడలో జరిగిన సదస్సు భారతదేశం అంతటా, మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా అభివృద్ధి చెందుతున్న కేంద్రాలలో టెక్ స్టార్టప్‌లకు గణనీయమైన మద్దతు, త్వరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్ స్టార్టప్లను ఎంచుకోవడానికి దేశవ్యాప్త కార్యక్రమం అయిన లీప్ అహెడ్ (లాంచ్ ప్యాడ్ ఫర్ టెక్ ఆంత్ర ప్రెన్యూర్స్ టు వర్డ్స్ యాక్సిలరేటెడ్ గ్రోత్ అండ్ పయనీరింగ్ అహెడ్) ఇటీవల ఎస్టీపీఐ ద్వారా టై ఢిల్లీ-ఎన్సీఆర్ సహకారంతో, ప్రతిష్టాత్మకమైన ఇన్వెస్టర్ల సమూహంచే ప్రారంభించబడింది. ఈ ప్రాంతంలో స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలను ఉత్తేజపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికి నగరాల్లో లీప్ ఎహెడ్ స్టార్టప్ సమ్మిట్లు నిర్వహించబడుతున్నాయి. లీప్ ఎహెడ్ లక్ష్యం 75 స్టార్టప్లను ఎంపిక చేయడం, వాటికి మెంటర్షిప్, వ్యాపార మార్గదర్శకత్వం అందించడం. ఇది రూ. 1 కోటి నిధులను సమర్థవంతంగా సమీకరిం చడంతో ముగుస్తుంది. ఈ ఇనిషియేటివ్ మూడు నెలల ముమ్మర మెంటర్షిప్ ప్రోగ్రామ్ను అందిస్తుంది. ఈ ప్రత్యేకమైన చొరవ స్టార్టప్‌లకు సంపూర్ణ అభ్యాస అనుభవాన్ని అందించడానికి వర్చువల్, వ్యక్తిగత సెషన్లను మిళితం చేస్తుంది. ఇది స్టార్టప్‌లకు విస్తృతమైన నెట్‌వర్క్, అనుభవజ్ఞులైన ఇన్వెస్టర్లు, పరిశ్రమ నిపుణులతో ఒకరితోఒకరు మెంటార్‌షిప్ సెషన్లకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది.

లీప్ ఎహెడ్ స్టార్టప్ సమ్మిట్‌లో ప్రారంభ సెషన్ స్ఫూర్తికి బాట వేసేలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, ఐఏఎస్ అధికారి భువనేష్ కుమార్ హాజరై ప్రసంగించారు. ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ సీవీడీ రాంప్రసాద్, హబ్ సీఈఓ టై వైజాగ్ ప్రెసిడెంట్ రవి ఈశ్వరపు, ఎస్టీపీఐ డైరెక్టర్ సుబోధ్ సచన్ ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్జిఐఎస్ విజయవాడ చీఫ్ మెంటార్ దాసరి రామకృష్ణ ప్రసంగించారు. డే ఆఫ్ ఇన్నోవేషన్‌కు వేదికను ఏర్పాటు చేసేలా, రాష్ట్రంలో స్టార్టప్‌ల పెంపకం కోసం ఎస్టీపీఐ టై ఎలా పని చేస్తు న్నాయి అనే దాని గురించి వారు తమ దృక్పథాలను పంచుకున్నారు.

## ఐఎఫ్ఎస్ఈసీ ఇండియా ఎక్స్‌పో 16వ ఎడిషన్

హైదరాబాద్ : దక్షిణాసియాలో అగ్రగామి, అతిపెద్ద ఎలక్ట్రానిక్, ఇండస్ట్రియల్, హోమ్‌లాండ్ సెక్యూరిటీ షో, ఇంటర్నేషనల్ ఫైర్ అండ్ సెక్యూరిటీ ఎగ్జిబిషన్ అండ్ కాన్ఫరెన్స్ ఇండియా ఎక్స్‌పో, తమ 16వ ఎడిషన్‌తో తిరిగి రానుంది. భారతదేశంలోని దీనిని ఇన్‌ఫార్మా మార్కెట్స్ నిర్వహిస్తుంది. డిసెంబర్ 7 నుండి 9, 2023 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో, హాల్ 5, ప్రగతి మైదాన్, న్యూ ఢిల్లీలో జరుగు నుంది. చెప్పుకోదగ్గ రీతిలో 28% వృద్ధితో, ఈ సంవత్సరం ఎడిషన్ 20+ దేశాల నుండి 300 బ్రాండ్ల భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. 12,000 పరిశ్రమ కొనుగోలుదారులు, నిర్ణయాధికారులు, ప్రభుత్వ అధికారులు, పిఎస్యులు,సిఎస్యులు, సొల్యూషన్ ఇంటిగ్రేటర్లు, కీలక తుది-వినియోగదారుల పాల్గొనను న్నారని అంచనా వేస్తోంది.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా

**NELLORE – DARGAMITTA**

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **08.03.2024** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:

**Muthoot Finance Ltd.**
D.No.24-2-840, Ram Nagar,
Revenue Ward No-24-II,
Opp: M.G.B Mall, Dargamitta, Nellore,
Nellore District, Andhra Pradesh State,
Pin – 524003.
Phone No - 9603809796/0861-2322443
Email id - mgdar3463@muthootgrop.com

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

DBS

**సేఫ్ డిపాజిట్ లాకర్ - బ్రేక్ ఓపెన్ నోటీసు**

DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ **రాజమండ్రి** శాఖలో (**"బ్యాంక్"**) క్రింద పేర్కొన్న కస్టమర్లు (**"లాకర్ హైరర్"**) సేఫ్ డిపాజిట్ లాకర్లను (**"లాకర్"**) అద్దెకు తీసుకున్నారని సాధారణ ప్రజల సమాచారం కోసం తెలియజేయబడింది. లాకర్ 7 సంవత్సరాల పాటు ఆపరేట్ చేయకుండా ఉంది, అలాగే 3 సంవత్సరాలకు పైగా అద్దెను లాకర్ హైరర్ చెల్లించలేదు.రికవరీ చేయడానికి, అద్దె బకాయిలు రికవరీ చేయడానికి, అద్దె బకాయిలు మరియు పేర్కొన్న లాకర్ ఆపరేట్ చేయకపోవడానికి గల కారణాన్ని తనిఖీ చేయడానికి, బ్యాంక్ లాకర్ హైరర్‌కు అనేక రిమైండర్ లేఖలను పంపింది, అయితే ఇప్పటి వరకు లాకర్ హైరర్ నుండి ఎటువంటి స్పందన లేదు.

| లాకర్ అద్దెదారు పేరు | లాకర్ హైరర్ చిరునామా | లాకర్ నంబర్ | లాకర్ అద్దె తేదీ |
|---|---|---|---|
| శ్రీమతి వేమూరి సుహాశీల | ఆర్యాపురం, రాజమండ్రి | 8 | 01.12.1995 |
| శ్రీ కంభంపాటి వాసు బాబు | 3-123-9/A, సావిత్రి నగర్, హుకుంపేట | 86 | 23.05.2015 |
| శ్రీ మన్యం ఫణి కుమార్ | S/o. M కనకయ్య, డోర్ నెం.9-36-1, సదనం వీధి, గోదావరి కట్ట, రాజమండ్రి | 5 | 19.02.2010 |
| శ్రీ మామిడి మార్కండేయులు | S/o. వెంకట రాజు, డోర్ నెం.44-17-24/3, నేషనల్ బేసిక్ స్కూల్ దగ్గర, అశోకా టాకీస్ రోడ్, రాజమండ్రి | 24 | 07.10.2006 |

సేఫ్ డిపాజిట్ లాకర్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించిన మార్గదర్శకాల ప్రకారం, బ్యాంక్ పేర్కొన్న లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తోంది. పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్‌లలో ఎవరైనా ఏదైనా క్లెయిమ్ కలిగి ఉంటే, దయచేసి క్లెయిమ్ యొక్క చెల్లుబాటు అయిన రుజువుతో పాటు ఈ నోటీసు తేదీ నుండి ముప్పై (30) రోజులలోపు మా **రాజమండ్రి** శాఖను సంప్రదించండి. ఒకవేళ, బ్యాంక్ ఎవరి నుండి అయినా లేదా లాకర్ హైరర్ నుండి అద్దెకు సంబంధించిన బకాయిలను పొందనట్లయితే, ఆ లాకర్ బ్రేక్ ఓపెన్‌తో బ్యాంక్ కొనసాగుతుంది. లాకర్ హైరర్‌లకు లేదా బ్రేక్ ఓపెన్ చేయడానికి మరియు పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్లకు బ్యాంక్ బాధ్యత వహించదు.

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ కోసం,
అధికారిక సంతకము

POONAWALLA FINCORP

**POONAWALLA FINCORP LIMITED**
REGISTERED OFFICE: 201 and 202, 2nd Floor, AP 81, KOREGAON PARK ANNEX, MUNDHWA, PUNE - 411036, MAHARASHTRA

**DEMAND NOTICE UNDER SECTION 13(2) OF THE SARFAESI ACT, 2002**

You the below mentioned Borrowers/Co-borrowers/Guarantors have availed Home loans/Loans against Property facility(ies) by mortgaging your Immovable property/ies from Poonawalla Fincorp Ltd. "PFL" previously known as Magma Fincorp Ltd. "MFL". You defaulted in repayment and therefore, your loan/s was classified as Non-Performing Assets. A Demand Notice under Section 13(2) of Securitisation and Reconstruction of Financial Asset and Enforcement of Security Interest Act 2002 for the recovery of the outstanding dues sent on last known addresses however the same have returned un-served. Hence the contents of which are being published herewith as per Section 13(2) of the Act read with Rule 3(1) of The Security Interest (Enforcement) Rules, 2002 as and by way of Alternate Service upon you.

Details of the Borrowers, Co-borrowers, Guarantors, Securities, Outstanding Dues, Demand Notice sent under Section 13(2) and Amount claimed there under are given as under :

| SL. No. | Name of the Borrower, Co-Borrower, Guarantor and Loan Amount | Details of the Secured Asset | Demand Notice Date | Amount Due in Rs. |
|---|---|---|---|---|
| 01 | **HARIKUMARI GONUGUNTLA**<br>**ANJANEYULU GONUGUNTLA**<br>**MANIDEEP GONUGUNTLA**<br>**M LAKSHMIPRATHYUSHA**<br>**SRI KUMARA ANJANEYA TRADERS**<br>**Loan Amount :**<br>Rs. 25,18,847/- (Rupees Twenty Five Lacs Eighteen Thousand Eight Hundred Forty Seven only)<br>**Loan No :**<br>**HL/0219/H/14/000037** | ALL THAT PART AND PARCEL OF PROPERTY ITEM NO.1 AT GUNTUR DISTRICT, GUNTUR SUBDISTRICT GUNTUR CITY, SANGANDIGUNTA, DOODPEERA PANJA STREET, OLD WARD NO. 13, BLOCK NO. 1, T.S. NOS. 113,114 AND 115, MUNICIPAL ASST. NOS. 29674, 29285 TO 29294, IN IT DOOR NO. 21- 8-44, COVERING IN AN EXTENT OF 1142.2/9 SQ.YDS; AND OUT OF IT AN EXTENT OF 131.3/9 SQ.YDS; OR 109.77 SQ.MTS; OF R.C.C. ROOF GROUND AND FIRST FLOOR RESIDENTIAL BUILDING IS BEING BOUNDED BY : EAST : 2ND ITEM JOINT PATHWAY, 28.00 FT; SOUTH: PROPERTY OF PALLAPOTHU VIJAYA SAMBRAJYA LAKSHMI SOME EXTENT, WALL OF THUNUGUNTLA UMA MAHESWARA RAO SOME EXTENT, THUS 43.03 FT; WEST: PROPERTY OF THUNUGUNTLA UMA MAHESWARA RAO, SUBJECT PROPERTY OWN WALL, 27.00 FT; NORTH: PROPERTY OF THUNUGUNTLA UMA MAHESWARA RAO SOME EXTENT, SUBJECT PROPERTY OWN WALL SOME EXTENT AND THEREAFTER PROPERTY OF KANTE MADHURA VANI SOME EXTENT, 42.00 FT., WITHIN THESE BOUNDARIES COVERING IN AN EXTENT OF 131.3/9 SQ.YDS OR 109.77 SQ.MTS OF R.C.C. ROOF GROUND AND FIRST FLOOR RESIDENTIAL BUILDING WITH ALL EXISTING CONSTRUCTIONS THEREUPON.<br>**AND ALSO AT**<br>**ITEM NO. 2**<br>ALL THAT PART AND PARCEL OF PROPERTY ITEM NO.1 AT GUNTUR DISTRICT, GUNTUR SUBDISTRICT GUNTUR CITY, SANGANDIGUNTA, DOODPEERA PANJA STREET, OLD WARD NO. 13, BLOCK NO. 1, T.S. NOS. 113,114 AND 115, MUNICIPAL ASST. NOS. 29674, 29285 TO 29294, IN IT DOOR NO. 21- 8-44, COVERING IN AN EXTENT OF 221.3/9 SQ.YDS AND OUT OF IT AN EXTENT OF 31.6/9 SQ.YDS OF JOINT PATHWAY IS BEING BOUNDED BY: EAST : MUNICIPAL ROAD, 12.00 FT, SOUTH : PROPERTY OF KOTHURI KOTESWARA RAO, 112.30 FT., AGAIN EAST : DITTO. 45.06 FT AND THEREAFTER WALL OF KOTHAMASU RAMA CHANDRA RAO, 12.6 FT THUS 58.00 FT., AGAIN SOUTH : THE ABOVE 1ST ITEM, 12.00 FT., WEST: -DO- 67.00 FT., NORTH: WALL OF IMMADISETTY HARI GOPAL, 32.06 FT., AND THEREAFTER PROPERTY OF VENDEE, 29.03 FT., THUS 61.09 FT., AGAIN WEST : -DO-, 3.06 FT., NORTH : PROPERTY OF PARAPALLI SESHAGIRI RAO AND SUBJECT PROPERTY WALL, 61.09 FT., WITHIN THESE BOUNDARIES COVERING IN AN EXTENT OF 221.3/9 SQ.YFD OR 185.02 SQ.YDS AND OUT OF 31.6/0 SQ.YDS OF JOINT PATHWAY ONLY. THE ABOVE TWO ITEMS ARE COVERING IN AN EXTENT OF 163 SQ.YDS OF R.C.C GROUND AND FIRST FLOOR RESIDENTIAL BUILDING ALONG WITH JOINT PATHWAY WITH ALL EXISTING CONSTRUCTIONS THEREUPON. | 31.01.2023 | **Rs. 25,18,847/-** (Rupees Twenty Five Lacs Eighteen Thousand Eight Hundred Forty Seven only) along with future interest @ 17.05% per annum w.e.f. 31.01.2023 till actual date of payment |

You the Borrower/s and Co-Borrower/s/Guarantors are therefore called upon to make payment of the above mentioned demanded amount with further interest as mentioned hereinabove in full within 60 Days of this Notice failing which the undersigned shall be constrained to take action under the act to enforce the above-mentioned security/ies. Please Note that as per Section 13(13) of The Said Act, You are in the meanwhile, restrained from transferring the above-referred securities by way of sale, lease or otherwise without our consent.

Place : Guntur
Dated : 08.12.2023

Authorised Officer
*For Poonawalla Fincorp Limited*

సూర్య
విజయవాడ
శుక్రవారం
8 డిసెంబర్ 2023


# రాజకీయాలకు విజయశాంతి దూరం? : ఇక సినిమాల్లో బిజీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ నాయకురాలు మరియు సినీ నటి విజయశాంతి మళ్లీ సినిమాల్లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజకీయాలకు దాదావుగా దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి.ఆమె నటించిన కర్తవ్యం, ఒసేయ్ రాములమ్మ వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించాయి. లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో ట్రెండ్ సెట్ చేసిన విజయశాంతి ఒంటి చేత్తో బాక్సాఫీస్ బద్దలు కొట్టిన సందర్భాలు ఉన్నాయి. తమిళనాడు రాజకీయ సంచలనం జయలలిత స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన విజయశాంతి ప్రయాణం సవ్యంగా సాగలేదు. 1998లో విజయశాంతి బీజేపీలో జాయిన్ అయ్యింది. ఆ పార్టీ తరవున స్టార్ కాంపైనర్ గా వ్యవహరించింది. బీజేపి పార్టీకి గుడ్ బై చెప్పిన విజయశాంతి తల్లి తెలంగాణ పేరుతో 2009 సొంత పార్టీ ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్ కి పోటీగా ఈ పార్టీ నిలుస్తుందని పలువురు భావించారు. అయితే పార్టీ నడపడం అంత ఈజీ కాదని తెలుసుకున్న విజయశాంతి తల్లి తెలంగాణను బీఆర్ఎస్ లో విలీనం చేసింది. బీఆర్ఎస్ తరవున ఎంపీ గా గెలుపొందింది. కేసీఆర్ తో విభేదాలతో కాంగ్రెస్ గూటికి చేరింది. అప్పటి విజయశాంతి మారిన మూడో పార్టీ అది. కొన్నాళ్ళు కాంగ్రెస్ లో కొనసాగింది. మరలా మనసు మార్చుకొని తన రాజకీయ జీవితం మొదలైన బీజేపీ పార్టీ పంచన చేరింది. 2023 తెలంగాణా ఎన్నికల్లో బీజేపీ నుండి సీటు ఆశించి భంగపడింది. సీటు రాకపోవడంతో చివరి నిమిషంలో కాంగ్రెస్ పార్టీలో చేరింది.ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అయితే క్రియాశీలక నాయకత్వం, ప్రాతినిధ్యం ఆమెకు లేదు. దీంతో ఆమె అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నటిగా బిజీ కావాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన చేశారు.



## శీతాకాల విడిదికి 18న రాష్ట్రపతి రాక

### 20న భూదాన్ పోచంపల్లికి ద్రౌపది ముర్ము



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఈ నెల 20న యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రానున్నారు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు, వీవింగ్, కార్మికుల జీవనశైలిని తెలుసుకోనున్నారు.రాష్ట్రపతి రాక సందర్భంగా వీవర్స్ సర్వీస్ సెంటర్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్ గురువారం పోచంపల్లిలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో వివరాలు వెల్లడించారు.ఈ నెల 18న హైదరాబాద్ బొల్లారంలో శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి విచ్చేయనున్నారని, వారం రోజుల ప్రోగ్రాంలో ఈ నెల 20న భూదాన్ పోచంపల్లికి ఉదయం 11:10 గంటలకు రానున్నారని తెలిపారు. గంట పాటు పర్యటన ఉంటుందని, చేనేత ఉత్పత్తులు, వీవింగ్, కార్మికుల జీవనశైలిని తెలుసుకుంటారని చెప్పారు. సుమారు 500 మంది చేనేత కార్మికులతో నిర్వహించే సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తారని తెలిపారు. సంత్ కబీర్, పద్మశ్రీ జాతీయ అవార్డులు పొందిన వారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 16 మంది ఉన్నారని, అందులో ఐదు నుంచి పది మందిని ఎంపిక చేసి రాష్ట్రపతి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.వీటితోపాటు తెలంగాణ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఔన్నత్యాన్ని ప్రతిబింబించేలా డిస్ప్లే ఉంటుందని చెప్పారు. తెలంగాణ చేనేత వస్త్రాలు గొల్లభామ, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు, నారాయణపేట, గద్వాల వస్త్రాలు, పుట్టపాక తెలియా రుమాలును ప్రదర్శన నిర్వహిస్తారని అన్నారు.

## రాజస్థాన్ సీఎం ఎంపికపై

# కొనసాగుతున్న ఉత్కంఠ

- ఢిల్లీకి వసుంధర రాజే
- బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న వసుంధర రాజే
- కీలక చర్చలు జరపనున్నట్లు సమాచారం
- మరోసారి సీఎంగా అవకాశం ఇవ్వమని అధిష్టానాన్ని కోరే అవకాశం
- ఢిల్లీ వెళ్లడానికి ముందు 60 మంది పైగా ఎమ్మెల్యేలతో మంతనాలు జరిపిన మాజీ సీఎం

న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు 5 రోజులు కావస్తోంది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘన విజయం సాధించిన మూడు రాష్ట్రాలలో రాజస్థాన్ ఒకటి. అయితే ఈ రాష్ట్రానికి తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా తేలలేదు. మాజీ సీఎం వసుంధర రాజేతో పాటు కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, అర్జున్ మేఘ్వాల్, ఆ పార్టీ ఎంపీలు బాబా బాలక్‌నాథ్, దియా కుమారి కూడా ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తుండడం హైకమాండ్‌కు తలనొప్పిగా మారింది. ఎడతెగని అనిశ్చితి కొనసాగుతున్న వేళ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే బుధవారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. మరొక సారి సీఎం పదవిని ఆశిస్తున్న ఆమె అధిష్ఠానంతో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసేందుకు ఆమె అపాయింట్‌మెంట్ కోరారని, ఆమె ఆయనతో చర్చించనున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. సోమ, మంగళవారాల్లో రాజస్థాన్‌లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. కొత్తగా ఎన్నికైన 60 మందికి పైగా బీజేపీ ఎమ్మెల్యేలతో వసుంధర రాజే సమావేశమయ్యారు. మర్యాదపూర్వక సమావేశమని చెబుతున్నప్పటికీ వసుంధర రాజేకు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేలతో భేటీ అనంతరం ఆమె ఢిల్లీ బయలుదేరడంతో ఈ ప్రచారానికి మరింత



ఆజ్యం పోసినట్లు అయింది. కాగా వసుంధర రాజే 2003 -2008 బీజేపీ జాతీయాధ్యక్షురాలిగా, 2013 -2018 వరకు రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కాగా ఇటీవలే వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయ దుందుభి మోగించింది. మొత్తం 199 స్థానాలకు పోలింగ్ జరగగా బీజేపీ 163, కాంగ్రెస్ 66 స్థానాలను గెలుచుకున్నాయి.

# బిజెపి పాలనకే మొగ్గు

- రాష్ట్ర ఎన్నికలలో బిజెపి రికార్డు కాంగ్రెస్ కన్నా ఎంతో మెరుగు
- మూడు రాష్ట్రాల్లో విజయం, తక్కిన రెండు చోట్ల బలంలో వృద్ధి
- పార్టీ ఎంపిలతో ప్రధాని మోడీ
- బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బిజెపి) పాలన విషయంలో జనం అత్యంత ఎక్కువగా ఇష్టపడే పార్టీ అయిందని ప్రదాని నరేంద్ర మోడీ గురువారం వెల్లడించారు. తాజా ఎన్నికల డేటాను ఉటంకిస్తూ ప్రధాని ఆ మాట అన్నారు. అధికారంలో ఉండగా రాష్ట్ర ఎన్నికలలో బిజెపి రికార్డు కాంగ్రెస్ కన్నా ఎంతో మెరుగ్గా ఉందని మోడీ పేర్కొన్నారు. ఢిల్లీలో బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఇటీవలి శాసనసభ ఎన్నికలలో బిజెపి సాధించిన ఘన విజయానికి 'బృందం స్ఫూర్తి (టీమ్ స్పిరిట్)' కారణమని అన్నారు. ఆ మూడు రాష్ట్రాలలో పార్టీ విజయం సాధించడమే కాకుండా, తెలంగాణ, మిజోరామ్‌లలో కూడా బలం పెంచుకుందని మోడీ తెలియజేశారు. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి విలేకరులతో మాట్లాడినప్పుడు మోడీని ఉటంకిస్తూ, కాంగ్రెస్ ఆ రాష్ట్రాలలో ఒక టర్మ్ అధికారంలో ఉండగా 40 సార్లు అసెంబ్లీ ఎన్నికలు ఎదుర్కొన్నదని, కానీ వాటిలో ఏడింటిలోనే గెలుపొందిందని, అంటే గెలుపు శాతం కేవలం 18 శాతం అని వివరించారు. బిజెపికి సంబంధించి ఆ గణాంకాలు 39 సార్లలో 22 అని, అంటే విజయాల రేటు 56 శాతం అని మోడీ పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీల ప్రదర్శన కాంగ్రెస్ కన్నా మెరుగ్గా ఉందని, కాని బిజెపి కన్నా కాదని, ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు 36 సార్లు ఎన్నికలు ఎదుర్కొనగా 18 సార్లు గెలిచాయని, వాటి గెలుపు రేటు 50 శాతం అని ఆయన వివరించారు. అంటే ప్రభుత్వాన్ని నడిపేందుకు జనం ఎంతో ఇష్టపడే పార్టీ బిజెపి అని దీనితో విదితం అవుతోందని మోడీ పేర్కొన్నారు. అంతకు ముందు మోడీకి పార్టీ ఎంపిలు అఖండ స్వాగతం పలికారు. 'మోడీజీ కా స్వాగత్ హై' అంటూ వారు ముక్తకంఠంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలో మోడీ వారిని వారిస్తూ, తనను మోడీజీ అని సంబోధించవద్దని, కేవలం మోడీ అంటే చాలు అని సూచించారు.

# ఉన్నత స్థాయి కసరత్తు

- టీమ్‌ను సెట్ చేసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్ రెడ్డి
- సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా శేషాద్రి
- మరో రెండు రోజుల్లో మరికొన్ని నియామకాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అనూహ్యమైన పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకున్న రేవంత్ రెడ్డి పరిపాలనపై కూడా దృష్టి సారించారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రభుత్వానికి అనుకూలంగా, సమర్థతతో పనిచేసే అధికారుల కోసం కసరత్తు ప్రారంభించారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డి తన టీమ్ను సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. దీనిలో భాగంగా తెలంగాణ ఇంటెలిజెన్స్ అధిపతిగా బీ. శివధర్ రెడ్డిని నియమించారు. సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీగా శేషాద్రి నియమితులయ్యారు. త్వరలోనే మిగిలిన ఉన్నతాధికారులను నియమించనున్నారు.సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జై సోనియమ్మ నినాదంతో స్పీచ్ ప్రారంభించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రం పోరాటాలతో, త్యాగాల వునాదులతో ఏర్పడిందని అన్నారు. ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ప్రజాస్వామ్య వునరుద్ధరనే ధ్యేయంగా తెలంగాణ ఏర్పడిందని, కాంగ్రెస్ పార్టీ సమిధగా మారి తెలంగాణను ఏర్పాటుచేసిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అయితే త్యాగాల వునాదులపై ఏర్పడిన తెలంగాణలో గత పదేళ్లు సరైన పాలన సాగలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలు చెబుదామంటే వినేవాళ్లు లేకుండాపోయారని అన్నారు. అందువల్లే ప్రజలు ఆ పార్టీని ఓడించారని రేవంత్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం వెనకున్నది కార్యకర్తలేనని రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలపై కూడా



ఇప్పటినుంచే దృష్టి పెట్టిన రేవంత్ రెడ్డి మరోవైపు రెండు మూడు రోజుల్లో తన కోటగిరి పూర్తిస్థాయిలో నియమించే పనిలో ఉన్నారు. తొలుత ముఖ్యమంత్రి కార్యాలయం లో నియామకాలను పూర్తి చేసిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ మరియు ఐపీఎస్ అధికారులను కూడా బదిలీ చేసేయోచనలో ఉన్నారు.

## ముఖ్యమంత్రికి హరీష్ రావు శుభాకాంక్షలు

- మంత్రులందరికి అభినందనలు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన ట్వీట్ చేశారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మల్లు బట్టి విక్రమార్క కు కూడా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు , కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను కూడా హరీష్ రావు అభినందించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కొత్త మంత్రివర్గం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చొరవ చూపుతుంద న్న ఆశాభావాన్ని హరీష్ రావు వ్యక్తం చేశారు.



# ఖిన్నుడైన కేసీఆర్

### కలసి రాని ముహూర్తాలు, నక్షత్రాలు, శుభ ఘడియలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:2023 లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అనేక ప్రత్యేకతలు సంతరించుకున్నాయి. భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది.

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త మంత్రివర్గం కూడా కొలువు దీరింది. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రకటించిన మేనిఫెస్టోకన్నా రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీలకే ప్రజలు మొగ్గుచూపారు. మూడోసారి కూడా కచ్చితంగా అధికారంలోకి వస్తామనే నమ్మకంతో కేసీఆర్ రాష్ట్రం మొత్తం పర్యటించారు. 64 సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే కేసీఆర్ కుర్చీతోపాటు ఆయన అదృష్టాన్ని కూడా రేవంత్ రెడ్డి లాక్కున్నారనే వార్త తాజాగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

కేసీఆర్ లక్కీ నెంబరు 6. ఆయన దాన్ని తన అదృష్ట సంఖ్యగా భావిస్తారు. తాను చేసే ప్రతి పనిలోను ఆరు ఉండేలా చూసుకుంటారు. అయితే ఈసారి కేసీఆర్ 6 సంఖ్యను కాకుండా ముహూర్తాలను, నక్షత్రాలను, శుభ ఘడియలను నమ్ముకున్నారు. కాకపోతే ఇవేవీ ఆయనకు కలిసి వచ్చినట్టు కనపడలేదు. అధికారాన్నివ్వలేదు. తన వ్యవసాయ క్షేత్రంలో చండీయాగం కూడా నిర్వహించారు. ఇవేవీ ఆయన్ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయలేకపోయాయి. ఇదిలా ఉండగా రేవంత్ రెడ్డి అదృష్ట సంఖ్య 9. చిత్రం ఏమిటంటే కేసీఆర్ లక్కీ నెంబరుగా భావించే నవంబరు ఆరోతేదీన మధ్యాహ్నం 1.45 గంటలకు నామినేషన్ వేశారు. వాస్తు సిద్ధాంతం ప్రకారం ఆరోజు ఆయనకు క్షేమతార బలం ఉంది. కేసీఆర్ తారాబలం ప్రకారం 9వ తేదీన రెండు నియోజకవర్గాల్లో నామినేషన్ వేశారు. దీనికోసం పలువురు వాస్తు సిద్ధాంతులను సంప్రదించారు. చివరకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. 6,9 మాత్రమే కాకుండా 8వ నెంబరుతో కూడా తెలంగాణ రాజకీయాలకు దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి (జులై), రేవంత్ రెడ్డి ( నవంబరు) ఇద్దరి పుట్టినరోజు ఎనిమిదో తేదీనే. కేసీఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17. ఈ రెండిటిని కూడితే 8 వస్తుంది. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీనే కాకుండా, కేసీఆర్ అదృష్టాన్ని కూడా లాక్కున్నారు.

# ఎర్రవల్లిలో జన సందడి

- కెసిఆర్ కోసం తరలివస్తున్న ప్రజలు
- మాజీ సీఎంను కలిసిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు, మేధావులు, కవులు, కళాకారులు, మహిళలు, యువకులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను చూసేందుకు నాలుగో రోజూ జన ప్రవాహం కొనసాగింది. గురువారం నాడు ఎర్రవల్లి లోని కేసీఆర్ నివాసం జన సందోహం తో నిండిపోయింది. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు, మేధావులు, కవులు, కళాకారులు, మహిళలు, యువకులు కేసీఆర్ ను కలిసినవారిలో ఉన్నారు.రాష్ట్రం లోని పలు ప్రాంతాలనుండి వచ్చిన వారు., తమ అభిమాన నేతను కలిసి కరచాలనం చేసి భుజం మీద చేతులువేయించుకుని మరీ ఫోటోలు దిగారు. అభిమాన నేత తో సెల్ఫీ లు తీసుకున్నారు.తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు ప్రజలతో కేసీఆర్ మాట్లాడారు. ఓపికతో పేరు పేరునా పలకరించారు.తాము కెసిఆర్ ను ఇంకా సీఎం గానే భావిస్తున్నట్టు వారి మనసులో కెసిఆర్ ,రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమనేత గా, రాష్ట్ర ముఖ్యమంత్రి గానే ముద్ర వున్నట్టు భావోద్వేగం తో ప్రకటించారు.ఈ సందర్భంగా కెసిఆర్ అభిమాని తెలంగాణ సాయి తిరుమల తిరుపతి దేవస్థానం చిత్రపటాన్ని తన అభిమాన అధినేతకు బహూకరించారు.

# సత్తా చాటుదాం

- టీబీజీకేఎస్ గెలుపు సింగరేణికి అవసరం
- సింగరేణి అంటే సింహగర్జన
- పోరాట పటిమతో పనిచేద్దాం
- నాయకత్వ బాధ్యతల్లో యువతకు ప్రాధాన్యత
- డిపెండెంట్ ఉద్యోగాల కల్పన కోసం కేసీఆర్ తీవ్ర కృషి చేశారు
- కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతల్లో సింగరేణి సంస్థ, కార్మికులు ఉండరు
- టీబీజీకేఎస్ నాయకులకు సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత దిశానిర్దేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : సింగరేణి సంస్థ వురోగమనానికి టీబీజీకేఎస్ గెలువు చాలా అవసరమని, సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, ప్రయోజనాల సాధనకు సంస్థను నిద్రపోనివ్వబోమని సింగరేణి అంటే సింహ గర్జన అని, అదే స్ఫూర్తితో పనిచేస్తూ సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

సింగరేణి సంస్థ ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ సంఘం నాయకులు, ముఖ్య కార్యకర్తలు గురువారం రోజున హైదరాబాద్ లో ఎమ్మెల్సీ కవిత తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బొగ్గు గని కార్మికులు ప్రధాన భూమిక పోషించారని, సింగరేణి కార్మికులకు ఉన్న పోరాట స్ఫూర్తి జాతీయ సంఘాలకు లేదని స్పష్టం చేశారు. గనుల్లో కార్మికులు చేస్తున్న కష్టం, చిందిస్తున్న చెమట తెలంగాణలో వెలుగులు నింవుతోందని, కాబట్టి ధైర్యంగా పోరాటం చేయాలని దిశానిర్దేశం చేశారు. అధికారం ఉన్నా లేకున్నా తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించామని, ఈ సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేస్తామనడంలో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్ లా పనిచేయాలని అన్నారు. మ్యానిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తామని, అతిత్వరలో తమ సంఘం మ్యానిఫెస్టోను విడుదల చేస్తుందని ప్రకటించారు.ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ వంటి జాతీయ సంఘాలు సింగరేణి హక్కులను ఏనాడూ కాపాడలేదని, భవిష్యత్తులోనూ సంఘాలను సింగరేణి ఎదుగుదల కోసం ఏమీ చేయలేవని విమర్శించారు. టీబీజీకేఎస్ గుర్తింవు సంఘంగా ఉండగా ఒక్క సమ్మె కూడా చేసే అవసరం లేకుండా అన్ని పనులను సాధించి పెట్టామని తెలిపారు. సింగరేణి అంటే తమకు ప్రాధాన్యత ఉందని, కానీ కాంగ్రెస్ ప్రాధాన్యతల్లో సింగరేణి, ఆ సంస్థ కార్మికులు లేరని తేల్చిచెప్పారు. ఏ అధికారం లేనప్పుడే తెలంగాణ సాధించామని, అలాంటిది కార్మికుల హక్కులు, ప్రయోజనాలు సాధించడానికి సింగరేణి సంస్థ యాజమన్యాన్ని నిద్రపోనివ్వబోమని స్పష్టం చేశారు. తమకు పోరాటాలు కొత్తకాదని, కార్మికుల హక్కులను సాధించే వరకు విశ్రమించబోమని, కార్మికుల పక్షాన ప్రతి నిత్యం నిలబడి ఉంటామని వునరుద్ఘాటించారు. సింగరేణి సంస్థలో దాదావు 40 వేల ఉద్యోగులు ఉంటే 21 వేల వరకు యువకులు ఉన్నారని ప్రస్తావించారు. కాబట్టి సంఘం నాయకత్వ బాధ్యతల్లో యువతకు ప్రధాన్యత ఇస్తామని, యువతను సింగరేణిని నడపడంలో చోదక శక్తిగా తీర్చిదిద్దుతామని అన్నారు. అన్ని కమిటీల్లోనూ యువతకు సరైన ప్రాధాన్యత ఇస్తామని, మహిళలకు కూడా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.డిపెండెంట్ ఉద్యోగాల కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ తీవ్రంగా కృషి చేశారని గుర్తు చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కొంత మంది కోర్టుల్లో కేసులు వేసి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినా, అధికారులు కుదరదని చెప్పినా సరే కేసీఆర్ నిబంధనలను సవరించి వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు చేపట్టారని వివరించారు. కార్మికులు ఆర్థికంగా ఎదగేలా చేయడమే కాకుండా ఆత్మగౌరవం ఇవ్వాలన్న ఆలోచనతో కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. సింగరేణి పనితీరును మెరుగుపర్చడానికి, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ చేసిన మంచిపనులను కార్మికుల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేసీఆర్ చేసిన పనులను కార్మికులకు సరిగ్గా చెబితే టీబీజీకేఎస్ కు ఎదురుండదన్నారు.

## తిరుమల సమాచారం

### 17 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాసం



తిరుమల మేజర్ న్యూస్ : తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం ఈ నెల 17వ తేదీన తెల్లవారుజామున 12.34 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నెల 17వ తేదీ ఉదయం నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా ధనుర్మాస ఘడియలు 2024 జనవరి 14న ముగియనున్నాయి.

**ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం...:** పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

**ఆండాళ్ తిరుప్పావై పారాయణం... :** 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

### తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో
## సీఎం జగన్ క్షేత్రస్థాయి పర్యటన

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం జగన్ మోహన్ రెడ్డి తిరుపతి, బాపట్ల జిల్లాల్లో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం వద్ద స్వర్ణముఖి నది కట్ట తెగి నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి గ్రామస్థులు, తుపాను బాధితులతో నేరుగా సమావేశమవుతారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి బాపట్ల జిల్లా మరుప్రోలువారిపాలెం చేరుకుంటారు. అక్కడ తుపాను బాధితులతో మాట్లాడిన అనంతరం కర్లపాలెం మండలం పాతనందాయపాలెం చేరుకుని రైతులతో మాట్లాడతారు, అక్కడి నుంచి బుద్దాం చేరుకుని తుపాను వల్ల దెబ్బతిన్న వరిపంటలను పరిశీలించి రైతులతో సమావేశమవుతారు, ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.



## తుఫాను సహాయక చర్యలను
# వేగవంతం చేయండి

● వివిధ నిత్యావసర సేవలన్నిటినీ యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించండి ● సీఎం ఆమోదంతో కేంద్ర బృందాన్ని పంపాలని వెంటనే కేంద్రానికి లేఖ ● పంట పొలాల్లో నీటిని తొలగించి వెంటనే ఎన్యుమరేషన్ ప్రక్రియ చేపట్టండి ● ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి కాగానే పంటలు దెబ్బతిన్న రైతులకు ఇనపుట్ సబ్సిడీ ● పాథమిక అంచనా ప్రకారం 1.45 హెక్టార్లలో వరి,31వేల 498 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం ● తడిసిన,రంగుమారిన ధాన్యం కొనుగోలు నిబంధనల సడలింపునకై కేంద్రానికి లేఖ ● జిల్లా కలక్టర్లోతో వీడియో సమావేశంలో సిఎస్.డా.జవహర్ రెడ్డి



వెలగపూడి సచివాలయం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మిచాంగ్ తుఫాను వల్ల కలిగిన పంట నష్టం అంచనాలను త్వరిత గతిన చేపట్టడంతో పాటు తుఫాను పరిస్థితుల నుండి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలక్టర్లను ఆదేశించారు. తుఫాను అనంతర సహాయ పునరుద్ధరణ చర్యలపై గురువారం సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. తుఫాను అనంతరం విద్యుత్ సరఫరా,రహదారులు,తాగునీటి సౌకర్యం పున రుద్ధరణ, పంట నష్టాల అంచనా తదితర అంశాలపై సిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాకు సంబంధించి ఎన్యుమరేషన్ ప్రక్రియను చేపట్టాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు జిల్లా కలక్టర్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆమోదంతో తుఫాను నష్ట పరిశీలనకు రాష్ట్రానికి కేంద్ర బృఎందాన్ని పంపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపడం జరుగుతుందని చెప్పారు. ఈలోగా తుఫాను సహాయ పునరావాస చర్యలను వేగవంతం చేయాలని కలక్టర్లను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా పంట పొలాల్లో నిలిచిన నీటిని పొలాల నుండి కిందికి తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రాథమిక అంచనా ప్రకారం లక్షా 45వేల 795 హెకార్లలో వరి,31వేల 498 హెక్టార్లలో వివిధ ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి కాగానే పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని అందించడంతో పాటు నూరు శాతం బీమా సౌకర్యం వర్తింపచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అదే విధంగా తడిసిన,రంగుమారిన ధాన్యం సేకరణకు సంబంధించిన నిబంధనల సడలింపునకు కేంద్రానికి లేఖ వ్రాయడం జరుగుతుందని సిఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , సిసిఎల్ఏ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ తుఫానుకు ప్రభావితమై పునరావాస కేంద్రాలల్లో చేర్చిన 9వేల 321 కుటుంబాలకు కుటుంబానికి 2వేల 500 రూ.లు వంతున సహాయం, పునరావాస కేంద్రాలకు వచ్చిన ఒకే వ్యక్తి అయితే 1000 రూ.లు వంతున 1162 మందికి సహాయం కింద మొత్తం సుమారు రెండున్నర కోట్ల రూ.లు వరకూ సహాయం అందించినట్టు తెలిపారు.

అదే విధంగా తుఫానుకు ప్రభావితమైన లక్షా 1 వేయి కుటుంబాలకు ఇప్పటికే 65వేల 256 కుటుంబాలకు 25 కిలోల్లో బియ్యం,కిలో కందిపప్పు,కిలో పామాయిల్, కిలో ఉల్లిపాయలు,కిలో బంగాళా దుంపలు వంటి నిత్యావసర సరకులను పంపిణీ చేయగా మిగతా కుటుంబాలకు కూడా త్వరగా అందించడం జరుగుతోందని వివరించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ తుపాను వల్ల 9 జిల్లాల్లో 33 కెవి ఫీడర్లు 210 తోపాటు 11కెవి ఫీడర్లు 1581,అదే విధంగా 33/11కెవి ఫీడర్లు 353 ప్రభావితం కాగా 33 కెవి స్తంభాలు 379 దెబ్బతినగా 11కెవికి సంబంధించి 1592 స్తంభాలు, 2481 ఎల్టి పోల్స్ దెబ్బతిన్నాయని వాటన్నింటినీ వేగవంతంగా పునరుద్ధరించడం జరుగుతోందని వివరించారు.మొత్తం 3వేల 292 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగ్గా ఇప్పటికే 3వేల 111 గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరించగా మిగతా 181 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ జరుగుతోందని వివరించారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృఎష్ణ ద్వివేది మాట్లాడుతూ ప్రాథమిక అంచనా ప్రకారం తుఫాను వల్ల 92వేల 577 హెక్టార్లలో వరి నీట మునగగా, 53వేల 218 హెక్టార్లలో వరి నేలకొరిగిందని మొత్తం 1 లక్షా 45 వేల హెక్టార్లలో వరి పంట దెబ్బతిందని తెలిపారు.ఈనెల 11నుండి పంట నష్టం అంచనా ఎన్యుమరేషన్ ప్రక్రియను ప్రారంభించ నున్నట్టు చెప్పారు.అదే విధంగా 31వేల 498 హెక్టార్లలో అరటి,బొప్పాయి తదితర ఉద్యాన వన పంటలకు కూడా నష్టం వాటిల్లిందని వివరించారు.దెబ్బతిన్న పంటలన్నిటికీ నూరు శాతం బీమా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పశు సంపద,బోట్లు,వలలు నష్టపోయిన బాధితులకు శుక్రవారం సాయంత్రానికి ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ వీడియో సమావేశం ద్వారా పాల్గొని మాట్లాడుతూ 55 రహదారులకు సంబంధించి 93.8 కిలోమీటర్ల పొడవున రహదారులు దెబ్బతిన్నాయని వాటిని యుద్ధ ప్రాతి పదికన పునరుద్ధ రించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. టిఆర్అండ్ బి కార్యదర్శి ప్రద్యుమ్న వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ 2వేల 816 కిలో మీటర్ల మేర ఆర్ అండ్బి రోడ్లు దెబ్బతిన్నగా వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నట్టు చెప్పారు.సిడిఎంఏ కోటేశ్వరరావు వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ 14 వివిధ స్థానిక సంస్థల్లో 56.7 కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బతినడంతో పాటు 2వేల 770 వీధి దీపాలు దెబ్బతిన్నట్టు వివరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్ వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ కల్లాలపై ఉన్న ధాన్యాన్ని సమీప మార్కెట్ యార్డులు,గోదాములకు తరలించి కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నామని తెలిపారు.అంతేగాక ఆఫ్ లైన్ విధానంలో కూడా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతోందని చెప్పారు. ఇంకా ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి డా.బిఆర్ అంబేద్కర్, వీడియో లింక్ ద్వారా వివిధ జిల్లాల కలక్టర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందాలి

● అవగాహన కల్పించి పథకాల ప్రయోజనాలు పొందేలా చేయడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం ● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ● ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యం : ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ● ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధి ముఖ్యం: కలెక్టర్ ఎస్.డిల్లీరావు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృఎషిచేయాలని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం గవర్నర్ అబ్దుల్ నజీర్ పట్టణ ప్రాంత వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, జన ఔషధి సుగమ్ పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడారు. ప్రజా సంక్షేమం, అభివృఎద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు 100 శాతం లబ్ధిదారులకు చేర్చే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో పథకాలపై అవగాహన కల్పించి అర్హత ఉండి ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలను వర్తించేలా చేస్తున్నట్లు వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా వారికి కూడా పథకాలను చేరువచేసే లక్ష్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం అమలవుతోందన్నారు.

మహిళా సారథ్యంలోని అభివృఎద్ధికి ప్రధానమంత్రి నిరంతరం కషి చేస్తున్నారన్నారు. మహిళలు, స్వయం సహాయ సంఘాల మహిళలు వ్యవసాయ రంగంలో సాంకేతికతను ఉపయోగించుకునే దిశగా ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి మహిళా కిసాన్ డ్రోన్ కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. ఈ డ్రోన్లను ఉపయోగించేందుకు వీలుగా అవసరమైన శిక్షణ కూడా అందించనున్నట్లు వెల్లడించారు. వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలలోపు అమృఎతకాలంలో తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన పనులు భారత్ను, ప్రజలను ఉన్నత శిఖరాలకు చేర్చుతాయన్నారు. ప్రజల జీవన నాణ్యతను పెంచడంతో పాటు పట్టణాలు, గ్రామాల మధ్య అంతరాలను తొలగిస్తాయని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ఐఈసీ మెటీరియల్ను ఆవిష్కరించారు. సమాజానికి విశేష సేవలందించిన వారిని సత్కరించారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో సందేశాన్ని కూడా ప్రదర్శించారు. ప్రభుత్వ విజయాలను తెలిపే వీడియోను కూడా ప్రదర్శించారు.

ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యం : ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్: గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతంగా జరుగుతోందని,గురువారం నుంచి రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో యాత్ర జరుగుతుందని గృఎహ నిర్మాణం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. పీఎం స్వానిధి, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం కిసాన్, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన.. ఇలా 20 వరకు వివిధ పథకాల ప్రయోజనాలపై అవగాహన కల్పించి.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందాలనే లక్ష్యతో భారత ప్రధానమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అజయ్ జైన్ వివరించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలువునిచ్చారు.

పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యంగా ప్రభుత్వాల కృఎషి : శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్

పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కృఎషిచేస్తున్నాయని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృఎద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారునికీ చేరాలనే గొప్ప లక్ష్యంతో భారత ప్రధానమంత్రి వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారన్నారు.

పేదరికాన్ని రూపుమాపి వారి అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర రంగాల్లో పలు పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అభ్యున్నతికి రెండు ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఎంత గొప్ప ఫలితాలు వస్తాయనేదానికి ఈ రోజు కార్యక్రమంలో ఆవిష్కృఎతమైన వివిధ పథకాల లబ్ధిదారుల మనోగతమే నిదర్శనమని పేర్కొన్నారు. పథకాల ఫలాలు లబ్ధిదారులకు మరింత చేరువకావడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే విష్ణువర్ధన్ పేర్కొన్నారు.

## సోనియాకు పాదాభివందనం



● ఆశీర్వాదాలు తీసుకున్న సీఎం రేవంత్ దంపతులు
● సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి
● వేదికపై తన కుటుంబ సభ్యులను సోనియాకు పరిచయం చేసిన రేవంత్
● రేవంత్ భార్యకు షేక్ హ్యాండ్ ఇచ్చిన సోనియా


తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల ఫైలుపైనే సీఎంగా ఆయన తొలి సంతకం చేశారు. మరోవైపు ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన వెంటనే వేదికపై ఉన్న సోనియాగాంధీకి, ఇతర పెద్దలకు రేవంత్ రెడ్డి తన భార్య గీత, కూతురు, అల్లుడిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ దంపతులు సోనియాగాంధీకి పాదాభి వందనం చేసి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. రేవంత్ భార్యకు సోనియా షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

## రేవంత్‌కి శుభాకాంక్షలు తెలిపిన మోడీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి తాము సహకరిస్తామని వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై తొలి సంతకం చేశారు. రెండవ సంతకం దివ్యాంగురాలు రజనీ ఉద్యోగ నియామకం పత్రంపై చేశారు

### రేవంత్‌రెడ్డికి చంద్రబాబు శుభాకాంక్షలు



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి ప్రజలకు సుపారిపాలన అందించాలని చంద్రబాబు ఆకాక్షించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి గురువారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే.

### సీఎంకు ఏపీ సీఎం జగన్ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఏపీ సీఎం జగన్ సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం ఉండాలని ఆకాంక్షించారు.

### కొత్త సీఎంకు బండి సంజయ్ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇటీవల ముగిసిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ చేతిలో ఓటమిపాలయ్యారు. కరీంనగర్ బరిలో తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గద్దె దిగడం పట్ల ఆయన సంతోషంగా ఉన్నారు.

ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో బండి సంజయ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి గారికి అభినందనలు. ఆయన మంత్రివర్గ సహచరులకు కూడా శుభాకాంక్షలు తెలువుకుంటున్నా.వారు తమ పదవీకాలంలో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు.

## మంత్రులకు శాఖలు కేటాయింపు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి శాఖలు కేటాయించారు. వీరిలో భట్టి విక్రమార్కకు – రెవెన్యూ శాఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి – హోం శాఖ, శ్రీధర్‌బాబు – ఆర్థిక శాఖ, తుమ్మల నాగేశ్వరరావు – రోడ్లు భవనాల శాఖ, జూపల్లి కృష్ణారావు – పౌరసరఫరాల శాఖ, దామోదర రాజనర్సింహ – ఆరోగ్య శాఖ, పొన్నం ప్రభాకర్ – బీసీ సంక్షేమ శాఖ, సీతక్క – గిరిజన సంక్షేమ శాఖ, కొండా సురేఖ – స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి – పురపాలక శాఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి – నీటిపారుదల శాఖను కేటాయించారు.

# రెండింటికి గ్రీన్ సిగ్నల్

● కాంగ్రెస్ 6 గ్యారంటీలపై సుదీర్ఘ చర్చ ● సోనియా బర్త్ డే నాడే అమల్లోకి ● మహిళలకు రాష్ట్ర సర్కారు కానుక ● రేపటి నుంచి బస్సు ప్రయాణం ఫ్రీ ● రాష్ట్ర తొలి క్యాబినెట్‌లో కీలక నిర్ణయం ● వివిధ అంశాలపై సైతం చర్చ ● దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి ● మంత్రివర్గ సమావేశాలను వెల్లడించిన మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండు ప్రధానమైన గ్యారంటీలను అమలు చేయాలనుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజైన డిసెంబర్ 9న రెండు గ్యారెంటీలను అమల్లోకి తీసుకొస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలపై కూడా చర్చించడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలపై లోతుగా చర్చించారు. మహిళలకు సంబంధించి ఉచిత బస్ ప్రయాణం పై కర్ణాటక, తమిళనాడు అధికార బృఎందాలను పంపే అవకాశం ఉంది.

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు 11 మంది మంత్రులు ఈ మంత్రివర్గ భేటీలో పాల్గొన్నట్టు మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ప్రభుత్వ పథకాలు ఉండాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. మంత్రులు సైతం ఈ సందర్భంగా పలు అంశాలపై స్పందించారు. తమ తమ అభిప్రాయాలను వెల్లడించడం జరిగింది.

**ఎనిమిదిన విద్యుత్ పై సమీక్ష**

డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని, ఆధార్ చూపిస్తే చాలు అనే మంత్రి పేర్కొన్నారు. మార్పు కోరుకునే వారికి రాబోయే ఐదేళ్లలో మార్పు చూపిస్తామని శ్రీధర్ బాబు తెలిపారు. 6 గ్యారంటీల అమలు ప్రక్రియలో భాగంగా అన్ని అంశాలను కేబినెట్లో సుదీర్ఘంగా చర్చించామని, 2 గ్యారంటీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో సీఎం చర్చిస్తారని శ్రీధర్ బాబు చెప్పారు.

2014 నుంచి డిసెంబర్ 7, 2023 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం రిలీజ్ చేస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అన్ని వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించామని దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులతో సీఎం సమీక్ష చేస్తారని, రైతులకు 24 గంటల కరెంట్తో పాటు గృఎహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుపై చర్చిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ నెల 9న తెలంగాణ అసెంబ్లీ సమావేశం నిర్వహిస్తున్నట్లు శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంతో పాటు స్పీకర్ ఎన్నిక కూడా అదే రోజున వుంటుందని మంత్రి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు గ్యారంటీని ఎల్లుండి నుంచి అమలు చేస్తామని శ్రీధర్ బాబు తెలిపారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని .. మంత్రులు, అధికారులు పంట నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తారని శ్రీధర్ బాబు వెల్లడించారు. 4 గంటల కరెంట్ ఇవ్వడం మా గ్యారంటీ అని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ కార్డ్ చూపించి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చునని మంత్రి తెలిపారు. కేబినెట్ సమావేశంలో గ్రూప్ 1, గ్రూప్ 2పై చర్చించామని దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

DBS

**సేఫ్ డిపాజిట్ లాకర్ - బ్రేక్ ఓపెన్ నోటీసు**

శ్రీ C.S.శాస్త్రి R/o. ఎదురుగా సత్య హాస్పిటల్, ఓల్డ్ పోలీస్ స్టేషన్ రోడ్, తణుకు (**"లాకర్ హైరర్"**) డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ **తణుకు** బ్రాంచ్‌లో (**"బ్యాంక్"**) **05 మార్చి 2014**లో సేఫ్ డిపాజిట్ లాకర్ నెం. **2** (**"లాకర్"**) ని వినియోగిస్తున్నారని సాధారణ ప్రజల సమాచారం కోసం తెలియజేయబడింది. లాకర్ 7 సంవత్సరాల పాటు ఆపరేట్ చేయకుండా ఉంది. లాకర్ ఆపరేట్ చేయకపోవడానికి గల కారణాన్ని తనిఖీ, బ్యాంక్ లాకర్ హైరర్‌కు అనేక రిమైండర్ లేఖలను పంపింది, అయితే ఇప్పటి వరకు లాకర్ హైరర్ నుండి ఎటువంటి స్పందన లేదు.

సేఫ్ డిపాజిట్ లాకర్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించిన మార్గదర్శకాల ప్రకారం, బ్యాంక్ పేర్కొన్న లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తోంది. పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్‌లలో ఎవరైనా ఏదైనా క్లెయిమ్ కలిగి ఉంటే, దయచేసి క్లెయిమ్ యొక్క చెల్లుబాటు అయిన రుజువుతో పాటు ఈ నోటీసు తేదీ నుండి ముప్పై (30) రోజులలోపు మా **తణుకు** శాఖను సంప్రదించండి. ఒకవేళ, బ్యాంక్ ఎవరి నుండి అయినా లేదా లాకర్ హైరర్ నుండి అద్దెకు సంబంధించిన బకాయిలను పొందనట్లయితే, ఆ లాకర్ బ్రేక్ ఓపెన్‌తో బ్యాంక్ కొనసాగుతుంది. లాకర్ హైరర్‌లకు లేదా బ్రేక్ ఓపెన్ చేయడానికి మరియు పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్లకు బ్యాంక్ బాధ్యత వహించదు.

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ కోసం,
అధికారిక సంతకము



# తెలంగాణ అసెంబ్లీలో మహిళామణులు



**జనాభాలో సగం మహిళలే. ఓటర్ల సంఖ్యలోనూ అంతే. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల్లోనూ అర్ధభాగం నారీమణులదే. పురుషులతో సమానంగా రాణిస్తున్నా.. చట్టసభల్లో మాత్రం వీరి ప్రాతినిధ్యం అంతంత మాత్రంగానే ఉంటోంది. ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన మహిళల సంఖ్య పెరిగింది. 2014లో 8 మంది మాత్రమే ఎమ్మెల్యేలుగా సభలో అడుగు పెట్టారు. 2018 విషయానికి వస్తే ఆరుగురు మాత్రమే విజయం సాధించి సభకు వచ్చారు. ఇప్పుడు ఆ సంఖ్య పదికి పెరిగింది. వారిలో ఐదుగురు రెడ్డి వర్గానికి చెందిన వారైతే ఇద్దరు ఎస్సీ, ఇద్దరు ఎస్టీ, ఒకరు బీసీ సామాజికి వర్గానికి చెందిన మహిళలున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**



## కొండా సురేఖ, వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే

1995లో మండల పరిషత్ కు ఎన్నికయి ఆమె రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 1996లో పిసిసి సభ్యురాలుగా, 1999లో శాయంపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 99లో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కోశాధికారిగా పనిచేశారు. అదే సమయంలో మహిళా శిశు సంక్షేమ కమిటీ, ఆరోగ్యం, ప్రాథమిక విద్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలుగా కూడా పనిచేశారు. 2000 సంవత్సరంలో ఏఐసీసీ సభ్యురాలుగా ఉన్నారు. ఆ తర్వాత 2004లో శాయంపేట ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కూడా పనిచేశారు. 2009లో పర్కల్ ఎమ్మెల్యేగా గెలిచి.. మరోసారి మహిళ శిశు సంక్షేమం, వికలాంగులు, జువెనైల్ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, వికలాంగులు జువెట్కల్ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. వైయస్ మృతి తర్వాత.. వైఎస్ఆర్సీపిలో చేరినప్పటికీ ఆ తర్వాత దానికి రాజీనామా చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ లో చేరి 2014లో వరంగల్ తూర్పు నుంచి గెలిచారు.కానీ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ లో చేరి పరకాల నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచే మళ్లీ వరంగల్ తూర్పు నుంచి పోటీ చేసి గెలిచారు.

## ధనసరి అనసూయ (సీతక్క)



ధనసరి అనసూయ సీతక్కగా మారడం వెనక నక్సల్స్ ఉద్యమం ఉంది. ఆమె అందులో పనిచేసిన సమయంలో సీతక్కగా పేరు మార్చుకున్నారు. ఆ తరువాత జనజీవన స్రవంతిలో కలిసినప్పటికీ అదే పేరుతో ఆమెను ప్రజలు గుర్తించారు. మొదట ఆమె జననాట్యమండలిలో ప్రజా గాయకుడు గద్దర్, విమలక్క లాంటి వారితో కలిసి గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసేవారు. ఆ తర్వాత సాయిధ పోరాటంలోకి వెళ్లారు. 1988లో నక్సల్స్ పార్టీలో చేరారు. పూలన్ దేవి రచనల నుంచి ప్రేరణ పొందారు. ఎన్టీఆర్ హయాంలో మావోయిస్టుల నుంచి నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారు. ఆ తర్వాత లా చదువుకున్నారు. ఈ క్రమంలోనే 2004లో తెలుగుదేశం పార్టీ నుంచి అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఆమెకు టికెట్ ఇచ్చారు. అలా రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదటిసారి ములుగు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో మళ్లీ పోటీ చేసి గెలిచారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో మరోసారి టిడిపి నుంచి బరిలోకి దిగి ఓడిపోయారు. ఆ తర్వాత టిడిపి నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. 2023 ఎన్నికల్లో కూడా గెలిచారు. అయితే ఆమె పార్టీలు మారిన నియోజకవర్గాన్ని మాత్రం వదిలిపెట్టలేదు. అందుకే ఆమెను ములుగు సీతక్క అని కూడా పిలుచుకుంటారు ప్రజలు.

## ఎన్. పద్మావతి రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే



ఎన్. పద్మావతి రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే భర్త ఉత్తంకుమార్ రెడ్డి (హుజూర్ నగర్ ఎమ్మెల్యే) జేఎన్టీయూలో ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. 2014 నుండి 2018 వరకు కోదాడ ఎమ్మెల్యేగా పనిచేశారు. 2018 ఎన్నికల్లో పరాజయం పాలైన పద్మావతి రెడ్డి ప్రస్తుతం జరిగిన తెలంగాణ ఎన్నికల్లో మరోసారి కోదాడ నుండి శాసనసభ్యురాలుగా గెలుపొందారు

## నారాయణపేట- చిట్టెం పర్ణికారెడ్డి(కాంగ్రెస్)



నారాయణపేట నియోజకవర్గం నుంచి 30 ఏళ్ల చిట్టెం పర్ణికారెడ్డి గెలుపొందారు. భారాస అభ్యర్థి రాజేందర్‌రెడ్డిపై 7,950 ఓట్ల ఆధిక్యతో ఆమె విజయం సాధించారు. పర్ణిక ప్రస్తుతం భాస్కర వైద్య కళాశాలలో పీజీ (రేడియాలజిస్ట్) చేస్తున్నారు. ఈమె తాత చిట్టెం నర్సిరెడ్డి మక్తల్ ఎమ్మెల్యేగా, తండ్రి చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి పీసీసీ సభ్యుడిగా పనిచేశారు. 2005లో మావోయిస్టుల కాల్పుల్లో నర్సిరెడ్డితో పాటు వెంకటేశ్వర్‌రెడ్డి మరణించారు. ఆ తర్వాత 2009లో కొత్తగా ఏర్పాటైన నారాయణపేట నియోజకవర్గ రాజకీయాల్లో ఆమె మేనమామ కుంభం శివకుమార్‌రెడ్డి క్రియాశీలకంగా ఉన్నారు. గత రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి స్వల్ప తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఈ ఎన్నికల్లో మహిళా కోటాలో పర్ణికకు అవకాశమిచ్చింది. పర్ణిక తల్లి లక్ష్మి (ఐఏఎస్) పౌరసరఫరాల శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్నారు. భాజపా నేత, మాజీ మంత్రి డీకే అరుణ.. పర్ణికకు మేనత్త కావడం విశేషం. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించిన నారాయణపేట నియోజకవర్గ సకల జనుల సంక్షేమం.. అభివృద్ధి కోసం కృషిచేస్తానన్నారు.



## సత్తుపల్లి- మట్టా రాగమయి(కాంగ్రెస్)

సత్తుపల్లి తొలి మహిళ ఎమ్మెల్యేగా మట్టా రాగమయి ఘన విజయం సాధించారు.సత్తుపల్లి నియోజకవర్గం ఏర్పడిన 72ఏళ్లలో మహిళకు పట్టం కట్టడం ఇదే మొదటిసారి. ప్రభుత్వ వైద్యురాలైన ఆమె 2014లో తన భర్త డాక్టర్ మట్టా దయానంద్‌కు మద్దతుగా ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆ ఎన్నికల్లో నామినేషన్ వేసినప్పటికీ ఉపసంహరించుకుని భర్తకు మద్దతు గా ప్రచారం చేశారు. ఆతర్వాత వైద్యవృత్తికే అంకితమయ్యారు. ఈసారి మట్టా దయానంద్ ఎస్సీ సర్టిఫికెట్ కలెక్టర్ రద్దు చేయడంతో క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే టికెట్ సాధించడం, ప్రచారం చేసిన గమయి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను ఓడించి సంచలన విజయం నమోదు చేశారు

## సికింద్రాబాద్ కంటోన్మెంట్- లాస్య నందిత(బీఆర్ఎస్)



గ్రేటర్‌లో తండ్రుల చరిష్మాతో అసెంబ్లీ బరిలోకి దిగిన ముగ్గురు వారసుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత మాత్రమే విజయ దుందుభి మోగించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్(ఎస్సీ) నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన 36 ఏళ్ల లాస్య నందిత కూడా మొదటి ఎన్నికల్లోనే తన సత్తా చాటారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ నుంచి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్యనందిత బరిలో నిలవగా, కాంగ్రెస్ అభ్యర్థిగా దివంగత విప్లవ గాయకుడు గద్దర్ కూతురు వెన్నెల బరిలో నిలిచారు. అయితే ప్రజలు మాత్రం లాస్య నందితకే మద్దతు పలికారు. 17వేలకుపైగా మెజార్టీతో లాస్య బీజేపీ అభ్యర్థిపై గెలుపొందగా.. వెన్నెల మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వెన్నెలకు 20,825 ఓట్లు మాత్రమే వచ్చాయి. లాస్య నందితకు గతంలో కార్పొరేటర్‌గా కూడా పని చేసిన అనుభవం రాజకీయంగా ప్లస్ అయ్యింది. దీనికి తోడు 25 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే సాయన్న ఆకస్మిక మృతితో ఆయన సెంటిమెంట్ కూతురికి కలిసి వస్తుందనే ధీమాతో బీఆర్ఎస్ లాస్య నందితకు టికెట్ కేటాయించింది. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ లాస్య నందిత విజయం అందుకున్నారు.

## కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



కోవ లక్ష్మి 1995లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించింది. 1995లో తిర్యాణి మండలం, పంగిడీమాదొర ఎంపీటీసిగా, 2001లో ఎంపీపీగా గెలిచింది. 2006లో తెలుగు దేశం పార్టీ నుండి ఆసిఫాబాదు సర్పంచ్ గా గెలిచింది. 2010 తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరింది. 2013లో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఆసిఫాబాదు సర్పంచ్ గా గెలిచింది. కోవ లక్ష్మీ 2014లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సక్కు పై 19055 ఓట్ల మెజారిటీతో గెలిచి, శాసన సభ్యురాలు అయింది.. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికలు ఆమె కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సక్కు చేతిలో 171 స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయింది. 2019లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో జైనూర్ జెడ్పీటీసీ స్థానం నుండి ఏకగ్రీవంగా ఎన్నికై, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గా ఎన్నికైంది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ (ఎస్టి) నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే



తెలంగాణలోని మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు. ఆమె అదే నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కె. రోశయ్య నేతృత్వంలోని మంత్రివర్గంలో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. ఇటీవల ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ సంస్కరణలో, సునీత లక్ష్మా రెడ్డికి ఇందిరా క్రాంతి యోజన మరియు పెన్షన్ల పోర్ట్‌ఫోలియోను కేటాయించారు. ఆమె 2014లో మెదక్ (లోక్‌సభ నియోజకవర్గం) నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. సునీతా లక్ష్మారెడ్డి 08 జనవరి 2021లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తొలి ఛైర్ పర్సన్‌గా భాద్యతలు చేపట్టింది. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందారు



## పాలకుర్తి- యశస్విని రెడ్డి(కాంగ్రెస్)

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా 26 ఏళ్ల మామిడాల యశస్వినిరెడ్డి అనూహ్యంగా బరిలో నిలిచి గెలుపొందారు. సమీప ప్రత్యర్థి, భారాస అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆమె ఓడించారు. 2018లో బీటెక్ పూర్తి చేసిన ఆమె.. వివాహం అనంతరం అమెరికాకు వెళ్లిపోయారు. అక్కడ కొంతకాలం స్థిరాస్తి వ్యాపార సంస్థలో పనిచేశారు. వాస్తవానికి పాలకుర్తి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తొలుత వేరే అభ్యర్థిని ప్రకటించింది. ఎన్నికలకు కొద్దిరోజుల ముందు విదేశాల నుంచి వచ్చిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది. అయితే భారత పౌరసత్వం కోసం ఆమె చేసుకున్న దరఖాస్తు ముందుకు కదలకపోవడంతో ఆమె పోటీ నుంచి తప్పుకొన్నారు. దీంతో ఆమె తన స్థానంలో కోడలు యశస్వినికి అవకాశమివ్వాలని కోరడంతో కాంగ్రెస్ అధిష్ఠానం అంగీకరించి టికెట్ ఇచ్చింది.



## పి.సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే

ఈ సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం నుండి రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సబితా ఇంద్రారెడ్డి భర్త మాజీ మంత్రి పి. ఇంద్రారెడ్డి మరణంతో అనివార్యమైన జరిగిన ఉపఎన్నికలలో 2000లో కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారిగా చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించి శాసనసభలోకి ప్రవేశించింది. 2004లో కూడా చేవెళ్ళ నుంచి నెగ్గిన సబిత నియోజకవర్గాల పునర్విభజనలో చేవెళ్ళ శాసనసభ నియోజకవర్గంను ఎస్సీలకు రిజర్వ్ చేయడంతో 2009 శాసనసభ ఎన్నికలలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందింది. 2004-09 కాలంలో గనుల శాఖామంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి, 2009 వై.ఎస్.రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో కీలకమైన హోంశాఖా మంత్రి పదవిని పొంది, భారత దేశంలోనే తొలి మహిళ హోం మంత్రి గా చరిత్ర సృష్టించింది. 2018లో జరిగిన ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి టిఆర్ఎస్ అభ్యర్థి తీగల కృష్ణారెడ్డి పై గెలుపొందింది. 2019, మార్చి 14న టిఆర్ఎస్ పార్టీలో చేరింది. 2019 సెప్టెంబరు 8న ముఖ్యమంత్రి కెసీఆర్ రెండవ మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసింది. ఆమెకు విద్యాశాఖ ను కేటాయించారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## అయోధ్య రామ మందిరంకు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఆహ్వానం



- అయోధ్యలో రామ మందిరం నిర్మాణం
- జనవరి నాటికి పూర్తయ్యే అవకాశం
- 2024 జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ
- వివిధ రంగాల ప్రముఖులకు ఆహ్వానాలు

దాదాపు 7 వేల మంది అతిథులను ఆహ్వానించనున్న తీర్థ క్షేత్ర ట్రస్టు

అయోధ్య : అయోధ్యలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రామ మందిరం వచ్చే ఏడాది జనవరి నాటికి సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. ఆలయ నిర్మాణ పనులు నిర్వహిస్తున్న శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరుప తలపెట్టింది. ఆ విశిష్ట కార్యక్రమానికి దాదాపు ఏడు వేల మంది అతిథులను ఆహ్వానిస్తున్నారు. గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీ, రతన్ టాటా వంటి వ్యాపార దిగ్గజాలు, అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్ వంటి అగ్రశ్రేణి నటులు, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడా ప్రముఖులను, వివిధ రంగాల్లో పేరెన్నికగన్న వ్యక్తులను ఆ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు. తాజాగా, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను కూడా శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆహ్వానం పలికింది. అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ క్రతువుకు రావాలని కోరింది. కాగా, ఆ కార్యక్రమ ఆహ్వానితుల జాబితాలో ప్రముఖ పాత్రికేయులు కూడా ఉన్నారు. ప్రజా సేవకులు, రిటైర్డ్ సైనికాధికారులు, న్యాయవాదులు, పద్మ అవార్డు గ్రహీతలను సైతం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు.

# నిరాశపర్చిన టీమిండియా బ్యాటర్లు



## మొదటి టీ20లో ఇంగ్లండ్ ఘన విజయం
## భారత్, ఇంగ్లండ్ మహిళల సీరీస్

ముంబయి : ముంబయిలోని వాంఖడే స్టేడియంలో భారత్ మహిళల జట్టుతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ మహిళల జట్టు విజయం సాధించింది. 38 పరుగుల తేడాతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేనపై ఇంగ్లండ్ టీమ్ గెలుపొందింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సీరీస్‌లో ఇంగ్లండ్ మహిళల జట్టు 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అందుకు తగినట్లుగానే రేణుకా సింగ్ దాడిని నిర్వహించి తొలి ఓవర్ 4వ బంతికి సోఫియా డంక్లీ (1) వికెట్ తీసింది. దీని తరువాత అలిస్ క్యాప్సీ (0) కూడా పెవిలియన్ బాట పట్టింది. కానీ, మరొక వైపు బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపించింది డేనియల్ వ్యాట్. టీమిండియా బౌలర్లను చితక బాది 47 బంతుల్లో 2 భారీ సిక్సర్లు, 8 ఫోర్లతో 75 పరుగులు చేసింది.

ఈ సమయానికి ఇంగ్లండ్ స్కోరు 140కి చేరింది. ఆ తరువాత నేట్ షివర్-బ్రంట్ భీకరమైన బ్యాటింగ్‌తో భారత బౌలర్లను బెంబేలెత్తించారు. బ్రంట్ 53 బంతుల్లో 13 ఫోర్లతో 77 పరుగులు చేయగా, ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసింది. 198 పరుగుల కఠినమైన లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు స్మృతి మంధాన శుభారంభం అందించలేకపోయింది. ఆరు పరుగులు మాత్రమే చేసిన మంధాన తొలుత ఔట్ కాగా, ఆ తరువాత వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ నాలుగు పరుగులు మాత్రమే చేయగలిగింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 26 పరుగులు చేసి క్లీన్ బౌల్డ్ అయింది. కానీ, మరొక వైపు ఓపెనర్ షఫాలీ వర్మ దూకుడుగా బ్యాటింగ్ చేసింది. 37 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేసింది. మరొక వైపు రిచా ఘోష్ 16 బంతుల్లో 21 పరుగులు చేసింది. ఫలితంగా చివరి 5 ఓవర్లలో టీమిండియాకు 74 పరుగులు కావాలి. కానీ ఈ దశలో 52 పరుగులు చేసిన షఫాలీ వర్మ ఎక్లెస్టోన్ చేతికి చిక్కింది. దీనితో మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించిన ఇంగ్లిష్ బౌలర్లు చివరి ఓవర్లలో పరుగులను అదుపు చేయగలిగారు. చివరకు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసిన టీమిండియా 38 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సీరీస్‌లో ఇంగ్లండ్ మహిళల జట్టు 1-0 ఆధిక్యంలోకి వెళ్లిపోయింది. రెండవ మ్యాచ్ శనివారం (9న), మూడవ మ్యాచ్ ఆదివారం (10న) జరగనున్నాయి. ఆ రెండు మ్యాచ్‌లు కూడా ముంబయిలోని వాంఖడే స్టేడియంలోనే జరగనున్నాయి.

టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ : స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్‌కీపర్), రాంకా పాటిల్, కనికా అహుజా, పూజా వస్త్రాకర్, రేణుకా ఠాకూర్ సింగ్, సైకా ఇషాక్.

ఇంగ్లండ్ ప్లేయింగ్ : డేనియల్ వాట్, సోఫియా డంక్లీ, అలిస్ క్యాప్సే, నాట్ స్కివర్-బ్రంట్, హీథర్ నైట్ (కెప్టెన్), అమీ జోన్స్ (వికెట్‌కీపర్), ఫ్రెయా కెంప్, సోఫీ ఎక్లెస్టోన్, సారా గ్లెన్, లారెన్ బెల్, మహికా.



### గంభీర్, శ్రీశాంత్ మధ్య
## గ్రౌండ్‌లోనే వాగ్వాదం

- తాను ఒక్క మాట కూడా మాట్లాడలేదన్న శ్రీశాంత్
- గౌతీ నోటికొచ్చినట్లు మాట్లాడాడని ఆవేదన

సూరత్ : ఇండియా క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్ జట్ల మధ్య జరిగిన లెజండ్స్ లీగ్ క్రికెట్ 2023 ఎలిమినేటర్ మ్యాచ్ సందర్భంగా గౌతమ్ గంభీర్, పేసర్ శ్రీశాంత్ మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీశాంత్ బౌలింగ్ వేసిన రెండవ ఓవర్, ఆరవ ఓవర్ సమయంలో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. శ్రీశాంత్ బౌలింగ్‌లో గంభీర్ వరుసగా 6, 4 కొట్టడంతో బౌలర్ అతని వైపు తీక్షణంగా చూశాడు. గంభీర్ కూడా వెనుకకు తగ్గకుండా అలాగే చూశాడు. దీనితో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ అనంతరం శ్రీశాంత్ మాట్లాడుతూ, గంభీర్‌పై ఆరోపణలు గుప్పించాడు. తన సహచరులతో ఎప్పుడూ గొడవలకు దిగే గంభీర్‌ను మిస్టర్ ఫైటర్‌గా అభివర్ణించిన శ్రీశాంత్ ఎటువంటి కారణమూ లేకుండానే గౌతీ గొడవ పడుతుంటాడని. తన సీనియర్ ఆటగాళ్లను సైతం గౌరవించడని ఆరోపించాడు. ఇప్పుడు కూడా అదే జరిగిందన్న శ్రీశాంత్ తాను రెచ్చగొట్టకపోయినా మర్యాద లేకుండా తను పదే పదే ఏదో అన్నాడని తెలిపాడు. మైదానంలో గంభీర్ మాట్లాడిన మాటలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. గంభీర్ ఏమన్నాడో మీకు కచ్చితంగా చెబుతానని పేసర్ తెలిపాడు. గంభీర్ అన్న మాటలకు తాను హర్ట్ అయ్యానని, తన ఫ్యామిలీ, తనను ఇష్టపడేవాళ్లు నొచ్చుకున్నారన్న శ్రీశాంత్ గంభీర్‌ను తాను ఒక్క మాట కూడా అనలేదని చెప్పాడు.

## ఆ ప్లేయర్ కోసం కోట్లైనా తగ్గేదేలే

- సన్‌రైజర్స్ పక్కా స్కెచ్
- ఐపీఎల్‌లో మరో సంచలనం




హైదరాబాద్ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలానికి ముందు టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ టోర్నమెంట్ హిస్టరీలోనే పెను సంచలనంగా మారిన సంగతి విదితమే. గుజరాత్ కెప్టెన్‌గా ఆ టీమ్‌కు ఒక సీజన్‌లో ట్రోఫీని అందించి మరొక సీజన్‌లో ఫైనల్‌కు చేర్చిన హార్దిక్ పాండ్యా అనూహ్యంగా వచ్చే ఐపీఎల్ సీజన్ ముందు ట్రేడింగ్ ద్వారా గుజరాత్ నుంచి ముంబయికి మారాడు. అంబానీ ఫ్రాంచైజీ హార్దిక్‌కు రూ. 15 కోట్లు + ఎక్స్ మొత్తం చెల్లించనున్నట్లు టాక్. ఇక ఇప్పుడు హార్దిక్ మాదిరిగానే మరొక క్రీడాకారుడు కూడా ఫ్రాంచైజీ మారనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతను మరెవరో కాదు. లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్ క్వింటన్ డికాక్. వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో డికాక్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. అతను వరుసగా సెంచరీలు సాధించి రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలోనే డికాక్‌ను లక్నో నుంచి హైదరాబాద్ ట్రేడ్ చేసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొంత కాలంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సరైన ఓపెనింగ్ జోడి లేదు. ఈ క్రమంలోనే స్టార్ ఓపెనర్ డికాక్‌ను సొంతం చేసుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తోందట. ఇప్పటికే ఈ అంశంపై లక్నోతో హైదరాబాద్ యాజమాన్యం చర్చలు జరిపినట్లు సమాచారం. కాగా, ఐపీఎల్ 2023లో రూ. 6.75 కోట్లకు డికాక్‌ను సొంతం చేసుకుంది లక్నో సూపర్ జెయింట్స్ యాజమాన్యం. అతనిని అదే జట్టు ఐపీఎల్ 2024 మినీ వేలానికి ముందుగా రిటైన్ చేసుకుంది. ఇటీవలే వన్డే మ్యాచ్‌లు, టెస్ట్ మ్యాచ్‌లకు రిటైర్‌మెంట్ ప్రకటించిన డికాక్ ఇకపై టీ20 మ్యాచ్‌లకే పరిమితం కానున్నాడు. కాగా, ఐపీఎల్-2024 మినీ వేలం ఈ నెల 19న దుబాయి వేదికగా జరగనున్నది.

### సౌతాఫ్రికా గడ్డపై
# టీమిండియా

### విమానాశ్రయంలో ఘన స్వాగతం
### 10న తొలి టీ20 మ్యాచ్



దర్బన్ : దాదాపుగా నెల రోజుల పర్యటన కోసం భారత జట్టు సౌతాఫ్రికాలో అడుగు పెట్టింది. ఇటీవలే ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సీరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ విజయోత్సాహంతో ప్రొటీస్ గడ్డపై అడుగు పెట్టింది. ఈ నెల 10న జరిగే టీ20 మ్యాచ్‌తో పర్యటన మొదలు కానున్నది. మొత్తంగా ఈ టూర్‌లో భారత్ సౌతాఫ్రికాతో మూడు టీ20 మ్యాచ్‌లు, మూడు వన్డే మ్యాచ్‌లు, రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నది. తొలుత టీ20 సీరీస్ జరగనుండగా వాటిలో ఆడే ప్లేయర్లు సౌతాఫ్రికా గడ్డపై అడుగు పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది. రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, మహమ్మద్ సిరాజ్, యశస్వి జైశ్వాల్, రింకూ సింగ్, తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్ వంటి ప్లేయర్లు ఇందులో ఉన్నారు. 'హాయ్ గాయ్స్ ! వెల్‌కమ్ టూ సౌతాఫ్రికా' అంటూ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చెప్పిన మాటలో వీడియో పూర్తి అయింది. అయితే, భారత ప్లేయర్లు సౌతాఫ్రికా గడ్డపై అడుగు పెట్టిన సమయంలో వర్షం పడినట్లు కనిపించింది. బీసీసీఐ విడుదల చేసి వీడియోలో భారత ప్లేయర్లు వర్షంలో పరుగెడుతూ కనిపించారు. దీనితో ఈ సీరీస్‌కు వర్షం ముప్పు ఉందా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. తొలుత టీ20 సీరీస్, ఆ తరువాత వన్డే మ్యాచ్‌ల సీరీస్ జరగనున్నాయి. దీనితో ఆ రెండు ఫార్మాట్లు ఆడే ప్లేయర్లు అక్కడ చేరిపోయారు.

మొత్తంగా మూడు ఫార్మాట్ల కోసం మూడు జట్లను ఎంపిక చేసింది బీసీసీఐ. టీ20 మ్యాచ్‌లకు సూర్యకుమార్ యాదవ్, వన్డే మ్యాచ్‌లకు కేఎల్ రాహుల్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. టెస్ట్ జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నాడు. సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ సీరీస్‌లో కేవలం టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నారు.

ఈ నెల 10న టీ20 సీరీస్, 17న వన్డే సీరీస్ మొదలు కానున్నాయి. అనంతరం రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందు కోసం దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు కూడా జట్టును ప్రకటించింది. వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో తీవ్రంగా నిరాశపరిచిన టెంబా బవూమాను టీ20, వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది. ఎయిడెన్ మార్క్రమ్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. టెస్ట్ మ్యాచ్‌లకు మాత్రం టెంబా బవూమా నాయకత్వం వహించనున్నాడు.

సీరీస్ షెడ్యూల్ :

టీ20 సీరీస్

తొలి టీ20 మ్యాచ్ : 10 (ఆదివారం), రెండవ టీ20 మ్యాచ్ : 12 (మంగళవారం),

మూడవ టీ20 మ్యాచ్ : 14 (గురువారం). వన్డే సీరీస్, తొలి వన్డే మ్యాచ్ : 17 (ఆదివారం), రెండవ వన్డే మ్యాచ్ : 19 (మంగళవారం),

మూడవ వన్డే మ్యాచ్ : 21 (గురువారం).

టెస్ట్ సీరీస్.

తొలి టెస్ట్ : 26 (మంగళవారం) నుంచి 30 వరకు,

రెండవ టెస్ట్ : జనవరి 3 (బుధవారం) నుంచి 7 వరకు.

# మంత్రుల ప్రమాణ స్వీకారం

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంకు చెందిన రాజకీయ నాయకుడు, మాజీ లోకసభ సభ్యుడు. 2014 నుండి 2019 వరకు ఖమ్మం లోకసభ నియోజకవర్గం నుండి 16వ లోకసభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాడు. శ్రీనివాస్ రెడ్డి 1959, నవంబరు 4న రాఘవ్వడ్డి, స్వ్రాజ్యం దంపతులకు ఖమ్మం జిల్లా, కల్లూరు మండలంలోని నారాయణపురంలో జన్మించాడు. వ్యవసాయదారుడిగా పనిచేశాడు. 1984లో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ విద్యను, హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్యలో బిఏ డిగ్రీని పూర్తిచేశాడు. ఈయనకు 1992, మే 8న మాధురితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (హర్షా రెడ్డి), ఒక కుమార్తె (సప్ని) ఉన్నారు. 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామోదయ పథకంలో పేరువంచ మేజర్‌పై క్రాస్‌వాల్ నిర్మాణం చేశాడు. ఆ క్రాస్‌వాల్ నిర్మాణం వల్ల 450 ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. అలా కాంట్రాక్టర్‌గా మారి ప్రభుత్వం తరవున అనేక నిర్మాణాలు చేశాడు.

కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా కొనసాగుతూ, వివిధ హోదాల్లో పనిచేశాడు. 2013లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కొంతకాలం తెలంగాణ వైకాపా అధ్యక్షుడిగా ఉన్నాడు. 2014లో జరిగిన 16వ లోకసభ ఎన్నికలలో ఆ పార్టీ తరవున ఖమ్మం లోకసభ నియోజకవర్గం నుండి పోటీచేసి, టీడీపీ అభ్యర్థి పై నామా నాగేశ్వరరావుపై 11,974 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందాడు.4 ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరాడు. 2018లో తెలంగాణ శాసనసభ ఎన్నికలలో, 2019 17వ లోకసభ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చాడు.5 ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడంతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను 2023 ఏప్రిల్ 10న బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసింది.67 ఆయన 2023 జులై 2న ఖమ్మంలో తెలంగాణ కాంగ్రెస్ జనగర్జన సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా, రాహుల్ గాంధీ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు.89 ఆయన 2023 జులై 14న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ (టీ-పీసీసీ) ప్రచార కమిటీ కో-చైర్మన్‌గా నియమితులయ్యాడు. ఆయనను 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన రెండో జాబితాలో పాలేరు అభ్యర్థిగా ప్రకటించింది.

## పొన్నం ప్రభాకర్
### తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి



పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు. భారత జాతీయ కాంగ్రెస్ తరవున కరీంనగర్ లోకసభ నియోజకవర్గం నుండి 2009-14 మధ్య 15వ లోకసభకు పార్లమెంటు సభ్యుడు ప్రాతినిథ్యం వహించాడు.2 కరీంనగర్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నుకోబడిన ఎం.పి.లలో పొన్నం ప్రభాకరే చిన్న వయస్కుడు. తెలంగాణలోని నాయకులలో ఒకరిగా ఉన్న పొన్నం ప్రభాకర్ విద్యార్థి ఉద్యమకారుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. పొన్నం ప్రభాకర్ 2022 డిసెంబర్ 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితుడయ్యాడు. పొన్నం ప్రభాకర్ 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్‌గా 2023 ఆగస్ట్ 30న నియమితుడయ్యాడు. పొన్నం ప్రభాకర్ 2009 ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా గెలిచి 2014, 2019 ఎన్నికల్లో ఓడిపోయాడు. ఆయన 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నుండి పోటీ చేసి ఓడిపోయాడు. ఆయన 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా హుస్నాబాద్ నియోజకవర్గం678 నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాడు. ప్రభాకర్ 1967, మే 8న సత్తయ్య - మల్లమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ లో జన్మించాడు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ, ఎల్.ఎల్.బి. పూర్తిచేశాడు.నగర్ లోకసభ నియోజకవర్గం ఎం.పి.గా ఎన్నికయ్యాడు.2018 సెప్టెంబరులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం.10 (2019 సార్వత్రిక ఎన్నికల రాజీనామా చేశాడు)

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి



కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు. ఇతను 1963 మే 23న జన్మించాడు. 1999, 2004, 2009, 2014లలో నల్లగొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరవున విజయం సాధించారు. నల్గొండ స్థానం నుంచి వరసగా 3 సార్లు విజయం సాధించిన తొలి సభ్యుడూ ఇతనే. వైఎస్సార్, రోశయ్య మంత్రివర్గాలలో ఐటీ, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిగా పనిచేశాడు. ఆయన కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మౌలిక వసతులు, పెట్టుబడులు, రేవుల శాఖ మంత్రిగా పనిచేశాడు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో మంత్రిపదవికి రాజీనామా చేయగా గవర్నరు 2011 అక్టోబరు 5న ఆమోదించాడు. ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2009 లోకసభ ఎన్నికల్లో భువనగిరి నుంచి ఎంపీగా ఎన్నికయ్యాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. ఆయన 2019 లోకసభ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 4500 ఓట్ల మెజారిటీతో గెలిచాడు. 2022 ఏప్రిల్ 10న కాంగ్రెస్ అధిష్టానం ఆయనను 2023 శాసన సభ ఎన్నికల టీ కాంగ్రెస్‌కు స్టార్ క్యాంపెనర్‌గా నియమించింది.6 ఆయనను 2023 సెప్టెంబర్ 20న కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో స్థానం కల్పిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.

# మేము సేవకులం : సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణ ప్రజలకు మేం పాలకులం కాదు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు మేం పాలకులం కాదు సేవకులమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం నాడు ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సోనియా గాంధీ ఉక్కు సంకల్పంతో తెలంగాణ ఇచ్చింది. ప్రజాస్వామ్యం హత్యకి గురైంది. ప్రజల సమస్యలు చెప్పుకుందాం అంటే వినే ప్రభుత్వమే లేకుండే. తెలంగాణ రైతాంగానికి, విద్యార్థులకు, నిరుద్యోగులకు భరోసాగా ఉంటాం. ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తాం.

తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజా ప్రభు త్వంలో సామాజిక న్యాయం జరుగుతుంది. ప్రగతి భవన్ గడి చుట్టూ ఉన్న ఇనుప కంచే బద్దలు కొట్టాం. ప్రభుత్వానికి ఏం చెప్పడానికైనా ఎవరైనా ప్రగతి భవన్ రావచ్చు అని ప్రజలకు మాట ఇస్తున్నాను. నేడు (శుక్రవారం) ఉదయం పది గంటలకు ప్రజాదర్బార్ నిర్వహిస్తాం. ప్రగతి భవన్ ఇకపై జ్యోతి రావు పూలే ప్రజా భవన్‌గా ఉంటుంది. నిస్సహాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. మీ సోదరుడిగా అందరికీ నేను అండగా ఉంటానని మాట ఇస్తున్నాను. మాకు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా తీసుకుంటున్నాం. కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# 29న డెవిల్



వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ డెవిల్. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. ఇప్పటి వరకు విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌లో హీరో పాత్ర తీరు తెన్నులు, డెవిల్ పాత్రలో తను ఒదిగిపోయిన విధానం, లుక్‌కి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. అలాగే హీరో యిన్ సంయుక్తా మీనన్ లుక్‌కి కూడా చాలా మంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు కళ్యాణ్ రామ్ చేయనటువంటి జోనర్ మూవీ.. భారీ బడ్జెట్‌తో చేస్తున్నారు. దీంతో సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. ప్రేక్షకులు, అభిమానులు ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూడటం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 29న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. డెవిల్ చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఆయన ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్గా నందమూరి కళ్యాణ్ రామ్ ఆకట్టుకోబోతున్నారు. గత ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచిన బింబిసారతో మెప్పించిన కళ్యాణ్ రామ్ ఈ ఏడాది డెవిల్‌తో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఎన్నో మంచి చిత్రాను మనకు అందించిన అభిషేక్ పిక్చర్స్ సంస్థలో రూపొందుతోన్న ఈ సినిమాకు శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటో గ్రాఫర్‌గా వర్క్ చేశారు. గాంధీ నడికుడికర్ ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలను నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.



# ఇది కేవలం చాలెంజ్ కాదు ఒక యుద్ధం

ప్రో కబడ్డీ లీగ్ కబడ్డీ శ్రేష్ఠత యొక్క అత్యున్నత స్థాయితో అగ్రశ్రేణి వినోద ప్రముఖులను ఒకచోట చేర్చడం ద్వారా అభిమానులకు అసమానమైన అనుభవంతో వినోదం మరియు క్రీడల కలయికను పునర్నిర్వచించింది. విక్కీ కౌశల్, తారా సుతారియా, నాని మరియు శివ రాజ్‌కుమార్లతో సహ తారల వివిధ ప్రోమోలు మరియు సోషల్ మీడియా పోస్టర్లను అలంకరించింది, వారి అభిమాన జట్లకు అభిమానుల నుండి ఉద్వేగభరితమైన మద్దతునిచ్చింది మరియు యొక్క నిజమైన సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది. డిసెంబర్ 7, 2023న అహ్మదాబాద్‌లోని మనోజ్ బాజ్‌పేయి మరియు డిసెంబర్ 8, 2023న బెంగళూరులోని సుదీప్ కిచ్చా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న స్టేడియం సందర్శనలతో స్టార్-స్టడెడ్ లైనప్ కొనసాగుతోంది, ఇప్పటికే తీవ్రమైన ఆన్-కోర్ట్ యాక్షన్‌లో స్టార్డమ్ యొక్క అదనపు పొరను నింపింది. టోర్నమెంట్ పురోగమిస్తుంది. తెలుగు మాట్లాడే ప్రేక్షకులకు వరుణ్ తేజ్, ఓంకార్, శ్రీలీల, వైష్ణవ్ తేజ్, మరియు ఘంటా నవీన్ బాబు (నాని) వంటి ప్రముఖులను కలిగి ఉన్న ఆకర్షణీయమైన కంటెంట్‌ను అందించారు, అభిమానులు తమ అభిమాన టీమ్ల వెనుక ర్యాలీ చేయడానికి మరియు విద్యుద్దీకరణ దాడుల సమయంలో మద్దతునిచ్చే ప్రతిధ్వనించే బృందగానంలో చేరడానికి ప్రేరేపించారు.. తన ప్రోమోలో, నాని తన అభిమాన జట్టు అయిన తెలుగు టైటాన్స్ ప్రత్యర్థి డిఫెన్స్ను కూల్చివేసేందుకు మరియు విజేతగా నిలిచేందుకు ఎలా భీకరంగా పోరాడుతుందోనని తీవ్రంగా చర్చించాడు. నాని మాట్లాడుతూ బలమే కాదు, వేగం కూడా. అందుకే ఇదొక ఛాలెంజ్ కాదు, యుద్ధం. ఒక రైడర్ తప్పనిసరిగా ప్రతిపక్ష ప్రణాళికలను అంచనా వేయాలి మరియు ఎలాంటి బలమైన రక్షణను ఛేదించాలి. ఈ పీకేఎల్ సీజన్‌లో హైఫై చేసి ప్రత్యర్థులను షేక్ చేసే జట్టు మన తెలుగు టైటాన్స్.

# సైంధవ్ డబ్బింగ్ ప్రారంభించిన నవాజుద్దీన్ సిద్ధిఖీ



విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్మార్క్ మూవీ సైంధవ్ 2024లో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్టల్లో ఒకటి. వెరీ ట్యాలెంటెడ్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన సైంధవ్ టీజర్, ఫస్ట్ సింగిల్ 'రాంగ్ యూసేజ్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ సైంధవ్‌తో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో వికాస్ మాలిక్ అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. విశేషం ఏమిటంటే ఈ చిత్రంలో తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతున్నారు నవాజుద్దీన్ సిద్ధిఖీ. తాజాగా తన పాత్రకు సంబధించిన డబ్బింగ్ ని ప్రారభించారు. ఈ మేరకు డబ్బింగ్ స్టూడియో నుంచి స్పెషల్ వీడియోని విడుదల చేశారు. నవాజుద్దీన్ స్వయంగా తెలుగులో డబ్బింగ్ చెబుతున్న ఈ వీడియో ఎంతగానో అలరించింది. నిహారిక ఎంటర్టైన్మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్ గా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, గ్యారీ బిహెచ్ ఎడిటర్.

# పిండం- ది స్కేరియస్ట్ ఫిల్మ్ ట్రైలర్



ప్రేక్షకులను భయపెట్టడమే లక్ష్యంగా తెలుగులో అసలుసిసలైన హారర్ చిత్రం రాబోతోంది. అదే 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. తాజాగా చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు మేకర్స్. పిండం ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈశ్వరీ రావుతో మరణం అనేది నిజంగానే అంతమా?. మరణించిన తరువాత ఏం జరుగుతుంది అనేది ఎవరైనా చెప్పగలరా?. కోరికలు తీరని వారి ఆత్మలు ఈ భూమ్మీద నిలిచిపోతాయా?. ఆ ఆత్మలు మనకు నిజంగానే హాని చేయగలవా? అంటూ నిజ జీవితంలో కూడా ఎందరో తెలుసుకోవాలనుకునే ఆసక్తికర విషయాలను అవసరాల శ్రీనివాస్ అడగడంతో ట్రైలర్ ప్రారంభమైంది. చాలా కాలంగా ఎవరూ నివసించని ఒక ఇంటిలోకి కథానాయ కుడు శ్రీరామ్ కుటుంబం వస్తుంది. ఆ ఇంట్లో వారికి అను కోని సంఘటనలు ఎదురవుతాయి. ఆత్మ ఆ కుటుంబానికి నిద్ర కూడా లేకుండా, ప్రాణ భయంతో వణికిపోయేలా చేస్తుంది. అలాంటి సమయంలో వారికి సాయం చేయడానికి వచ్చిన ఈశ్వరీ రావు మీ కుటుంబాన్ని వేధిస్తున్నది ఒక్క ఆత్మ కాదు అని చెప్పడం మరింత ఉత్కంఠగా మారింది. అసలు అక్కడ ఏం జరుగుతుంది? ఆ ఆత్మల కథ ఏంటి? వాటి నుంచి శ్రీరామ్ కుటుంబాన్ని ఈశ్వరీ రావు రక్షించిందా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తూ ట్రైలర్ నడిచింది. ఇక ప్రారంభంలో అవసరాల శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు సమాధానం అన్నట్లుగా ఒక వస్తువుని తగలబెట్టినా, నరికినా, పూడ్చినా అది అంతమైపోతుందని మనం భ్రమపడతాం. కానీ ఆ వస్తువులోని అంతర్గత శక్తిని, ఆ ఎనర్జీని మనం ఎప్పటికీ నిర్మూలించలేం. ఇది శాశ్వత సత్యం. అని ఈశ్వరీ రావు చెప్పిన మాటతో ట్రైలర్ ను ముగించిన తీరు ఆకట్టుకుంది. ట్రైలర్ లో కెమెరా పనితనం కానీ, నేపథ్య సంగీతం కానీ హారర్ చిత్రానికి తగ్గట్టుగా అద్భుతంగా కుదిరాయి. మొత్తానికి ట్రైలర్ చూస్తుంటే థియేటర్ లో ప్రేక్షకులు అసలైన హారర్ అనుభూతిని పొందడం ఖాయమనిపిస్తోంది. ట్రైలర్ తో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి.

# My3boxoffice ప్రొడక్షన్‌లో రెండో చిత్రం ప్రారంభం



శ్రీహరి హీరోగా రాజ్ తాళ్లూరి డైరెక్షన్లో 3 ప్రొడక్షన్లో రెండవ చిత్రం ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని ఐదు భాషల్లో నిర్మించేందుకు నిర్మాణ సంస్థ సిద్ధమైంది. కాగా ఈ సినిమాకి సంబం ధించిన పూజా కార్యక్రమం అలేఖ్య ఫార్మ్ వుడ్స్, హైదరా బాదులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హీరో వెంకట్ డైరెక్టర్ సముద్ర పాల్గొ న్నారు. పూజా కార్యక్రమం అనంతరం హీరో వెంకట్ క్లాప్ కొట్టగా డైరెక్టర్ సముద్ర గారు కెమెరా స్విచ్ ఆన్ చేసి స్క్రిప్ట్ ప్రొడ్యూసర్స్ ఇచ్చారు. 3 ప్రొడక్షన్ లో 2 వ చిత్రం జాలరి హీరో గా శ్రీహరి, రాజ్ తాళ్లూరి డైరెక్షన్ లో 5 భాషలలో చిత్రం నిర్మితం కోసం స్క్రిప్ట్ పూజ అలేక్య పామ్ వుడ్స్, హైదరాబాద్ లో జరువుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల ఆదిత్య పల్లా, రఘు కుడితిపూడి, సాయికిరణ్ బత్తుల, రక్తం దశరథ్ గౌడ్ మరియు కొంతమంది ప్రముఖులు పాల్గొన్నారు. హీరో శ్రీహరికి ఇది రెండో సినిమా కాగా డైరెక్టర్ రాజ్ తాళ్లూరి గారికి ఇది మూడవ సినిమా. రాజ్ తాళ్లూరి గారు ఇంతకుముందు డిఫరెంట్ జానెర్ లో ఒక సినిమా తీయగా ఇది 80' బాడ్ డ్రాప్ సంబంధించిన కమర్షియల్ ఫార్మాట్ సినిమాగా చెప్పుకొచ్చారు. ఈ సినిమాకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ ఫిబ్రవరి మొదటివారం నుంచి మొదలవుతుంది. ఖచ్చితంగా ఈ సినిమా అందర్నీ ఆకర్షిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# ప్రేమకథ సినిమా ట్రైలర్



కిషోర్ కేఎస్ డి, దియా సితెపల్లి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ప్రేమకథ. ఈ చిత్రాన్ని కిటాంగా ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిర్మాతలు. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేమకథ చిత్రాన్ని త్వరలో థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. మంగళవారం సాయంత్రం ప్రేమకథ సినిమా ట్రైలర్ ను స్టార్ హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో... హీరోయిన్ దియా సితెపల్లి మాట్లాడుతూ – తెలుగులో నా మొదటి సినిమా ప్రేమకథ. ఈ చిత్రంలో అవకాశం రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం టీమ్ అంతా కష్టపడి పనిచేశాం. ఫస్ట్ మూవీ కాబట్టి నేను సెట్ లో చాలా విషయాలు నేర్చుకున్నాను. రెగ్యులర్ లవ్ మూవీస్ కు మా సినిమా భిన్నంగా ఉంటుంది. మీ అందరు సపోర్ట్ చేస్తారని ఎక్స్ పెక్ట్ చేస్తున్నా. అని చెప్పింది. యాక్టర్ వినయ్ మహదేవ్ మాట్లాడుతూ – ప్రేమ కథ సినిమాలో నేను యాదవ్ అనే క్యారెక్టర్ చేశాను. మీరు ట్రైలర్ లో చూసినట్లు ఇందులో ఒక 50 నుంచి 60 మందితో ఒక ఫైట్ ఉంటుంది. ఈ ఫైట్ లో ఫైటర్స్ ఎవరూ లేకుండా మొత్తం యాక్టర్స్‌తోనే చేశారు. ఈ ఫైట్ మూవీకి ఒక హైలైట్ అవుతుంది. మా హీరో ఇవాళ ఈ కార్యక్రమానికి రాలేకపోయాడు. ట్రైలర్ రిలీజ్ కు రానందుకు బాధపడుతూ ఫోన్ చేశాడు. దాదావు అందరూ కొత్తవాళ్లమే. అయినా ప్రతి ఒక్కరూ బాగా పర్ ఫార్మ్ చేశారు అన్నాడు.

# తికమకతాండ ప్రీ రిలీజ్



తికమకతాండ అనే ఊర్లోని ప్రజలందరికీ మతిమరువు అనే ఒక కొత్త కాన్సెప్ట్ తో డిసెంబర్ 15న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ట్విన్స్ హరికృష్ణ, రామకృష్ణ హీరోలుగా యాని, రేఖ నిరోషా హీరోయిన్లుగా వెంకట దర్శకత్వంలో వస్తున్న సినిమా తికమకతాండ. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా ప్రొడ్యూసర్స్ సి. కళ్యాణ్ గారు, దామోదర్ ప్రసాద్‌గారు మరియు ప్రసన్నకుమార్ గారు వచ్చి మూవీ టీం కి అభినందనలు తెలిపారు. ప్రొడ్యూసర్ సి. కళ్యాణ్ గారు మాట్లాడుతూ : నేను ముఖ్యంగా ఈ కార్యక్రమానికి రావడానికి గల కారణం రమణ ఇప్పుడు మీ అందరూ పిలుచుకునే వెంకట్ గౌతమ్ దగ్గర అసిస్టెంట్ గా పనిచేసి ఈరోజు నా తికమకతాండ అనే మూవీతో మన ముందుకి దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. చాలా కష్టపడ్డారు ఈ సినిమా తీయడానికి ఈ సినిమా వెంకట్ కి మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా. అలాగే ట్విన్స్ టెక్నీషియన్స్ గా వచ్చి హీరోలుగా ఎదిగింది ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్ కానీ డైరెక్ట్ గా ఈ ట్విన్స్ రామ్, హరి ఇద్దరూ హీరోలుగా తెలుగ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారు అలాగే హీరోయిన్లు యాని, రేఖ నిరోషా అందరూ చాలా కష్టపడి సినిమాను మన ముందుకు తీసుకొస్తున్నారు. టి ఎస్ ఆర్ మూవీ మేకర్స్ పైన తిరుపతి శ్రీనివాసరావు గారు ఎంతో కష్టపడి వెంకట్ ని నమ్మి సినిమాని నిర్మించారు సో అందరికీ సినిమా మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. చిన్న సినిమా బాగుంటే ఇండస్ట్రీ బాగుంటుంది సో చిన్న సినిమా పెద్ద సినిమా అని కాకుండా మంచి సినిమాగా ఆదరించి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ దామోదర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ : ఇందాకే సినిమా ట్రైలర్ చూసాము చూసినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ అనిపించింది టిఎస్ఆర్ మూవీ మేకర్స్ పై తిరుపతి శ్రీనివాస్ గారు నిర్మించిన ఈ సినిమా ఖచ్చితంగా సక్సెస్ అవుతుంది అని నమ్ముతున్నాను. వెంకట్ చాలా కష్టపడే వ్యక్తి కొంచెం టైం పట్టింది దర్శకుడుగా రావడానికి కానీ కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా ఉంటుంది ఈ సినిమా తనకి మంచి సక్సెస్ అవ్వాలని అవుతుందని కోరుకుంటున్నా అన్నారు.

# ముక్తిమోహన్



# వధువు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది




డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అందిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ వధువు. ఈ వెబ్ సిరీస్ లో అవికా గోర్, నందు, అలీ రెజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్వీఎఫ్ బ్యానర్‌లో శ్రీకాంత్ మొహ్తా, మహేంద్ర సోని నిర్మాణంలో దర్శకుడు పోలూరు కృష్ణ రూపొందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి వధువు వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వధువు హైలైట్స్ తెలిపారు వెబ్ సిరీస్ టీమ్. యాక్టర్ నందు మాట్లాడుతూ – నేను సవారీ, బొమ్మ బ్లాక్ బస్టర్ సినిమాల తర్వాత మరో ఇంట్రెస్టింగ్ మూవీ కోసం వెయిట్ చేస్తున్న టైమ్‌లో హాట్ స్టార్ నుంచి వధువు ఆఫర్ వచ్చింది. బెంగాలీలో సీజన్ 2, సీజన్ 3 కూడా ఉన్నాయి. మీరెవరూ ఆ సిరీస్ లు చూడకండి. మన వధువు సిరీస్‌లు వాటి కంటే చాలా బాగుంటాయి. ఒక ఫ్యామిలీలో మెంబర్స్ ఇంత డిఫరెంట్ గా ఎలా ఉన్నారు, ఇంత సస్పీషియస్ గా ఎందుకు ఉన్నారు అనేది మీకు ఆసక్తి కలిగిస్తుంది. ఇదే కాదు వధువు సీజన్ 2 ఇంకా బిగ్గర్ కాన్వాస్ లో ఉంటుంది. ఈ సిరీస్ లో నటించేప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. షూట్ అయిపోయినా మేము బయటకు వెళ్లేవాళ్లం కాదు. అదే సెట్ లో మరో రెండు మూడు గంటలు మా క్యారెక్టర్స్ గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్లం. హాట్ స్టార్ మనకున్న పెద్ద ఓటీటీ ప్లాట్ ఫామ్. అలాంటి ప్లాట్ ఫామ్ చేస్తున్న ఒరిజినల్స్ లో నేను లీడ్ రోల్స్ చేస్తుండటం హ్యాపీగా ఉంది. ప్రశాంత్ వర్మ కథతో మరో హాట్ స్టార్ స్పెషల్ సిరీస్ చేయబోతున్నా. అలాగే బెక్కెం వేణుగోపాల్ గారి ప్రొడక్షన్ లో నేను అవికా కలిసి సినిమా చేస్తున్నాం. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్లు ఉన్నాయి అన్నారు. దర్శకుడు పోలూరు కృష్ణ మాట్లాడుతూ – బెంగాలీ వెబ్ సిరీస్ ఇందును వధువుగా మేము రీమేక్ చేశాం. ఒరిజినల్ వెబ్ సిరీస్ చూసినప్పుడు ఆ కథలోని సోల్ నాకు బాగా నచ్చింది. అయితే మన నేటివిటీకి తగినట్లు క్యారెక్టర్స్ డిజైన్ చేసుకున్నాం. ఒరిజినల్‌కు మన సిరీస్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుంది. పేరుకే ఇది బెంగాలీ రీమేక్ అని చెప్పుకోవాలి. 7వ ఎపిసోడ్ కిక్ ఇచ్చేలా ఉంటుంది. వధువు సిరీస్ ను మీరు బాగా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.

# 15న 1134

ప్రస్తుతం కొత్త కాన్సెప్ట్ తో వస్తోన్న చిత్రాలకు ఆదరణ లభిస్తోంది. ఇలాంటి ఓ డిఫరెంట్ ప్రయోగమే 1134 మూవీ. డిఫరెంట్ టైటిల్తో థ్రిల్లింగ్ ప్రధానంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు నూతన దర్శకుడు డైరెక్టర్ శరత్ చంద్ర తడిమేటి. శాన్వీ మీడియా బ్యానర్ మీద రాబోతోన్న ఈ మూవీకి భరత్ కుమార్ పాలకుర్తి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాబరీ నేపథ్యంలో బలమైన కథా, కథనంతో ఈ సినిమా సాగనుందని ఫస్ట్ లుక్ పోస్టర్, ట్రైలర్ను చూస్తూనే అర్థం అవుతోంది. 2 నిమిషాల 28 సెకనుల నిడివితో వచ్చిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. సొంతంగా తనే కథ రాసుకొని హై



టెక్నికల్ వాల్యూస్తో అన్నివర్గాల ఆడియన్స్ అట్రాక్ట్ అయ్యేలా ఈ సినిమాను తెరకెక్కించారు డైరెక్టర్ శరత్ చంద్ర తడిమేటి. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ను మేకర్లు ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 15న విడుదల చేయబోతోన్నట్టుగా యూనిట్ తెలిపింది. రాంధుని క్రియేషన్స్, శాన్వీ మీడియా బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ 1134 చిత్రంలో కృష్ణ మడుపు, గంగాధర్ రెడ్డి, ఫణి శర్మ, ఫణి భార్గవ్,నర్సింగ్ వాడేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ మురళీ కార్తికేయ సంగీతం అందిస్తున్నారు. నజీబ్ షేక్, జితేందర్ తలకంటి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044